ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 117, పేజీలు : 12 వెల : 8.00

అమెరికాలో ఇక దీపావళి సెలవు? 5లో

మరో 24 మందితో కర్ణాటక కేబినెట్ విస్తరణ



శనివారం రాజమహేంద్రవరంలో జరిగిన టిడిపి మహానాడులో చంద్రబాబు, అచ్చెన్నాయుడు తదితరులు. హాజరైన ప్రజానీకం

## కొత్త పార్లమెంటు ఆవిష్కరణ నేడే

ఉదయం 7.30కే పూజా కార్యక్రమం ఆరంభం

అనంతరం జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోడీ

పాల్గొననున్న లోక్‌సభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు

స్పీకర్ ఆసనం కుడివైపున కొత్తగా రాజదండం 3లో

బహిష్కరణ ప్రకటించిన 20 విపక్షాలు



## ప్రపంచంలో ఎక్కడైనా
# తిరుగులేని తెలుగు జాతి

సంక్షేమ కార్యక్రమాలకు చిరునామా టిడిపి

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా..

ప్రస్తుతం పాలన రివర్స్ గేర్‌లో ఉంది

టిడిపి 'మహానాడు'లో పార్టీ అధినేత చంద్రబాబు

పసుపుమయంగా మారిన రాజమహేంద్రవరం

అంచనాలకు మించి జనప్రభంజనం

**రాజమహేంద్రవరం బ్యూరో, మే27,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహానాడు పండుగకు అంచనాలకు మించి.. జనం తరలిరావడంతో మహానాడు సభా ప్రాంగణంతో పాటు.. రాజమహేంద్రవరం గోదావరి పరివాహక ప్రాంతం జన సంద్రంతో.. పసుపు రంగుల జెండాలతో పసుపు మయంగా మారడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు రెట్టించిన ఉత్సాహంతో ప్రసంగించారు. వడగాల్పును సైతం లెక్కచేయకుండా జనం తరలిరావడంతో సభా ప్రాంగణం కిరువైపులా సుమారు పది కిలోమీటర్లు ట్రాఫిక్ స్తంభించింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారాలోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ≫2

# నీతి ఆయోగ్‌కు హాజరైన సిఎం

జిడిపి వృద్ధిలో సేవలు, తయారీ రంగాలు కీలకం : సిఎం జగన్

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యకరమైన పెట్టుబడుల ద్వారా మౌలిక సదు పాయాలను బలోపేతం చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ సత్వర పురోభివృద్ధిని సాధిస్తుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. శనివారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 8వ పాలక మండలి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సిఎం జగన్ వివిధ అంశాలలో రాష్ట్రం సాధించిన ప్రగ తిని వివరించే విధంగా పత్ర సమర్పణ చేసారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ భారత్‌లో లాజిస్టిక్ రంగంలో వ్యయం ఎక్కువగా ఉందన్నారు. ఈ వ్యయం గణనీయంగా తగ్గాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రపంచ స్థాయిలో భారత ఉత్పత్తులు పోటీ పడాలంటే రవాణా వ్యయం కుడా గుర్తించదగిన రీతిలో తగ్గాల్సి వుందన్నారు.దేశంలో సరుకు రవాణా కారిడార్, జాతీయ రహదారుల నిర్మాణా నికి కేంద్రం చేస్తున్న వ్యయం ప్రశంసనీయమన్నారు. ఏపీలోకూడా పోర్టుఆధారిత రవాణా అభి వృద్ధిపై దృష్టిపెట్టామన్నారు.ఇందులోభాగంగా కేంద్ర సహకారంతో ≫2

# పశువులకు బీమా సౌకర్యం

- బీమా ప్రీమియంలో 80శాతం ప్రభుత్వమే చెల్లిస్తోంది
- అందుబాటులో వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా రథాలు: సిఎం జగన్

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పాడిపశువులన్నింటికీ బీమా సదు పాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది.పాడి రంగంలో ప్రమాదవశాత్తు,రోగాల వల్ల పశువులు చనిపోతే రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితులను అధిగ మించాలనే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. పశునష్టం వలన రైతులు నష్టపోకుండా ఏపీ పశు బీమా పథకాన్ని అమలుకు చర్యలు తీసుకుంది.ఈ విషయంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలకు అనుగుణంగా అధికారులు కార్యచరణ చేపట్టారు పాడిరైతులకు, జీవాల పెంపకందారులకు బీమా పథకం తోడ్పడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. పశు బీమా మొత్తంలో 80శాతం ప్రీమియంను ప్రభుత్వమే భరిస్తోందన్నారు. ఇందుకు సంబంధించినంశాలపై సీఎం జగన్ తరచు పశుసంవర్ధక శాఖాధికారులతో ఇంటరాక్ట్ అవుతు న్నారు.ఆ ≫2






శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశం దృశ్యం

# నీతి ఆయోగ్‌కు హాజరైన సిఎం

≫ కొత్తగా నాలుగు పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లను కేంద్ర సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. జిడిపి పెరుగుదలలో సేవలు, తయారీ రంగాలే కీలమని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. విశాఖలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ద్వారా రూ.13లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని వివరించారు. దీని వలన 6 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. ప్రజారోగ్యం, పౌష్టికాహారంపై దృష్టి పెట్టామన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రం పురోభివృద్ధి దిశలో ముందుకు సాగుతుందన్నారు.

# టిడిపి జాతీయ అధ్యక్షుడిగా మళ్లీ చంద్రబాబు ఏకగ్రీవం

## 14వ సారి ఏకగ్రీవంగా చంద్రబాబు ఎన్నిక

**రాజమహేంద్రవరం బ్యూరో, మే27,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ మహానాడు పండుగలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని 14వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 11 నామినేషన్లు రాగా అన్ని నామినేషన్లు చంద్రబాబు నాయుడును అధ్యక్షుడిగా బలపరుస్తూ దాఖలు అయ్యాయి. దీంతో నారా చంద్రబాబు నాయుడు 14వ సారి పార్టీ జాతీయ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం చంద్రబాబు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ప్రమాణ సీ్వకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు తెలుగు జాతి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన శక్తి ఉన్నంత వరకు పనిచేస్తానన్నారు. అందరికీ సముచిత స్థానం కల్పిస్తూ పాలన సాగిస్తానన్నారు.



ఎన్టీఆర్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న చంద్రబాబు తదితరులు



మహానాడులో అభిమానుల మధ్య లోకేష్

# తిరుగులేని తెలుగు జాతి

**≫ ప్రపంచంలోనే తెలుగుజాతిని ముందుంచాలి..**

ప్రతిష్ఠాత్మకమైన రాజమహేంద్రవరంలో మహానాడు జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. ప్రపంచంలోనే తెలుగు జాతిని ముందుంచాలని ఈ మహానాడు వేదిక ద్వారా సంకల్పిస్తున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ జెండా చూస్తే ఎక్కడా లేని ఉత్సాహం వస్తుందని, ఇది శుభానికి సూచకం పసుపు, రైతుకు చిహ్నం నాగలి, సంక్షేమంగా చక్రాలు, కామన్ మ్యాన్ వాహనం సైకిల్ గుర్తు ఎన్టీఆర్ సృష్టి అన్నారు. టిడిపి నేతలు నాలుగేళ్లుగా ఎన్నో త్యాగాలు చేశారన్నారు. తప్పుడు కేసులు పెట్టినా భరించారన్నారు. జీఓ నెంబరు 1 వంటి చీకటి జీఓలను తెచ్చినా ఏఒక్క నాయకుడు భయపడలేదన్నారు. మాచర్ల నియోజకవర్గంలో చంద్రయ్యను చంపే ముందు జగన్ అంటే వదిలిపెడతామని చెప్పినా కూడా జై తెలుగుదేశం అన్నారని అందుకే ఆయన పాడే మోసానన్నారు.

**ప్రతీకార్యకర్తకు చంద్రన్న కొండంత అండ..**

ప్రతీ ఒక్క కార్యకర్తకు చంద్రన్న అండగా ఉంటాడు.. కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధి నా ధ్యేయం.. సంక్షేమ కార్యక్రమాలకు చిరునామా తెలుగుదేశం పార్టీ అన్నారు. ఎన్టీఆర్ రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, సగం ధరకే విద్యుత్, ఫించన్ ప్రారంభం ఎన్టీఆర్‌తోనేనని ఫించన్ 10రెట్లు పెంచిన పార్టీటిడిపియేనన్నారు. వందల కొద్ది సంక్షేమ పథకాలను పేదలకు అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనన్నారు. హైదరాబాద్‌లో సంపద సృష్టించి ప్రపంచ పటంలోఉంచిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత 2029కి దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఉంచాలని ప్రణాళికలు రచించామన్నారు. వ్యవసాయ రంగాన్ని 11శాతం వృద్ధి చెందించామని, జలవనరులకు రూ.64 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు తెచ్చామని, అవి గ్రాంట్ అయ్యి ఉంటే 30లక్షల మందికి ఉద్యోగాలు దొరికి ఉండేవని తెలిపారు.

**ఒక్కఛాన్స్ అంటూ సైకో అధికారంలోకి వచ్చాడు..**

ఒక్క చాన్స్ అన్నాడు.. ముద్దులు పెట్టాడు.. తండ్రి లేని బిడ్డను అన్నాడు.. కోడి కత్తి డ్రామా ఆడి ఒక సైకో అధికారంలోకి వచ్చాడని చంద్రబాబు ఘాటుగా విమర్శించారు. జగన్ ప్రజావేదిక ద్వారా విధ్వంసానికి నాంది పలికి పరిపాలన రివర్స్‌లో పెట్టాడని, రాష్ట్రం భవిష్యత్ దెబ్బతిందని, అమరావతిని సర్వనాశనానికి పూనుకున్నాడని, మూడు రాజధానుల పేరుతో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేశారన్నారు. పోలవరం పూర్తి అయ్యి నదులను అనుసంధానం జరిగితే ప్రతి ఎకరాకు నీరందించాలని పనులు చేస్తే పోలవరాన్ని గోదావరిలో కలిపేశారన్నారు. ఒక్క రోడ్డు వేసిన దాఖలాలు లేవన్నారు. వ్యవసాయ రంగం పూర్తిగా భ్రష్టుపట్టిందన్నారు. ఎక్కడికక్కడ అవినీతి పెరిగిపోయిందన్నారు. పెట్టుబడులు రావడం లేదన్నారు. జాబ్ క్యాలెండర్ లేదన్నారు. నిరుద్యోగులు ఏం చేయాలని దిక్కు తెలియని పరిస్థితిలో చదువు కోవాలంటే పక్క రాష్ట్రాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుందన్నారు. లేని చట్టం పేరుతో దిశ పోలీస్ స్టేషన్‌ను రాజమహేంద్రవరంలో జగన్ ప్రారంభించారన్నారు. హోదా వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పి అధికారంలోకి వచ్చాక కేసుల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి ఇచ్చిన ఒక్క హామీని నిలబెట్టుకోలేదని, అమ్మఒడి నాటకం, నాన్న బుడ్డి వాస్తవం, మద్యపాన నిషేధం అని హామీ ఇచ్చి మద్యాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకుంటున్నారన్నారు.

**జగన్ అక్రమాలకు అంతేలేదు...**

జలజీవన్ మిషన్ 18వ స్థానంలో ఉందన్నారు. రైతుల ఆత్మహత్యలో ఏపీ 3వ స్థానం, అప్పుల్లో 1వ స్థానం, విదేశీ పెట్టుబడుల్లో 14వ స్థానంలో ఉందన్నారు. పేదలు అత్యధికంగా ఉన్న రాష్ట్రంలో ముఖ్యమంత్రి మాత్రం ధనికుడు, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రిలన్నీ సహాయ నిరాకరణ చేశారన్నారు. తిరుమలలో గంజాయి వ్యాపారం కొనసాగుతుందని, 6 నెలల్లో చెత్త పన్నును ఒకేసారి తీసుకుంటామని చెబుతున్నారన్నారు. గత 4 నెలల్లో ఏదో ఒకరోజు ఏదో ఒక అక్రమం, అరాచకం, దుర్మార్గం జరుగుతున్నాయన్నారు. దేశంలో అందరి ముఖ్యమంత్రుల ఆస్తులు కలిస్తే రూ.500 కోట్లు ఒక్క ముఖ్యమంత్రి ఆస్తి రూ.510 కోట్లు అని తెలిపారు. పేద రాష్ట్రానికి ధనిక ముఖ్యమంత్రి అన్నారు. ఇసుక, మద్యం, భూములు, ఖనిజ సంపద ఏదీ దొరికితే అది దోచుకుంటున్నారన్నారు. రూ.2.27 లక్షల కోట్లు ఇప్పటి వరకు దోచుకున్నట్లు తెలిపారు. దేశంలోనే అత్యధిక ధరలు ఉండే రాష్ట్రం ఎపి, ఎక్కువ కేసులు పెట్టే రాష్ట్రం కూడా ఎపినేనన్నారు.

**ప్రతీస్కీంలో జగన్‌ది మాస్టర్‌మైండ్..**

ఎక్కడో ఉండే అమూల్‌ను ఇక్కడకు తెచ్చారన్నారు. మన అమూల్ బేబి ప్రతీ స్కీంలోనూ స్కాం అన్నారు. స్కాంలో జగన్ రెడ్డిది మాస్టర్ మైండ్ అన్నారు. సైకో రెడ్డిది అబద్దాల పుట్ట అని విమర్శించారు. కోడి కత్తి డ్రామా నుంచి వివేకానంద రెడ్డి వరకు అన్నీ అబద్దాలేనన్నారు. రావణాసురుడు సీతను అపహరించడానికి మారు వేషంలో వస్తాడన్నారు. అలాగే జగన్ రెడ్డి ప్రజలను సర్వనాశనం చేయడానికి వచ్చాడన్నారు. రూ.2వేల నోట్లు ఎక్కడా కనపడలేదన్నారు. దేశంలోని నోట్లన్నీ జగన్ రెడ్డి గ్యాంగ్ దాచిపెట్టుకున్నారన్నారు. డిజిటల్ కరెన్సీకి నాంది పలికిన ప్రభుత్వం టిడిపి అన్నారు. పెద్ద నోట్లను రద్దు చేస్తేనే నీతి వంతమైన ప్రభుత్వం వస్తుందని ఎప్పుడో చెప్పామన్నారు. పబ్లిక్, ప్రభుత్వం, ప్రైవేట్, పార్టనర్ షిప్ అనే పీ4తో పేద వాడిని ధనికుడిని చేసేందుకు నాంది పలుకుదామన్నారు. రేపు ఫేజ్-1 మ్యానిఫెస్టోను విడుదల చేయబోతున్నామని తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలో మనం ప్రారంభించిన పనుల వలన దేశానికే నెంబర్-1 రాష్ట్రంగా వచ్చిందన్నారు. ఏపీలో విధ్వంసకర పాలన వలన చివర స్థానంలో ఉంటున్నామన్నారు. మళ్లీ ఈ రాష్ట్రాన్ని గట్టెక్కించే విధంగా కార్యక్రమాలు రూపొందించేలా ప్రణా ళికలు రచిస్తున్నామన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సైకిల్ సిద్ధంగా ఉందన్నారు.

రాష్ట్రంలో పిచ్చోడి చేతిలో రాయిలా మారిందన్నారు. పేదల వాళ్లకు సంక్షేమం, రాష్ట్రానికి అభివృద్ధి ఎలా చేయాలో చర్చిద్దామన్నారు. తెలుగుదేశం నాయకులు ప్రతీ ఒక్క పేదవాడికి అనుసంధానం కావాలన్నారు. బాదుడే.. బాదుడు, ఇదేం ఖర్మం, యువగళం కార్యక్రమాలను బ్రహ్మాండంగా చేపట్టామన్నారు. ఈ రాష్ట్రాన్ని కాపాడుకుంటామని ప్రజలు ముక్తకంఠంతో పలకాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, పూసపాటి అశోక్ గజపతిరాజు, నక్కా ఆనంద్‌బాబు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి , కాలువ శ్రీనివాసులు, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ఎండి ఫరూఖ్, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్‌కుమార్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పట్టాభి, తెలుగు రాష్ట్రాలలోని టిడిపి నియోజకవర్గ ఇంచార్జిలు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:27/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 279783
2nd Prize Rs.7000/- 35753
3rd Prize Rs.3500/-
01764 04875 11055 14807 21239
32987 45638 48502 66548 85288
4th Prize Rs.200/-
0086 0946 1481 1709 3367 5088 5818
9443 9588 9773
5th Prize Rs.100/-
1615 1939 2837 3350 6041 6393 6421
6891 6967 9604
6th Prize Rs.50/-
0050 1581 3307 5301 6961 8022 9169
0233 1711 3460 5457 7076 8085 9199
0283 1732 3623 5499 7173 8203 9227
0290 1991 3723 5510 7199 8248 9406
0334 2039 3745 5553 7224 8250 9437
0403 2250 4028 5755 7248 8282 9447
0562 2333 4070 5765 7260 8291 9453
0580 2383 4190 5856 7349 8354 9477
0851 2446 4302 6134 7352 8543 9725
1178 2516 4473 6248 7358 8548 9736
1419 2776 4755 6446 7387 8704
1450 2930 4941 6473 7785 8877
1453 3175 4963 6578 7853 8980
1492 3185 5021 6591 7868 9044
1516 3189 5145 6657 7909 9154

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 684396
2nd Prize Rs.7000/- 09576
3rd Prize Rs.3500/-
09182 15613 35530 42065 49547
50192 66881 69642 76331 79270
4th Prize Rs.200/-
1106 2856 3500 3952 4418 5643 5687
5719 8330 9194
5th Prize Rs.100/-
1095 1552 2023 2315 2798 3830 5124
5630 8768 9895
6th Prize Rs.50/-
0090 1889 3491 4922 5603 6659 8368
0125 2020 3672 4940 5763 6684 8607
0252 2028 3727 4968 5845 6907 8612
0334 2183 3728 5028 5932 7079 8770
0417 2197 3801 5095 6015 7164 9050
0454 2235 3914 5171 6091 7187 9061
0584 2347 3924 5215 6099 7256 9076
0831 2413 4115 5237 6131 7461 9331
0865 2559 4157 5263 6321 7667 9960
1231 2711 4196 5289 6412 7691 9989
1386 2715 4259 5329 6427 7712
1396 2717 4320 5333 6496 7779
1420 2718 4589 5350 6506 7943
1679 2769 4772 5401 6514 8071
1765 2794 4916 5412 6569 8303

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:27/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 447159
2nd Prize Rs.7000/- 98905
3rd Prize Rs.3500/-
00020 05329 07702 08566 09493
19578 28542 75926 77149 84794
4th Prize Rs.200/-
0133 0713 1722 2102 4471 4677 6071
6336 7909 8240
5th Prize Rs.100/-
0355 1399 2587 5935 6759 6996 7053
7382 7709 9569
6th Prize Rs.50/-
0039 1688 3835 4870 5980 7847 9085
0437 1733 3845 4914 6438 7852 9197
0725 1894 3882 5071 6450 8086 9263
0775 1957 3906 5112 6543 8089 9307
0899 2185 3954 5228 6589 8142 9443
1043 2391 4014 5276 6655 8241 9523
1058 2457 4139 5294 6661 8279 9571
1424 2545 4149 5400 6683 8382 9795
1468 3002 4370 5410 6831 8407 9909
1484 3301 4496 5441 6863 8572 9964
1503 3468 4497 5504 6922 8621
1519 3683 4537 5548 7272 8803
1538 3793 4698 5609 7470 8808
1577 3800 4819 5634 7579 8958
1683 3830 4833 5930 7609 8962

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 945370
2nd Prize Rs.7000/- 86293
3rd Prize Rs.3500/-
22802 36051 47366 47909 49335
53787 55920 56433 74866 94932
4th Prize Rs.200/-
0201 0379 0660 2284 2849 3306 6411
8450 8616 8906
5th Prize Rs.100/-
1073 2226 2791 4857 4940 5056 8253
8962 8968 9017
6th Prize Rs.50/-
0060 1945 3516 5003 6163 7261 8709
0509 1993 3597 5151 6464 7277 8729
0646 2031 3666 5170 6486 7349 8841
0817 2057 3814 5226 6514 7351 9067
0900 2113 4046 5315 6537 7489 9344
1004 2609 4121 5320 6680 7540 9417
1036 2711 4183 5424 6715 7636 9472
1038 2743 4211 5513 6799 8007 9817
1108 3043 4226 5524 6928 8156 9921
1460 3132 4396 5564 6929 8158 9953
1505 3134 4527 5701 7012 8203
1594 3273 4589 5723 7019 8288
1637 3394 4653 5961 7046 8674
1928 3414 4739 6011 7060 8694
1935 3461 4884 6059 7188 8701

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:27/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 532500
2nd Prize Rs.7000/- 43891
3rd Prize Rs.3500/-
03221 10445 15046 21133 27831
29795 42534 43471 62452 74295
4th Prize Rs.200/-
0387 1557 2854 3389 4189 4973 5635
6974 8401 8414
5th Prize Rs.100/-
0437 2488 4756 5279 6536 6759 6831
7623 9294 9616
6th Prize Rs.50/-
0022 1193 2707 4359 5835 7088 8992
0155 1199 3051 4654 5994 7561 9002
0195 1564 3213 4748 6381 7708 9201
0419 1617 3241 4789 6405 7859 9339
0623 1894 3436 4866 6451 7866 9353
0637 1915 3445 4895 6455 7983 9422
0647 1939 3500 4994 6523 8027 9696
0656 2106 3560 5019 6580 8028 9747
0726 2255 3668 5025 6605 8039 9915
0810 2267 3771 5166 6671 8047 9919
0837 2389 3811 5178 6688 8260
1013 2470 4126 5374 6823 8376
1101 2501 4176 5469 6848 8410
1140 2507 4198 5582 6876 8943
1183 2573 4311 5649 7018 8944

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 175314
2nd Prize Rs.7000/- 43600
3rd Prize Rs.3500/-
31769 32146 43482 46381 56199
59833 88652 93949 95608 97958
4th Prize Rs.200/-
1572 1888 3197 3990 4444 5128 5213
6991 8809 9895
5th Prize Rs.100/-
0139 0454 3891 4502 4735 5725 6287
6711 7671 9986
6th Prize Rs.50/-
0011 1981 2968 4155 6127 7565 9365
0117 2026 3150 4261 6185 7611 9435
0300 2112 3184 4281 6229 7894 9513
0372 2195 3340 4468 6252 8014 9542
0375 2376 3519 5036 6322 8049 9558
0424 2458 3567 5351 6427 8202 9575
0523 2468 3585 5392 6474 8227 9738
0529 2589 3724 5401 6705 8251 9741
0562 2607 3744 5439 6715 8313 9747
0663 2634 3768 5581 6768 8358 9957
0893 2644 3808 5790 7270 8628
1181 2844 3872 5914 7297 8735
1339 2897 4039 5928 7505 9025
1552 2904 4055 6018 7517 9134
1905 2935 4094 6043 7540 9241

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:27/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 166392
2nd Prize Rs.7000/- 85864
3rd Prize Rs.3500/-
11839 24057 25438 32208 33936
55117 68828 85623 88543 97915
4th Prize Rs.200/-
0279 2074 2445 3382 3611 5217 6269
7796 8597 9384
5th Prize Rs.100/-
1240 1466 2613 3211 3322 3736 6144
6182 8108 9462
6th Prize Rs.50/-
0264 1448 3166 4661 6016 7897 8835
0293 1537 3172 4799 6020 7929 8889
0298 1618 3175 4836 6067 7963 9050
0434 1854 3336 4862 6197 8187 9093
0436 1859 3352 4888 6276 8200 9103
0594 1874 3568 4935 6358 8211 9154
0701 1928 3665 5077 6574 8244 9269
0717 2063 3807 5160 6575 8266 9333
0946 2064 3820 5171 6734 8310 9352
1028 2311 3836 5179 6945 8350 9560
1219 2390 3950 5286 7242 8480
1317 2443 4157 5288 7338 8628
1324 2679 4299 5354 7371 8700
1330 2720 4324 5366 7462 8807
1417 3115 4382 5970 7687 8832

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 479508
2nd Prize Rs.7000/- 39317
3rd Prize Rs.3500/-
06115 20106 25561 41821 44544
47031 59147 65554 82604 85817
4th Prize Rs.200/-
1400 1868 1875 1936 4799 5818 6398
7701 8019 9082
5th Prize Rs.100/-
2439 2708 2858 2957 3971 4064 4634
6343 6481 6775
6th Prize Rs.50/-
0181 1337 2923 4942 6562 7897 9187
0363 1430 3002 5054 6600 8012 9548
0426 1687 3057 5165 6827 8137 9589
0731 1847 3611 5343 6874 8252 9608
0766 1935 3689 5468 6953 8258 9665
0777 2047 3743 5488 6978 8289 9692
0831 2211 3817 5503 6984 8330 9771
0854 2214 3834 5636 7120 8367 9975
0879 2405 4167 5639 7136 8463 9979
0918 2468 4168 5697 7325 8503 9991
1079 2589 4192 5808 7362 8529
1144 2658 4398 6091 7474 8604
1162 2789 4702 6171 7489 8674
1291 2804 4712 6361 7518 8752
1300 2888 4810 6483 7696 8895

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:27/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 678931
2nd Prize Rs.7000/- 55237
3rd Prize Rs.3500/-
04654 17555 27818 35131 45418
47775 48922 50466 73973 88839
4th Prize Rs.200/-
0989 2677 3199 4469 4874 5570 5732
6234 7769 8980
5th Prize Rs.100/-
0104 0416 1149 1892 2870 3798 5788
7913 8626 9546
6th Prize Rs.50/-
0038 1821 3621 4676 6255 7411 8797
0174 1829 3675 4679 6303 7428 8886
0218 1878 3778 4875 6447 7434 9005
0533 1889 3847 4927 6579 7724 9025
0728 1922 3903 5053 6736 7936 9062
0800 2247 3935 5114 6853 8009 9197
0897 2377 4032 5308 6858 8025 9526
1031 2932 4044 5317 6861 8323 9572
1085 2942 4093 5340 6994 8458 9712
1332 3096 4194 5423 7032 8501 9743
1440 3229 4261 5552 7100 8539
1522 3342 4327 5654 7145 8684
1533 3408 4348 5660 7219 8734
1560 3537 4363 5902 7315 8747
1664 3545 4386 6116 7392 8780

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 836659
2nd Prize Rs.7000/- 42749
3rd Prize Rs.3500/-
03986 14205 39079 49302 57814
63927 67294 93945 96165 99472
4th Prize Rs.200/-
0051 0139 1530 2503 3333 3557 6638
6758 7372 8273
5th Prize Rs.100/-
0319 0347 0949 2498 3024 3368 7402
7884 8812 9912
6th Prize Rs.50/-
0104 1976 2849 4040 5289 7088 8644
0235 2065 2891 4073 5537 7094 8894
0323 2083 3131 4220 5546 7137 9028
0476 2134 3151 4284 5624 7172 9083
0755 2177 3224 4413 5625 7210 9109
1106 2197 3227 4484 5632 7303 9149
1343 2209 3263 4642 5799 7577 9235
1379 2296 3274 4714 5973 7669 9548
1431 2414 3561 4813 5986 7785 9744
1466 2423 3566 4921 6152 7793 9885
1502 2461 3743 4966 6216 8066
1784 2621 3872 5037 6353 8084
1828 2651 3921 5172 6666 8323
1923 2673 3987 5180 6737 8326
1935 2678 4023 5222 6764 8602

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:27/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 893517
2nd Prize Rs.7000/- 82301
3rd Prize Rs.3500/-
14948 25510 36204 36512 36788
58138 58587 69240 69917 71401
4th Prize Rs.200/-
0786 1782 1937 2041 3879 4742 4894
6222 7448 7824
5th Prize Rs.100/-
0265 0898 1377 1695 2525 2761 6681
7611 9726 9990
6th Prize Rs.50/-
0018 1781 3200 4552 6080 7667 9412
0091 1836 3300 4805 6147 7683 9461
0229 1959 3343 4861 6174 7871 9598
0231 2021 3391 4862 6210 7904 9614
0700 2146 3427 4949 6212 7993 9630
0830 2262 3484 4993 6256 8051 9780
0878 2318 3702 5037 6395 8187 9785
0891 2343 3725 5210 6503 8330 9837
0915 2492 3793 5261 6578 8363 9873
1009 2577 3823 5504 6815 8378 9993
1055 2685 3842 5594 6942 8650
1104 2744 4142 5659 7007 8807
1304 2788 4197 5705 7234 9156
1357 2973 4312 5899 7318 9309
1666 3172 4357 6003 7666 9345

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 946513
2nd Prize Rs.7000/- 68227
3rd Prize Rs.3500/-
13852 24711 35154 46966 57356
68663 79209 79758 81269 92732
4th Prize Rs.200/-
0569 1150 2662 3718 3720 5353 5696
5924 7504 8461
5th Prize Rs.100/-
1970 3060 3618 5431 5822 6480 7171
8376 9022 9780
6th Prize Rs.50/-
0032 1384 2890 4367 5524 7096 9245
0093 1417 2895 4376 5540 7137 9251
0106 1574 2937 4595 5705 7159 9264
0175 1891 2989 4647 5905 7220 9294
0253 1899 3002 4815 5963 7357 9385
0453 2084 3266 4897 6286 7584 9448
0536 2177 3317 4911 6393 8033 9585
0628 2304 3357 4976 6501 8063 9718
0863 2305 3577 4988 6567 8198 9747
1027 2308 3619 5051 6588 8369 9773
1131 2352 3693 5159 6685 8414
1166 2418 3875 5195 6730 8450
1169 2620 4010 5284 6764 8630
1216 2687 4046 5441 6918 8682
1223 2841 4185 5455 7025 8717

# పశువులకు బీమా సౌకర్యం

≫≫ శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో పశువుల సంరక్షణకు ప్రభుత్వం కీలక చర్యలను తీసుకుంటుంది. ఇందుకు సంబంధించి సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసే సందర్భంలో పశు సంవర్ధక రంగంలో సంచలనాత్మక సంస్కరణలను తీసుకుని వస్తోన్నట్లు వెల్లడిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపదను ఆరోగ్యవంతంగా పెంచడంతోపాటుగా పాల ఉత్పత్తి పెంచుతామన్నారు. పశువులకు ఏ ఆరోగ్య సమస్యలు వస్తే, పాడిదారుల ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఇందులో భాగంగానే కేటిల్ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేస్తామన్నారు.

పశువైద్యశాలల్లో నాడు, నేడు కింద పనులు చేపట్టాలన్నారు. మండలం ఒక యూనిట్‌గా తీసుకుని ప్రతి చోటా వెటర్నరీ వైద్య సదుపాయాలు ఉండేలా సమగ్ర ప్రణాళిక అమలు చేయాలన్నారు. వ్యవసాయ రంగానికి పాడి పరిశ్రమను అనుసంధానం చేసి పలు సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. పాడిపశువులతో పాటు ఇతర పశువులకు. పెంపుడు జంతువులకు సైతం ఉపకరించే రీతిలో వైఎస్సాఆర్ సంచార పశు ఆరోగ్య సేవా రథాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఇదే అంశంపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారిక ఆదేశాల్లో పశువులు అనారోగ్యానికి గురైతే సంప్రదించేందుకు టోల్ ఫ్రీ నెంబరు 1962ను ఏర్పాటు చేసామన్నారు. ఈ నెంబరు పాడి రైతులకు కచ్చితంగా తెలియాలన్నారు.

ప్రతి పశువుల ఆస్పత్రి, గ్రామ సచివాలయ కేంద్రాల వద్ద ఈ నెంబరు 1962 నెంబరు గురించి అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సైతం పాడి పశువులతో పాటు, పెంపుడు జంతు వులకు అత్యవసరమైన, నాణ్యమైన పశువైద్య సేవలు అందించేందుకు వీలుగా ఈ వాహనాల నిర్వాహ ణకు కూడా మన ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ... ఒక్కొక్క వాహన నిర్వాహణకు నెలకు రూ.1.90 లక్షల చొప్పున మొత్తం రెండేళ్లకు గాను దాదాపు రూ.155కోట్ల నిధులను కేటాయించడం జరిగింది. సంచార పశువైద్యశాలల ద్వారా పశు ఆరోగ్య సేవలతో పాటు అనారోగ్య పశువు ఉన్న చోటనే సత్వరమే పశువ్యాధి నిర్ధారణ చేసి, ఖచ్చితమైన నాణ్యమైన పశువైద్యం అందించడంతో పాటు, ఆయా ప్రాంతాల్లో పశువ్యాధులు వ్యాప్తి, నిర్మూలన వంటి అంశాలను అంచనా వేయడంతో పాటు కృత్రిమ గర్భోత్పత్తి సేవలు అందించడం జరుగుతుంది.

ఈ వాహనంలో 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు, 15 రకాల రక్త సంబంధిత పరీక్షలు నిర్వహించేందుకు గాను మైక్రోస్కోప్ సౌకర్యము ఉన్న చిన్న ప్రయోగశాల, అవసరమైన మందులు, కృత్రిమ గర్భధారణ సేవలు మరియు పశువును వాహనంలోకి ఎక్కించేందుకు హైడ్రాలిక్ సౌకర్యం ఉండేలా తీర్చిదిద్దారు. రాష్ట్రాన్ని పశుగణ రంగంలో దేశములోనే ప్రధమ స్థానంలో ఉంచాలని, పశుపోషణను మరింత లాభసాటిగా మార్చాలని పశుపోషకులకు మరింత చేరువగా అత్యుత్తమ పశువైద్య సేవలు అందించాలని టోల్ ఫ్రీ నెంబర్ 1962తో పశువైద్య టెలి మెడిసిన్ సౌకర్యం ఏర్పాటు చేశారు. మనిషి ఆపదలో ఉన్నాడని ఫోన్ చేయగానే కుయ్.. కుయ్.. అంటూ 108 మరియు 104 అంబులెన్స్ ఎలా వాలిపోతాయో అలాగే పశువు అనారోగ్యానికి గురైనపుడు కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్ 1962కు ఫోన్ చేయగానే మారుమూల ప్రాంతాలలోని పశుపోషకులు గుమ్మవద్దకే నేరుగా సంచార పశువైద్యశాల వాహనం సిబ్బందితో వచ్చి వైద్యం అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసు కుంది. "డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ" పథకం అమలు ద్వారా మన రాష్ట్రములోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న పశు పోషకులకు సైతం రైతుకు గుమ్మం వద్దనే సత్వర, ఖచ్చితమైన, నాణ్యమైన పశువైద్యం అంది మూగజీవాలతో మరణాల శాతం తగ్గుతుంది. తద్వారా పశువుల యొక్క ఆరోగ్య స్థితి మెరుగుపడి పశు సంవర్ధక శాఖ అమలు చేసే వివిధ సంక్షేమ పథకాల ద్వారా పశుపోషణ అవసరాలను అధిగమించి పశువులలో ఉత్పాదక శక్తి మరియు ఉత్పత్తి పెరుగుతుంది.

పశు ఉత్పత్తులైన పాలు, గ్రుడ్లు, మాంస ఉత్పత్తులు పెరిగి పశుపోషకుల సగటు ఆదాయం పెరిగి వారి జీవనస్థాయి మెరుగు పడటమే కాకుండా జాతీయ స్థూల సంపద పెరుగుదలకు కూడా తోడ్పడే విధంగా.. మనుషుల ఆరోగ్యానికే కాక పశువుల ఆరోగ్యానికి సైతం భద్రత, భరోసా కల్పించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకాన్ని రైతుకు లాభసాటిగా తీర్చిదిద్దుతుంది. పాడి సమృద్ధిగా ఉంటే వ్యవసాయదారుని చేదోడుగా ఉంటుందని భావిస్తోంది. అందుకే పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కన్పరుస్తోంది. రైతు భరోసా కేంద్రాల్లో పశుసంవర్ధకసేవలను అందుబాటులోకి తెచ్చింది.

ఆరోగ్యవంతమైన పశుగణాంగం కోసంమూగజీవాల ఆరోగ్య పరిరక్షణ కోసం 108, 104 తరహాలో వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ రధాలు. తీసుకుని వచ్చింది. మండలాన్ని ఒక యూనిట్‌ను తీసుకుని పశువైద్య ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రానికి అనుసంధానంగా పశువైద్యసేవలు బలోపేతం కావాలన్నారు.

108 అంబెలెన్స్ తరహాలోనే ఇప్పుడు పశువులకు కూడా సేవలం దించడానికి, పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం అత్యాధునిక సౌకర్యాలతో ప్రభుత్వం తీసుకొచ్చిన "డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ" పథకం అమలులోకి వచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా దాదాపు రూ.278 కోట్ల వ్యయంతో మొత్తం 340 సంచార పశు వైద్యశాల వాహనాలు కొనుగోలుతో పాటు వాటి నిర్వాహణకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసారు.. ఇందుకుగాను రూ.143 కోట్లతో కొనుగోలు చేసిన 175 నియోజకవర్గాల్లో పశువుల అంబులెన్స్‌లు అందుబాటులోకి వస్తాయి. రెండో దశలో రూ.135కోట్లతో మరో 165 అంబులెన్స్‌లను కొనుగోలు చేస్తారు.

వాహనాల్లో 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు, 15 రకాలు రక్తపరీక్షలు చేసే ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఏ చిన్న ఆపద వచ్చినా ఒక ఫోన్ కాల్‌తో నిముషాల్లో ఆపద్భాంద వుడిలా వచ్చి సేవలందిస్తున్న "డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ" పథకం ద్వారా ప్రస్తుతం మొదటి దశలో అసెంబ్లీ నియోజక వర్గానికి ఒకటి చొప్పున రూ.142.90 కోట్ల వ్యయంతోఓ 175 వాహనాలు, రెండవ దశలో రూ.134.74 కోట్ల వ్యయంతో మిగిలిన 165 వాహనాలు కొనుగోలుతో పాటు నిర్వాహణ చేయనున్నారు.

## వారం - వర్జ్యం

**28-5-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి
అష్టమి ఉ.06-59; పుబ్బ రా.11-50
వర్జ్యం ఉ.06-14 ల 07-59
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ప్రశాంతంగా గడుస్తుంది.

**వృషభం:** వృత్తి వ్యవహారాలు సానుకూలం. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు తీరుస్తారు.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**సింహం:** సమస్యలు తీరి ప్రశాంతత ఏర్పడుతుంది. విద్యార్థులకు విజయం.

**కన్య:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో పై చేయి.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ఆకస్మిక సంఘటనలు జరిగే ఆస్కారం. సామాన్యంగా ఉంటుంది.

**ధనుస్సు:** ధన లాభం క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**కుంభం:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. రుణాలు చేస్తారు.

**మీనం:** మిత్రులతో మనస్పర్థలు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



కొత్త పార్లమెంటు భవనంలోని ప్రధాన సభా మందిరం



స్పీకర్ ఆసనం



పార్లమెంటు భవనంలోని ఎంపీల విశ్రాంతి మందిరం

# కొత్త పార్లమెంటు ఆవిష్కరణ నేడే

**న్యూఢిల్లీ,మే 27:** కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి అన్ని హంగులు సిద్ధం అయ్యాయి. ఏర్పాట్లను ప్రపంచవ్యాప్తంగా వీక్షించేందుకువీలుగా రెండునిమిషాలపాటు విడియోను కూడా రూపొందించారు. ప్రధాని నరేంద్రమోడీ ఉదయం 7గంటలకు పార్లమెంటు కొత్తభవనాన్ని పూజాకార్యక్రమాలు అనంతరం ప్రారంభిస్తారు. ముందుగా హవనం అనంతరం విభిన్న మతాల ప్రార్థనలు కూడా నిర్వహిస్తారు. పార్లమెంటు గాంధీ విగ్రహం వద్ద ఈప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ ఇతర సీనియర్ మంత్రులు ప్రభుత్వప్రతినిదులు ఈ వేడుకల్లో పాల్గొంటారు. పూజల అనంతరం మొత్తం ప్రముఖులు అందరూ లోక్‌సభ ఛాంబర్, రాజ్యసభ ఛాంబర్‌లను సందర్శిస్తారు. అలాగే ఉత్తరప్రదేశ్ పురావస్తుశాలలోభద్రపరిచిన సెంగాల్ అంటే రాజదండాన్ని కూడా లోక్‌సభ స్పీకర్ ఆసనానికి కుడివైపున ఏర్పాటు చేయనున్నారు. కొన్ని వేదపారాయణాల అనంతరం తమిళనాడునుంచి వచ్చిన మఠాధిపతులు, ఈ రాజదండాన్ని తయారుచేసిన ఆభరణాల వ్యాపారి ఉమ్మిడిబంగారుశెట్టి వారసులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రాజదండాన్ని మోడీకి అఅందచేస్తారు. మొదటిదశ పూజా కార్యక్రమాలు మొత్తం ఉదయం 9.30 గంటలకల్లాపూర్తి అవుతాయి. రెండోవిడతగా మధ్యాహ్నం ప్రారంభం అవుతాయి. ప్రధానితోపాటు ప్రముఖులు అందరూ లోక్‌సభ ఛాంబర్‌లో జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. రాజ్యసభ డిప్యూటిఛైర్మన్ హరివంశ్ ప్రసంగంతో పాటు ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్ పంపించిన సందేశంతోపాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశాలను చదివి వినిపిస్తారు. ఈ కొత్తపార్లమెంటుభవన సముదాయం నిర్మాణక్రమాన్ని వివరిస్తూఉన్న లఘు విడియోను కూడా ఈ సందర్భంగా ప్రదర్శిస్తారు. ప్రారంభోత్సవం సందర్భంగానే ప్రధానిమోడీ రూ.75 నాణెం, ఒక పోస్టల్ స్టాంపును కూడా విడుదలచేయనున్నారు.

ఆ తర్వాతనే లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఈ కార్యక్రమంలో వందనమర్పణచేయడంతో ఈకార్యక్రమం ముగుస్తుంది. 20 ప్రతిపక్షాలు ఈ కార్యక్రమాన్ని బాయ్‌కాట్‌చేస్తామని ప్రకటిస్తే బిజెపనితోపాటు ఇతర అనేకపార్టీలు ఎఐఎడిఎంకె, అప్నాదళ్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, శివసేన షిండేవర్గం, ఎన్‌పిపి, ఎన్‌పిఎఫ్ వంటి పార్టీలు హాజరవుతున్నట్లు ప్రకటించాయి. అనేక తటస్థపార్టీలు బిజు జనతాదళ్, టిడిపి, వైఎస్ఆర్‌సిపి పార్టీలుకూడా ఈకార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ప్రకటించాయి. విపక్షపార్టీలపరంగాచూస్తే శిరోమణి అకాలిదళ్ పార్టీ, బహుజన్ సమాజ్‌వాదిపార్టీ, జనతాదళ్ సెక్యూలర్‌పార్టీలు కూడా హాజరుకానున్నట్లు వెల్లడించాయి. కొత్తపార్లమెంటుభవనం ప్రారంబోత్సవం ఆహ్వానాలను డిజిటల్‌గాను, ప్రత్యక్షంగాను కూడా పార్లమెంటు అధికారులు అందచేసారు. ఈ: ఇన్విటేషన్‌ప్రక్రియను వినియోగించారు. మాజీ లోక్‌సభ స్పీకర్లు, మాజీ రాజ్యభ ఛైర్మన్, అందరూ ముఖ్యమంత్రులకు ఆహ్వానాలువెళ్లాయి. కేంద్ర ప్రభుత్వపరిధిలోని అన్నిశాఖల కార్యదర్శులకు ఆహ్వానాలుపంపించినట్లు లోక్‌సభ సెక్రటరీజనరల కార్యాలయం ప్రకటించింది. పార్లమెంటుభవనం ముఖ్య రూపశిల్పి బిమల్‌పటేల్, నిర్మాణంసంస్థ టాటాకన్‌స్ట్రక్షన్స్‌తో పాటు టాటా అధినేత రతన్ టాటాకు కూడా ప్రత్యేక ఆహ్వానాలు పంపించారు.



రాజదండం

**అధునాతన వసతులతో కొత్త కాంప్లెక్స్**

కొత్తపార్లమెంటు భవనం రికార్డు వ్యవధిలో పూర్తి చేసారు. మొత్తం 888 మంది సభ్యులు లోక్‌సభలో ఆశీనులు కావచ్చు. ప్రస్తుతభవనంలో 543 మందికి మాత్రమే అవకాశం ఉంది. రాజ్యసభలో 250 మందికి మాత్రమే సరిపోతుంది. భవిష్యత్తు అవసరాలదృష్ట్యా మొత్తం 888 మందిసభ్యులు ఆశీనులయ్యేవిధంగా నిర్మించారు. 384 మంది సభ్యులు రాజ్యసభలోను ఆశీనులుకావచ్చు. ఉభయ సభల సంయుక్త సమావేశాలు లోక్‌సభ ఛాంబర్‌లో నిర్వహిస్తారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ విస్టాప్లాన్‌లోభాగంగానే కొత్త పార్లమెంటు భవన సముదాయం నిర్మించారు.

సెంట్రల్ విస్టాకు 20వేల కోట్లప్రణాళికను రూపొందించారు. 1927లో నిర్మించిన పాతభవనం కాలపరిమితి ముగుస్తున్నందున అవసరాలుకూడా పెరుగుతున్నందున సెంట్రల్ విస్టాప్లాన్‌ను రూపొందించారు. ప్రభుత్వ మౌలికవనరులను రాజధాని ప్రాంతంలో మెరుగుపరచాలని ఈప్రాజెక్టుపరిధిలో చేర్చారు. ఈ ప్రాజెక్టు మాస్టర్‌ప్లాన్‌ను కూడా 2019 సెప్టెంబరులో ఆమోదించారు. ప్రాథమికంగా టాటా గ్రూప్ ఈప్రాజెక్టును సాధించింది. అప్పట్లో మొత్తం 862 కోట్లరూపాయలు ప్రాథమిక అంచనాగా వెల్లడించారు. ఆ తర్వాత ప్రాజెక్టు వ్యయం 971 కోట్లకు పెరిగింది. గత ఏడాదినాటికి ఈవ్యయం కాస్తా 1250 కోట్లకు చేరుకున్నట్లు ప్రభుత్వమే ప్రకటించింది. సుమారు పదివేలమంది నిపుణులు, రోజువారి కార్మికులు, సిబ్బంది మొత్తం పనిచేసారు. 24.12 లక్షల పనిదినాలను కల్పించినట్లు టాటా సంస్థప్రకటించింది. ఉపరాష్ట్రపతి, ప్రధాని మోడీ, మరో పదిభవనాలను కేంద్ర ప్రభుత్వ సచివాలయాలు, ఇతర సెక్యూరిటీపరంగా ఈ భవంతులను నిర్మించారు. ఈ మొత్తంప్రాజెక్టు దశలవారీగా 2026 లోపు పూర్తిచేయాల్సి ఉంటుందని సెంట్రల్ విస్టా ప్రాజెక్టునిర్దేశిస్తోంది. ప్రస్తుత పార్లమెంటు భవన సముదాయాన్ని 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలోనిర్మించారు. 2020 డిసెంబరులో ప్రారంభం అయిన ఈప్రాజెక్టు రికార్డు వ్యవధిలో పూర్తి కావడం నిర్మాణసంస్థ సామర్థ్యం, ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చెపుతున్నారు. కొత్త పార్లమెంటు భవనానికి ప్లాటినమ్ రేటెడ్ గ్రీన్ బిల్డింగ్‌గా రేటింగ్‌లభించింది. దివ్యాంగులుసైతం ఈ భవనంలోకి సులువుగా ప్రవేశించేవిధంగా ఏర్పాట్లుచేసారు. మంత్రులకోసం మొత్తం 92 గదులు నిర్మించారు.

**వేదమంత్రాల మధ్యరాజదండం అందజేత**

చోళరాజుల కాలంలో అధికార బదలీకి వినియోగించిన సాంప్రదాయంప్రకారం బ్రిటిష్ రాజ్యంలోని చివరి గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్‌బాటన్ ఆనాడు పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూకు అందచేసిన రాజదండాన్ని ఇపుడు లోక్‌సభ స్పీకర్ ఆసనానికి కుడివైపున అమర్చుతున్నారు. బంగారు వర్ణంతో రూపొందించిన ఈ రాజదండాన్ని తమిళనాడు నుంచి వచ్చిన శివమఠాధిపతులు ప్రధానిమోడీకి వేదమంత్రోఛ్ఛారణల మధ్య అందచేస్తారు. అంతకు ముందు ప్రధాని నివాసంలో ఈమఠాధిపతులు మోడీకి ఆశీస్సులందచేస్తారు. ఇందుకోసం తమిళనాడులోని తిరువావదుతురై సంస్థానాధీశులు మఠాధిపతులు ఇప్పటికే న్యూఢిల్లీకి చేరుకున్నారు. స్పీకర్ ఆసనంముందు ఏర్పాటుచేయడంలో ప్రధాని మోడీకి ఈ మఠాధిపతులు మార్గనిర్దేశనం చేస్తారు.

## 31నుంచి పిసెట్ పరీక్షలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే27, ప్రభాతవార్త:** ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీసెట్-2023) దేహదారుడ్య, క్రీడా నైపుణ్య పరీక్షలు ఈనెల 31వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పి.పి.ఎస్.పాల్‌కుమార్ తెలిపారు. పీసెట్‌కు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు వారివారి హాల్‌టికెట్‌లను ఉన్నతవిద్యామండలి వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పీసెట్‌లో అర్హత సాధించిన వారికి బి.పిఇడి, యూజి.డి.పి.ఇడి కోర్సులలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యాయామ విద్య ప్రభుత్వ, ప్రవేట్ అనుబంధ కళాశాలల్లో, యూనివర్సిటీలలో ప్రవేశాలు కల్పిస్తారన్నారు. పీసెట్ పరీక్షలు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో నిర్వహించేందుకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్లు పాల్‌కుమార్ వివరించారు.

### వేసవి సెలవులు, వారాంతంలో

## భక్తజనసంద్రం

### శిలాతోరణం చేరిన క్యూలైన్లు

**తిరుమల,మే 27 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులకు తోడు వారాంతం శని, ఆదివారాలు సెలవులు రావడంతో కలియుగవైకుంఠం తిరుమల శనివారం ఉదయానికి భక్తజనసంద్రంగా మారింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. సాధారణ సర్వదర్శనం (టోకెన్ లేని భక్తులు) అనుమతినిస్తుండటంతో వేలాదిగా భక్తులు దేశం నలుమూలల నుంచి తరలివస్తున్నారు. శనివారం ఉదయానికి భక్తుల క్యూలైన్లు శిలాతోరణం చేరాయి. వైకుంఠమ్ 1,2లోని అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ఓ వైపు పెరిగిన భక్తులతో ఏడుకొండలవాడా నీ దర్శనం ఎప్పుడు స్వామీ అంటూ నిరీక్షిస్తుండగా టిటిడి వర్గాలు మాత్రం సర్వదర్శనం భక్తులు సంయమనంతో క్యూలైన్లలో నిరీక్షించి స్వామివారి దర్శన సమయం వరకు వేచివుండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వేసవి సెలవుల రద్దీతో తిరుమల ఆలయంలో సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిచ్చేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కొన్ని నిర్ణయాలు తీసుకుని అమలుచేస్తుండటతో సుప్రభాత సేవ కూడా సిఫార్సు కోటాను రద్దుచేశారు. తిరుమలేశునికి ఎంతోముఖ్యమైన శనివారం రోజు స్వామివారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు భారీగా తిరుమలకు చేరుకోవ దంతో గదుల కోసం సామాన్యభక్తులు నిరీక్షిస్తున్నారు.

# మరో జిఎస్ఎల్‌వి ప్రయోగానికి రెడీ

### నేటి ఉదయం 7.12 గంటల నుంచి షార్‌లో కౌంట్‌డౌన్

### రేపు అంతరిక్షంలోకి నావిక్ ఉపగ్రహ ప్రయోగం

### ఇటువంటి శాటిలైట్లు మరిన్ని వదులుతాం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్



షార్‌లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్‌పై ప్రయోగానికి సిద్ధంగా జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్

**శ్రీహరికోట (తడ), మే 27 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో శాస్త్రవేత్తలకు అప్పుడప్పుడు చుక్కలు చూపిస్తున్న జిఎస్ఎల్‌వి సిరీస్‌లో మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 15వ రాకెట్‌ను సోమవారం ఉదయం 10.42 గంటలకు షార్ నుంచి ప్రయోగించనున్నారు. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి 420 టన్నుల బరువు ఉన్న ఈ రాకెట్ నింగికి గురిపెట్టి ఉంది. మూడు దశల నిర్మాణం కలిగిన జిఎస్ఎల్‌వి ఎఫ్ 12 రాకెట్ ప్రయోగ సమయంలో 51.7 మీటర్ల పొడవు కలిగి ఉంది. ఇందులో మూడవ క్రయోజనిక్ దశ అత్యంత సంక్లిష్టమైనది. భారత శాస్త్రవేత్తలు స్వయంగా క్రయోజనిక్ ఇంధనాన్ని తయారు చేసుకోవడం ప్రారంభించిన తర్వాత ఇది తొమ్మిదవ ప్రయోగం. ఈసారి పేలోడ్ ఫైరింగ్‌ను కూడా నాలుగు మీటర్ల వెడల్పుతో సిద్ధం చేశారు. మొదటి దశకు నాలుగు శక్తివంతమైన స్ట్రాపాన్ బూస్టర్లను అమర్చిన ఈ రాకెట్ రెండవ దశలో ద్రవ ఇంధనాన్ని కలిగి ఉంది. 2232 కిలోల బరువు ఉన్న ఎన్‌విఎస్ 01 అనే నావిక్ ఉపగ్రహాన్ని ఈ రాకెట్ అంతరిక్షంలో ప్రవేశపెట్టాల్సి ఉంది. భూమికి అతి దగ్గరదూరం పెరిజి 170 కిలోమీటర్లు, భూమికి అతి ఎక్కువ దూరం అపోజి 36 వేల 568 కిలోమీటర్ల జియో సింక్రనస్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టేలా ఇస్రో శాస్త్రవేత్తలు ప్రణాళికలురూపొందించారు. ఈ ఉపగ్రహం నిర్ణీత కక్ష్యలో ప్రవేశించిన తర్వాత భూకేంద్రాల నుంచి దీన్ని శాస్త్రవేత్తలు నియంత్రిస్తారు. 1120 సెకన్లకు అంటే 18 నిమిషాల 40 సెకన్లకు ఉపగ్రహాన్ని మూడుదశల రాకెట్ మోసుకెళ్లనుంది. రాకెట్ చివరిక్షణాన ఒక్క సెకనుకు ఏకంగా 9750 మీటర్ల వేగంతో దూసుకెళుతుందని ఇస్రో ప్రకటించింది.

**మరిన్ని రీప్లేస్‌మెంట్ ఉపగ్రహాలు**

నావిగేషన్ ఉపగ్రహాలలో కొన్ని కాలం తీరిపోవడంతో మరిన్ని ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శనివారం ప్రకటించారు. ఆయన సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయంలో మీడియాతో మాట్లాడారు. జిఎస్ఎల్‌వి ఎఫ్12 ద్వారా ప్రయోగించనున్న ఎన్‌విఎస్ 01 ఉపగ్రహ ప్రయోగానికి అంతా సవ్యంగా జరుగుతోందన్నారు. ఈ తరహా ఉపగ్రహాలన్నీ ఒకే శ్రేణిలో చేరి దేశానికి నావిగేషన్ సేవలు అందించాల్సి ఉందన్నారు. ఇటువంటి ఉపగ్రహాలను మరో నాలుగు తయారు చేసి ప్రతి ఆరునెలలకు ఒసారి శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తామని సోమనాథ్ చెప్పారు.

**ఏది ముందో చెప్పలేము**



మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

శ్రీహరికోట నుంచి త్వరలో జరగనున్న చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1 రాకెట్లలో ఏది ముందు ప్రయోగిస్తామన్నది ఇప్పుడు చెప్పలేమని ఇస్రో ఛైర్మన్ వెల్లడించారు. ఏ రాకెట్ ముందు సిద్ధమైతే దాన్ని ప్రయోగిస్తామని, మొత్తం మీద ఈ రెండు ప్రయోగాలు అతి త్వరలోనే ఉంటాయన్నారు. గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి పూర్తి స్థాయిలో పరీక్షలు జరగాల్సి ఉందని, దానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు.



## చిన్నశేష వాహనంపై గోవిందరాజుని రాజసం

**తిరుపతి,మే 27 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో మొదలైన బ్రహ్మోత్సవాలలో రెండవరోజు శనివారం ఉదయం స్వామి వారు చిన్న శేషవాహనంపై అధిరోహించి భక్తులను అనుగ్రహించారు. చిన్నశేషవాహనం స్వామివారి వ్యక్తరూపమైన పాంచభౌతికప్రకృతికి సంకేతం. ఈవాహనం పంచభూతాత్మకమైన విశ్వానికి, అందులో నివసించే జీవునికి వరాలిస్తుంది. శేషవాహనోత్సవాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలాలు తొలిగి సుఖశాంతులతో వర్ధిల్లుతారని ప్రతీతి. గజరాజులు ముందు నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వాహనసేవ అనంతరం ఆలయంలోపల శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణ భట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు,ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

### నేడు రాయలసీమ

## మహాకవి సమ్మేళనం

**అనంతపురం, మే 27 ప్రభాతవార్త బ్యూరో :** రాయలసీమ కీలక సమస్యలు-భవితవ్యంపై వివిధ ప్రాంతాల నుంచి 52 మంది కవుల కవితాగానం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీమ మహాకవి సమ్మేళనం సమన్వయకర్త, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఆదివారం తొమ్మిదిన్నరకు అంతర్జాల వేదికన ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి వేదికపై కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

జూమ్ లింక్ తదితర కార్యక్రమ వివరాల కోసం 9963917187 నెంబర్‌కు సంప్రదించాలని సభ్యులు వాసంతి, రవికుమార్, నిర్మల తదితరులు పేర్కొన్నారు.

# దొంగ దెబ్బతీసిన వారే దండలు వేయడమా?

### మంత్రి జోగి రమేష్



**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత మహానేత ఎన్టీఆర్‌ను రాజకీయంగా దొంగ దెబ్బతీసి, పరోక్షంగా ఆయన మరణానికి కారణమైన వారు,ఇప్పుడు దండలు వేసి నివాళులర్పిస్తున్నారని గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు.వారి కపట ప్రేమకు ఎన్టీఆర్ ఆత్మ తీవ్రంగా క్షోభిస్తుందన్నారు. టిడిపి మహానాడు వేదిక తెలుగుదేశం పార్టీ నేతలు ప్రభుత్వంపైన, సిఎం జగన్‌పై చేస్తున్న విమర్శలను జోగి రమేష్ తీవ్ర స్థాయిలో తిప్పికొట్టారు.శనివారం వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోగి రమేష్ మాట్లాడుతూ రాజమండ్రి మహనాడు వేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి ప్రాణం పోస్తే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబును రాజకీయంగా సమాధి చేయమని దేవున్ని కోరుకుంటారన్నారు.తామే చెప్పులు వేసి, చిత్రవధ చేసి చంపిన వ్యక్తికి శత జయంతి పేరుతో వాళ్లే దండలు వేసి,దండాలు పెడుతున్నారన్నారు. మనుషులేనా వీళ్లని ప్రశ్నించారు. బిసిలకు మేలు చేసానని చంద్రబాబు చెబుతున్నాడన్నారు.ఎన్నికల సమయంలోనే చంద్రబాబుకు బిసిలు గుర్తుకు వస్తారన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలను అమరావతిలో ఇస్తే అందులో సెంటు స్థలం తాను పడుకోవడానికి చాలదని అచ్చెన్న మాట్లాడటం చూస్తుంటే ఎంత అహంకారంతో వ్యవహరిస్తున్నారో అర్ధమవుతుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు టిడిపి పేదలకు సెంటు భూమి ఇవ్వలేదన్నారు.జగన్ పేదల మనిషి కాబట్టే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని న్యాయసమస్యలు సృష్టించినా 32లక్షలమంది వరకు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,అగ్రవర్ణ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. వాటిలో ఇళ్లు కట్టించి ఇస్తున్నారన్నారు. అయిదు లక్షల వరకు ఇళ్ల నిర్మాణం పూర్తయితే, 8లక్షల వరకు ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు రాకుండా చంద్రబాబు బినామీలు అమరావతి రైతుల ముసుగులో అడ్డుకున్నారన్నారు. అయినప్పటికి సిఎం జగన్ హైకోర్టు, సుప్రీం కోర్టు దాకా వెళ్లి న్యాయపోరాటం చేసారన్నారు. నిన్నటి రోజున వారికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారన్నారు.సామాజిక అమరావతిని ఆవిర్భవం చేసారన్నారు.జూలై 8 నాటికి ఆ స్థలాల్లో ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. టిడిపి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలను చూసి అసూయతో అల్లాడిపోతుందన్నారు.

ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చంద్ర బాబు ఎన్ని కపట వాగ్దానాలు చేసినా జనం నమ్మరన్నారు. టిడిపి మోసపు వాగ్దానాలను, పొత్తులను నమ్ముకుని ఎన్నికల్లో గెలవాలనుకుం టుందన్నారు.అది జరిగే పని కాదన్నారు.సిఎం జగన్‌ను జనం నమ్మారు.ఆయన జనాన్ని విశ్వసిస్తూన్నారు.వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.

## అభయ వెంకటేశ్వరునికి విశేషాలంకారాలు

**శ్రీకాళహస్తి, మే 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతోపునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేషసంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లును దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది.

అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగా షోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు.

ఇక రోడ్డు ప్రమాదాలు పెరగడానికి మరో కారణం ప్రమాదకర మలుపులు. ఇందులో జాతీయ రహదారుల విషయానికివస్తే బెంగుళూరు, విజయవాడ, నిజామాబాద్, ముంబాయి రహదారులు, అవుటర్ రింగురోడ్డుపై ప్రమాదకర మలుపులు పెద్దసంఖ్యలో వున్నాయి. ప్రమాదకర మలుపుల వద్ద ఎక్కడా హెచ్చరికల బోర్డులు లేక పోవడం ఒక ఎత్తుకాగా ఈ మార్గాలలో రోడ్ల వెడల్పు అంతంత మాత్రంగానే వుండడం మరో ఎత్తు. కామారెడ్డి జిల్లా టేక్రియాల్ వద్ద ఏడేళ్ల క్రితం జరిగిన ఘోర ప్రమాదంలోరెండు లారీల మధ్య ఓ కారు నలిగిపోయి అందులోని ఆరుగురు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదం జరగడానికి కారణం ఎవరనేదానిపై పలు విభాగాలు చాలాకాలం పాటు పరిశీలించినా చివరకు ఏ విషయాన్ని తేల్చకుండాపోవడం గమనార్హం. ఒకే ప్రాంతంలో నాలుగు వైపులా వాహనాలు వెళ్లేందుకు వీలున్న ఈ చౌరస్తా వద్ద ఎలాంటి భద్రతాప్రమాణాలు లేకపోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. ఈ కారణంగానే ఇక్కడ జరిగిన కారు ప్రమాదంలో ఆరుగురు అసువులుబాశారు. ఇక చాలా వరకు ప్రాంతాలలో రోడ్లపై చాలా చోట్ల విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, హైటెన్షన్ విద్యుత్తు తీగలున్న స్తంభాలు, టవర్లువుండడం ఇంకో ఎత్తుగా చెప్పాలి. జాతీయ రహదారులపై ఇది పెద్దసమస్యగా మారింది. అనేక మలుపుల వద్ద కచ్చితంగా విద్యుత్ స్తంభాలతోపాటు టవర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, అక్రమంగా వాహనాల పార్కింగ్ వుంటుండడంతో ఈ మార్గాలలో ప్రయాణిస్తున్న వాహనదారులు ఏమరపాటుగావున్నా ప్రమాదాలకు లోనవుతున్నారు. ప్రమాదకరమలుపుల వద్ద భద్రతాచర్యలను మరింత పటిష్టం చేస్తే ఇక్కడజరిగే ప్రమాదాలసంఖ్య చాలావరకు తగ్గేవీలుంది. ఈ ప్రాంతాలలో హెచ్చరికల బోర్డులను ఏర్పాటుచేయడంతో పాటురోడ్లను వెడల్పు చేయాలని, వాహనాల వేగాన్ని నియంత్రించే విధంగా చిన్నపాటి స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అక్రమ పార్కింగ్‌లను తొలగించాలని, ఫుట్‌పాత్‌ల ఆక్రమణల దారులపై చర్యలు తీసుకోవాలనిచెబుతున్నారు.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న రోడ్డు ప్రమాదాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

రాష్ట్రంలో ఆ మాటకు వస్తే దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు ప్రమాదఘంటికలు మోగిస్తున్నాయి. అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, మైనర్లు వాహనాలు నడపడం, మద్యంమత్తులో వాహనాలను నడపడం, రోడ్డు పక్కన వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపి వుంచడం, రోడ్డు ఇంజినీరింగ్ సవ్యంగా లేకపోవడం, ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరికల బోర్డులు లేకపోవడం వీటన్నింటిని పర్యవేక్షించాల్సిన సర్కారీ విభాగాల అధికారులు సవ్యంగా వ్యవహరించకపోవడం వంటి కారణాల వల్ల దేశంలో రోడ్డుప్రమాదాల సంఖ్య ఏయేటికాయేడు పెరిగిపోతూనే వున్నాయి. గణాంకాల ప్రకారం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతున్నట్లు పుస్తకాల్లో కనిపిస్తున్నా వాస్తవంలో మాత్రం దీనికి భిన్నంగా వుండడం గమనార్హం. గత ఏడాది అంటే 2022లో దేశవ్యాప్తంగా జరిగిన రోడ్డు ప్రమాదాలలో లక్షా 55వేల 622 మంది మృత్యువాతపడగా సుమారు ఐదు లక్షల మందివరకు గాయపడ్డారు. తెలంగాణలో రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారిసంఖ్య 6690గా వుంది. ఎపిలోఈ సంఖ్య ఐదున్నర వేలవరకు వుంది. వాస్తవానికి నిపుణుల సూచనల ప్రకారం కొద్దిపాటి జాగ్రత్తలతో 80 నుంచి 90 శాతం రోడ్డు ప్రమాదాలను నివారించేవీలున్నా ఈ విషయంలో అటు సర్కారీ విభాగాలు కానీ ఇటు వాహనదారులు కానీ క్రమశిక్షణతో మెలగకపోవడం వల్ల ప్రమాదాల నివారణ కాగితాలకే పరిమితమవుతోంది. ఆశ్యర్యకరమైన అంశం ఏమిటంటే ఆర్టీసీ బస్సులవల్ల కూడా ఇటీవల ప్రమాదాలు పెరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే వాహనాలను నడుపుతున్న డ్రైవర్లు వాటిపైనియంత్రణ కోల్పోతుండడం ప్రమాదకర పరిణామంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. రోడ్డుప్రమాదాలలో మరణిస్తున్న వారికంటే ఆయా దేశాల్లో జరుగుతున్న యుద్ధాల్లో చనిపోతున్న వారి సంఖ్యే తక్కువగా వుండడం మరో ముఖ్యమైన విషయంగా చెప్పాలి. హైదరాబాద్ శివార్లలోని ఖానాపూర్ వద్ద ఇటీవల రోడ్డు పక్కన ఆగివున్న లారిని వెనుక నుంచి వచ్చిన కారు వేగంగా ఢీకొనడంతో ఇద్దరు అమ్మాయిలతో పాటు మరో ముగ్గురు కుర్రాళ్లు దుర్మరణం చెందడం నాలుగు కుటుంబాల్లో విషాదం నింపింది. కేవలం ఏడుగురు మాత్రమే ప్రయాణించే వీలున్న కారులో 12 మంది కలిసి వెళ్లడంతోపాటు కారు నడిపిన 19 ఏళ్ల యువకుడు వంద కిలోమీటర్లకు పైగా వేగంతో వెళుతూ ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేయబోయి రోడ్డు పక్కన ఆగివున్న లారీని ఢీకొనగా ఘటనా స్థలంలోనే నలుగురు, ఆ తరువాత ఆసుపత్రిలో మరొకరు మరణించాడు. ఈ ప్రమాదానికి కారును నడిపిన 19ఏళ్ల కుర్రాడు మితిమీరిన వేగంతో వాహనాన్ని నడపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తేలింది.



ఒక్క ఖానాపూర్ ఘటనేకాదు దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో రోడ్డు పక్కన ఆగివున్న లారీలు లేదా ఇతర వాహనాలను వెనకాల నుంచి వచ్చిన వాహనాలు ఢీకొంటున్న ఘటనలు పెరిగిపోసాగాయి. ఈతరహా ఘటనలో నలుగురు లేదా అంతకు ఎక్కువ సంఖ్యలో మరణిస్తున్నారు. దేశవ్యాప్తంగా రహదారుల విస్తరణ చేబట్టడం, ఇందుకోసం భారీగా నిధులు వెచ్చిస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలోనే రహదారుల వైశాల్యం, విస్తరణ పెరిగి వాహనాల రాకపోకలు మరింతగా పెరగడంతోపాటు వీటివేగం కూడా పెరిగాయి. గతంలో వీటి వేగం సగటున 40 నుంచి 50 కిలో మీటర్లు వుండగా నేడు రమారమి వంద అంతకు ఎక్కువగా వుందంటే రహదారుల వైశాల్యం, విస్తరణ ఎంతగా పెరిగిందో ఊహించుకోవచ్చు. అయితే సరిగ్గా ఈ సమయంలోనే రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోవడం గమనార్హం. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తుండగా మరెన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతోంది. దేశవ్యాప్తంగా లక్షలాది కిలోమీటర్ల మేరకు రహదారులను అభివృద్ధి పరుస్తున్నారు. ఈ క్రమంలోనే అనేకచోట్ల కొత్తగా మెరుగైన రహదారులు ఏర్పడ్డాయి. తెలంగాణ వరకు వస్తే 4714కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారులు వుండగా ఇందులో 2418కిలోమీటర్ల మేరకు రహదారులను జాతీయ రహదారుల సంస్థ, 2422 కిలోమీటర్ల మేరకు రాష్ట్ర పిడబ్ల్యుడి నిర్వహిస్తోంది. ఇదే సమయంలో రాష్ట్రంలో మరో 2712 కిలోమీటర్ల మేరకు రాష్ట్ర హైవేలు, 2301 కిలోమీటర్ల మేరకు జిల్లాల రహదారులు వున్నాయి. వీటిని సర్కారు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో గతంతో పోలిస్తే జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర, జిల్లాల రహదారులు భారీగా పెరిగాయి. ఇదే సమయంలో అనేక రహదారులు విమానాశ్రయాల రన్‌వేలను తలపించే విధంగా ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ క్రమంలోనే వాహనాల సగటు వేగం ఎక్కువగా వుంటోంది. ఒకప్పుడు హైదరాబాద్ నుంచి విజయవాడ, కర్నూలుకు వెళ్లాలంటే ఆరు నుంచి ఎనిమిది గంటల సమయం పట్టేది. కానీ నేడునాలుగు గంటల వ్యవధిలోనే చేరుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకు ఈ రహదారి వారధిగా మారడంతో నిత్యం ఈ మార్గం వాహనాల రాకపోకలతో కిక్కిరిసిపోతోంది. ఇదే సమయంలో శివార్లలో అనేక విద్యా సంస్థలు, ఐటి కంపెనీలు, వ్యాపార సంస్థలు రావడంతో ఇక్కడకు రాకపోకలు సాగించే వారితో వాహనాల సంఖ్య మరింత పెరిగింది. ఇంతవరకు బాగానే వున్నా వాహనాలను నడిపే డ్రైవర్లలో చాలామందికి డ్రైవింగ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం, వాహనాలపై నియంత్రణ కరువవడం, ఎంతసేపు వేగంగా వెళ్లాలనే ఆతృతవుండడం, రహదారులపై ఆగివున్న వాహనాలను గమనించకపోవడం, ఓవర్‌టేకింగ్ సమయంలో సరిగ్గా వ్యవహరించకపోవడంతో ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది. ఇక రాష్ట్రంలో జరుగుతున్న మొత్తం ప్రమాదాలలో 44 శాతం హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలోనే వుంటుండడం గమనార్హం. గత ఏడాది రాష్ట్రంలో 7559 ప్రమాదాలు జరగగా ఇందులో 44 శాతం ఈ మూడు కమిషనరేట్ల పరిధిలోనే జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్ వాటా 12 శాతం అయితే రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల వాటా 32 శాతంగా వుంది. ఇక ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలలో రాచకొండ పరిధిలో 10శాతం, సైబరాబాద్‌లో 12 శాతం, సంగారెడ్డి పరిధిలో ఆరుశాతంగా వున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాలలో మరణిస్తున్న వారిసంఖ్య ఈమూడు ప్రాంతాలలోనే ఎక్కువగా వుంటున్నాయి. మొత్తం మరణాలలో 28శాతం ఈ ప్రాంతాలలోనే వున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఏడాది క్రితం తెలంగాణ రవాణా శాఖ అధికారులు బెంగళూరు, విజయవాడ జాతీయ రహదారిపై పలుచోట్ల ఉదయం ఏడు గంటల ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా సుదూర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో ప్రయాణీకులను బస్సులో తరలిస్తున్న పది మంది డ్రైవర్లు మద్యం మత్తులో వున్నట్లు తేలింది. వీరిని వెంటనే అదుపులోకి తీసుకున్న రవాణాశాఖ అధికారులు వారిపై కేసులు నమోదు చేసి, బస్సుల యజమానులకు తాఖీదులు జారీ చేశారు. అంతకు ముందు రోజు రాత్రే వీరు మద్యం సేవించినట్లు తేలింది. అంతకు ముందు విజయవాడ జాతీయ రహదారిపై పెద్ద అంబర్‌పేట్ వద్ద ఇలాంటి తనిఖీలు జరగగా విజయవాడ, వైజాగ్ నుంచివస్తున్న ప్రైవేటు బస్సులకు సంబంధించి మరో పది మంది డ్రైవర్లు మద్యంమత్తులోపట్టుబడ్డారు. జాతీయ రహదారిపై వెళుతున్న పలు బస్సులు రాత్రివేళ అడ్డదిడ్డంగా వెళుతున్న విషయాన్ని గుర్తించారు. ఇలాఎందుకు వెళుతున్నాయనే దానిపై ఆరాతీసిన రవాణా శాఖ అధికారులు చాలా బస్సుల డ్రైవర్లు నిద్రలేమితో బాధపడుతూ డ్రైవింగ్ చేస్తున్నారని, ఇంకొందరు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని తేలింది. ఇది అత్యంత ప్రమాదకరమని తేల్చిన అధికారులు దీనిపై సర్కారుకు నివేదిక కూడా ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను అదుపులోకి తీసుకుంటున్నారు. అయితే డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఆపలేకపోవడం గమనార్హం. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు బస్సుల డ్రైవర్లకు స్టార్టింగ్ పాయింట్‌తో పాటు మధ్యలో ఒకసారి, ఎండింగ్ పాయింట్‌వద్ద రైల్వేశాఖ నిర్వహించినట్లు డ్రంకన్‌డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించాలని రవాణా శాఖ ఎప్పటినుంచో చెబుతున్నా ఇది ఆచరణలో అమలవడం లేదు. ఈ కారణంగానే ఈతరహా ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ●

---

ఢిల్లీ

# మళ్లీ పోరుబాట..

**ఎ.వి.వి ప్రసాద్**

కేజ్రివాల్ మళ్లీ పోరుబాట పట్టారు. ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఆయనకు అనుకూలంగా రావడం, దానికి వ్యతిరేకంగా కేంద్రం ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేయడంతో నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని సవాల్ ఏస్తూ దేశవ్యాప్తంగా బిజెపియేతర విపక్షాల మద్దతు కూడగట్టుకొనే పనిలోకి ఆయన దిగారు. ఒకవంక లోక్‌సభ ఎన్నికలు దగ్గరకు వస్తున్న తరుణంలో కేజ్రివాల్ ఇటువంటి 'ఉద్యమం' ఆరంభించడంతో అది సహజంగానే రాజకీయవాదులందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సుప్రీం కోర్టు ఒక తీర్పు చెప్పిన తర్వాత ప్రభుత్వంలో ఎవరు ఉన్నా వారు సాధారణంగా దానిని అమలు చేయడానికే ప్రయత్నిస్తారు. కానీ వ్యతిరేకించారంటే దానికి బలమైన కారణాలు ఉంటాయనే అనుకోవాలి. ఢిల్లీలోని అన్ని అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులపైనా తనదే పెత్తనం అంటూ అధికారంలోకి వచ్చిన యేడాదిలోగానే మోడీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పట్లో అది తీవ్ర విమర్శలకు గురయింది కూడా. కేంద్రం ఆదేశాలను సవాల్ చేస్తూ కేజ్రివాల్ ప్రభుత్వం హైకోర్టుకు, తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఈ మధ్యలో, ద్విసభ్య ధర్మాసనంలో ఒకరైన అశోక్ భూషణ్ అడ్మిని స్ట్రేటివ్ సర్వీసులపై ఢిల్లీ ప్రభుత్వానికి పెత్తనం లేదనే తీర్పును ఇచ్చారు. అదికూడా తీవ్ర విమర్శలకు గురయింది. తర్వాత విచారణ కొనసాగుతూ వచ్చింది. చివరికి సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం ఇటీవల ఢిల్లీ ప్రభుత్వానికే అధికారాలు కట్టబెట్టింది. అయితే దానిని అంగీకరించని కేంద్రం ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేస్తూ గతంలో కేంద్రానికి ఏ అధికారాలైతే ఉన్నాయో అవి కొనసాగుతాయంటూ పేర్కొంది. ఆ ఆర్డినెన్స్ బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందితే కథ మళ్లీ మొదటికి వస్తుంది. అది కేజ్రివాల్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ అనేచెప్పాలి. అందుకే ఆ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందకుండా అడ్డుకొనడానికి అన్ని రాజకీయ పక్షాల మద్దతును సాధించాలనే లక్ష్యంతో ఇప్పుడు ఒక్కొక్క పార్టీ అధినేతను ఆయన కలుసుకొంటూ వస్తున్నారు. గతవారం తొలుత నితీష్‌తో ఆయన భేటీ అయ్యారు. తర్వాత మమతాబెనర్జీ, ఆ తర్వాత ఉద్ధవ్ థాకరే, శరద్‌పవార్, ఆ వరుసలోనే కాంగ్రెస్ అగ్రనేతలు, కెసిఆర్‌తో ఆయన భేటీ అయి విస్తృతంగా చర్చలు జరిపారు. వారందరు కూడా ఆయనకు మద్దతుగానే మాట్లా డారు. ఇంతవరకు బాగానే ఉంది. ఈయన కలవడం, వారు మద్దతు ఇవ్వడం మామూలే. కేజ్రివాల్ ఇప్పటికే కొన్నికష్టాల్లో ఉన్నారు. ఆయన మంత్రివర్గ సభ్యులలో కొందరిపై అవినీతి ఆరోపణలు పెరిగిపోతున్నాయి. మాజీ మంత్రులు సత్యేంద్రజైన్, సిసోడియా వివిధ అవినీతి ఆరోపణల కింద ఇప్పటికే జైలుపాలయ్యారు. కేజ్రివాల్‌పై కూడా కొన్నిఆరోపణలున్నాయి. ఆయన ప్రభుత్వంలోని చాలా మంది మంత్రులు, ఎమ్మెల్యేలు ఇడినిఘాలో ఉన్నారు. లిక్కర్ స్కాంలో సిసోడియా చిక్కుకోనడంతో కేజ్రివాల్ చాలా ఇరుకునపడ్డారు. ఎందుకంటే కేజ్రివాల్‌కు సిసోడియ కుడిభుజంలాఉండేవారు. ఇద్దరి మధ్యన దాపరికం ఉండదనీ, అందువల్ల సిసోడియా ఏం చేసినా కేజ్రివాల్‌కు తెలియకుండా, ఉండదనీ, అందువల్లే లిక్కర్ స్కాం గురించి ఆయనకూ తెలిసే ఉండొచ్చనీ అంటూంటారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు ఆయనకు అనుకూలంగా రావడంతో తెరపినపడ్డట్లనుకొన్నారు గానీ, అంతలోనే కేంద్రం దానిని వమ్ము చేస్తూ ఆర్డినెన్స్ జారీచేయడంతో దానిపై ఆయన మళ్లీ యుద్ధం ప్రకటించవలసి వచ్చింది. ఇప్పటివరకు ఆయన కలిసిన విపక్ష నేతలందరు పైకి మద్దతు ప్రకటించినా, ఎవరి అజెండా వారికి ఉండనే ఉంటుంది. వారి అజెండా పరిధిలో కేజ్రివాల్‌కు మద్దతు ఇవ్వవలసి ఉంటుంది. సభలోకి వచ్చేసరికి అవి ఎంతవరకు ఫలిస్తాయన్నది అందుకే పెద్ద సందేహం. బీహార్ సిఎం నితీశ్‌కుమార్ కూడా విపక్షాల మద్దతు కూడగట్టే పనిలోనే ప్రస్తుతం ఉన్నారు. ఆయనకూడా పెద్దనేతలు చాలా మందిని ఇప్పటికే కలిసి హామీలు పుచ్చుకున్నారు కూడా. ఆయన ప్రయత్నమంతా మోడీ ప్రభుత్వాన్ని పడగొట్టే విపక్ష ఫ్రంట్ తయారు చేయడం కోసమే. ఆ ఫ్రంట్ ఏర్పాటు విషయంలో మళ్లీ ఎవరి రిజర్వేషన్లు వారికి ఉన్నాయి. అయినా ఒక వేదిక మీదకు రావాలనే ఉద్దేశంతో నితీశ్ ప్రయత్నాలకు వారు కూడా వంత పలుకుతున్నారు. ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ వంటివారు నితీశ్‌బాటలోకి రాబో మని నిష్కర్షగా చెప్పేశారు. ఇంకా కొందరు అటువంటి వారున్నారు. అంటే బిజెపియేతర పక్షాలలో కొన్ని విపక్ష ఫ్రంట్ ఆలోచన పరిధిలోకి రావనే అనుకోవాలి. దానిని బట్టి ఆఫ్రంట్ కూడా పాక్షికమే. నితీశ్ విషయంలో కూడా చాలా మందికి సానుకూలత లేదు. బెంగాల్ సిఎం మమతాబెనర్జీ నితీశ్‌కు కూడా గతంలో మద్దతు ప్రకటించినా ఆమె సొంత అజెండా ఆమెకు ఉంది. తన నాయకత్వంలో ఫ్రంట్ ఏర్పడాలనే కాంక్ష కూడా ఉంది. ముందు నితీశ్ కలిసినా, తర్వాత కేజ్రివాల్ వచ్చినా ఇద్దరికీ ఆమె మద్దతు ప్రకటించి హామీలైతే ఇచ్చేశారు. పవార్ కూడా అంతే. విపక్ష నాయకత్వం తనకే దక్కాలనే ఆలోచన ఆయనది. అన్ని విపక్షాల మద్దతు లభించి, కేంద్ర ఆర్డినెన్స్ బిల్లును రాజ్యసభలో ఓడించడం జరిగితే, తర్వాత కేజ్రివాల్ హీరో అయిపోతారు. ఆయన అలా కావడాన్ని, ఇప్పుడు ఆయనకు మద్దతునిచ్చే నేతలు అంగీకరిస్తారా? చెప్పలేం. బిల్లునెగ్గితే, కేజ్రివాల్ మరింత బలహీనమవుతారు. అప్పుడు విపక్ష ఫ్రంట్ కూడా బలహీనమవుతుంది. ఇదంతా పెద్దగేమ్. ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ కేజ్రివాల్ సమస్యల్లో చిక్కుకోవడం, వాటిపై ఆయన పోరుబాటపట్టడం ఎంతవరకు అనుకూల ఫలితాలను ఇవ్వగలదో చూడాలి. తాను బలపడడం కంటె విపక్షాలను బలహీనపరచడం బిజెపికి తేలికైన పని. ఏం జరుగుతుందో మరి! ●



కేజ్రివాల్

---

అమెరికా

# అధ్యక్షరేసులో పెరుగుతున్న పోటీ

**గన్ని మోహన్**

అగ్రరాజ్యం అధ్యక్ష పదవికి రానున్న ఎన్నికల్లో జరిగే పోటీ తీవ్రతరంగా మారుతోంది. ప్రత్యేకించి ప్రస్తుత డెమొక్రాట్లకంటే ప్రత్యర్థులు రిపబ్లికన్లలోనే ఈపోటీ ఎక్కువ ఉందని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికిప్పుడు చూస్తే మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాన పోటీదారుగా తనకుతాను ప్రకటించుకున్నారు. ఆయనపై నమోదవుతున్న లెక్కలేనన్ని కేసులు, క్యాపిటల్ హిల్స్‌భవనంపై దాడికి కుట్రలు వంటికేసులు ఆయన్ను ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి. ఆయన పదవీకాలంలో రెండుపర్యాయాలు అభిశంసన తీర్మానం కూడా ఎదుర్కొన్నారు. ఈసారి రిపబ్లికన్లపరంగా ఆయనకు ఛాన్స్‌రాకపోవచ్చన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అదే పార్టీనుంచి మరి కొందరు ప్రముఖులు రేసులోకి వచ్చారు. వీరిలో అధ్యక్షపదవి రేసులోకి ఫ్లోరిడా గవర్నర్ రాన్‌డిశాంటిస్ హఠాత్తుగా తెరపైకి వచ్చారు. 2024లో జరిగే ఈ అధ్యక్ష ఎన్నికలకు పోటీకి ఈ ఫ్లోరిడాగవర్నర్ చాలా కాలం నుంచి ప్రయత్నిస్తున్నారు. ఈసారి ఆయన ట్విట్టర్‌లోని లైవ్ ఈవెంట్‌లో పాల్గొని తాను రేసులో ఉన్నట్లు ప్రకటించాలని భావించారు. అయితే ఈ లైవ్ ఈవెంట్ సక్రమంగా జరక్కపోవడంతో ఆయనకు నిరాశకలిగింది. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రాన్‌డిశాంటిస్ 1.5 మిలియన్ ఓట్లతో మళ్లీ గెలిచారు. అమెరికా చరిత్రలో గడచిన నాలుగుదశాబ్దాల్లో ఇంత భారీ ఎత్తున గెలిచిన అభ్యర్థి ఈయనే అని చెప్పాలి. మీడియా ముఘల్ రూపర్ట్ మర్డోక్‌పేరు కూడా ఒక దశలో బయటకు వచ్చింది. అయితే ఆయనస్వయంగా తన మద్దతును రాన్‌డిశాంటిస్‌కే అందిస్తానని రిపబ్లికన్ అభ్యర్థి అయితే రాన్‌డిశాంటిస్‌కే గెలిచేఅవకాశాలు మెండుగా ఉన్నాయంటూ కితాబునిచ్చారు. ప్రస్తుతం 44 ఏళ్ల డిశాంటిస్ రిపబ్లికన్ల తరపునే ఆయన కొనసాగుతున్నారు. యేల్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ చేసిన డిశాంటిస్ వర్సిటీలో బేస్‌బాల్‌టీమ్ కెప్టెన్‌గా కూడా కొనసాగాడు. ఆ తర్వాత ఒక స్కూలులో చరిత్ర, క్రీడలు పాఠ్యాంశాలపై బోధనచేసారు. హార్వర్డ్ లా స్కూలులో చదువుకుని 2005లో జ్యూరిస్ డాక్టర్ కమ్ లాడ్ సాధించారు. అమెరికా నౌకాదళానికి చెందిన న్యాయ విభాగంలో జెఎజి అధికారిగా చేరారు. 2010లో విధుల నుంచి బయటికి వచ్చి రాజకీయాల్లోకి అరంగేట్రం చేసారు. 1978 సెప్టెంబరు 14న ఫ్లోరిడాలోని జాక్సన్ విల్లేలో జన్మించిన రాన్‌డిశాంటిస్‌కు ఇటాలియన్ మూలాలున్నాయి. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన డిశాంటిస్ ఉన్నతవిద్యతోపాటు రాజకీయాలవైపు కూడా ఎక్కువ ఆసక్తిని చూపించారు. 2012లో ప్రతినిధుల సభకు ఎన్నికయ్యారు. 2018లో గవర్నర్‌గా ఎన్నికయిన డిశాంటిస్ గత ఎన్నికల్లో ట్రంప్‌కు ఎన్నికల ప్రచారంలో మద్దతుగా నిలిచారు. 2022లో ఫ్లోరిడాకు గవర్నర్‌గా మళ్లీఎన్నికయ్యారు. డెమొక్రాట్ల నామినీ ఛార్లి క్రిస్ట్‌ను 19.6శాతం ఓట్ల మెజార్టీతో ఓడించి గవర్నర్‌గా ఎన్నికయ్యారు. చివరివరకూ ఉత్కంఠగా జరిగిన ఫ్లోరిడా ఎన్నికలు ఆద్యంతం ఉత్కంఠగా సాగాయి. రాన్‌డిశాంటిస్‌కు 59.4శాతం ఓట్లు లభిస్తే డెమొక్రాట్ చార్లీ క్రిస్ట్ అభ్యర్థికి 40శాతం ఓట్లు రాగా ఇతరులకు 0.6శాతం ఓట్లు లభించాయి. అబార్షన్‌బిల్లుపైనా, ఎల్జీబిటిక్యూల హక్కులపైనా తన ధృఢమైన వైఖరితో కొనసాగారు. ఇపుడు రిపబ్లికన్ల తరపున అభ్యర్థిగా వస్తుండటంవల్ల అన్ని రాష్ట్రాల్లో ఆయన భారీ ఎత్తున ప్రచారం నిర్వహించడంతోపాటు చర్చలు, ముఖాముఖీల్లో పాల్గొని తాను చేపట్టే కార్యాచరణను కూడా తెలియజేసేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో సిద్ధం అవుతున్నారు. తనకు పోటీగా డిశాంటిస్ వస్తున్నట్లు తెలియడంతోనే మాజీ అధ్యక్షుడు ట్రంప్ అప్పుడే ఆయనపై విమర్శలు పతాకస్థాయికి తీసుకెళుతున్నారు. పోటీకి వస్తే అతడే భారీ స్థాయిలో ప్రతిష్ట కోల్పోతాడని, దెబ్బతింటాడంటూ ఎందుకు నీకు శ్రమ అన్నట్లు ఎద్దేవా చేస్తున్నారు. పెన్సిల్వేనియాలో జరిగిన ర్యాలీలో ఇదే తరహా వ్యాఖ్యలు చేసారు. వాస్తవానికి రిపబ్లికన్ పార్టీలో ట్రంప్ లాంటి వారిని అధిగమించి అధ్యక్షరేసులోకి రావడం అంత తేలికకాదు. ట్రంప్‌కి మొండి పట్టుదల ఎక్కువ. తన మాటే నెగాలన్న స్వభావం ఆయనది. గత18 నెలలుగా డిశాంటిస్ ట్రంప్ అడుగుజాడల్లోనే నడుస్తూ ట్రంప్ స్వయంగా రేసు నుంచి తప్పుకునే విధంగా ఆయన వ్యూహాలు మారుస్తున్నారు. ఇపుడు ట్రంప్‌తో డిశాంటిస్ బుజ్జగింపుల పర్వానికి తన సన్నిహితులను వినియోగించారు. అధ్యక్ష అభ్యర్థిగా నన్ను నామినేట్ చేస్తే 2025 జనవరి 20వ తేదీ యుఎస్ క్యాపిటల్ హిల్‌లోకు చరిత్ర ఏర్పడుతుందని, 47వ అధ్యక్షుడుగా ఎలాంటి జంకులేకుండా తాను అధ్యక్షుడిగా ప్రమాణం చేస్తానని డిశాంటిస్ స్పష్టంగా చెపుతున్న తీరును చూస్తుంటే ఆయనకే రిపబ్లికన్లు మొగ్గుచూపిస్తారాఅన్నంత ధీమా ప్రజల్లో వచ్చేటట్లు కనిపిస్తోంది. ఇప్పటికే అమెరికా జాతీయ మీడియాల్లో ఎక్కువ కనిపిస్తున్న డిశాంటిస్ అధికార డెమొక్రటిక్ నేతలు, వ్యాపారవేత్తలు, ప్రొఫెసర్లపై తన పదునైన విమర్శలతో విరుచుకుపడుతున్నారు. తమ భావజాలాన్ని అమెరికన్లపై డెమొక్రాట్లు బలవంతంగా రుద్దుతున్నారని విమర్శలు తీవ్రస్థాయిలో చేస్తున్నారు. ఇదే తీరుతో ఆయన అధ్యక్షపదవికి నామినేట్ కాగలరా? మాజీ అధ్యక్షుడు ట్రంప్ నుంచి ఆయనకు ఎదురయ్యే సవాళ్లు ఎలా ఉంటాయి? అన్న అంశాలే ఇపుడు అమెరికా అధ్యక్ష ఎన్నికల రాజకీయాల్లో హల్‌చల్ చేస్తున్నాయి. ఇక డెమొక్రాట్లపరంగా ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్, కమలాహ్యారిస్‌లు మళ్లీ పోటీచేసే ఆలోచనలో ఉన్న సంగతి తెలిసిందే.. డెమొక్రాట్లకంటే ఇపుడు ప్రత్యర్థి పార్టీ రిపబ్లికన్ అభ్యర్థులపైనే ఉత్కంఠ ఎక్కువ నెలకొన్నది. అమెరికా పౌరుల్లోకూడా రిపబ్లికన్ల అభ్యర్థిపైనే ఎక్కువ చర్చలు కొనసాగుతున్నాయని ప్రస్తుత రాజకీయాలు చెప్పకనే చెపుతున్నాయి. ●




రాన్‌డిశాంటిస్

---

# ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే!

**డాక్టర్ తిరునహరి శేషు**

ఒకనాడు దేశంలో రెండు లోక్‌సభ స్థానాలకు మాత్రమే పరిమితమైన భారతీయ జనతాపార్టీ నేడు 303 లోక్‌సభ స్థానాలు గెలిచి కేంద్రంలో వరుసగా రెండోసారి సొంత బలంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశంలోనే కాదు ప్రపంచంలోనే 13 కోట్ల సభ్యత్వాలు కల అత్యంత బలమైన పార్టీగా బిజెపి ఎదగడానికి వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీలు పునాదులు వేస్తే మోడీ అమిత్‌షాల ఆధ్వర్యంలో ఒక బలమైన పార్టీగా రూపుదిద్దుకుంది. ఒక వర్గం పార్టీగా రాష్ట్రీయ స్వయం సేవక్ భావజాల నీడలో కేంద్రంతోపాటు 11 రాష్ట్రాలలో అధికారంలో ఉండి ఒకబలమైన పార్టీగా ఎదగటం అంత తేలికైన విషయంకాదు. 1990లో ఎల్‌కె అద్వానీ రథయాత్ర చేపట్టిన తరువాత బలం పెంచుకోవడం ప్రారంభించిన బిజెపి 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి దేశంలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగింది. 2024లో జరిగే 18వ లోక్‌సభ ఎన్నికలలో జయకేతనం ఎగరవేసి వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని బిజెపి అడుగులు వేస్తుంటే ఎలాగైనా బిజెపి విజయాన్ని అడ్డుకోవాలని కాంగ్రెస్‌తోపాటు దేశంలో వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బలమైన రాజకీయ పక్షాలు కూడా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఈసారి కూడా భారతీయ జనతాపార్టీ అప్రతిహత విజయాన్ని నమోదు చేస్తే బిజెపి దేశంలో ఒక అజేయశక్తిగా ఎదగటమే కాదు విపక్షాలు భవిష్యత్తులో రాజకీయ ఉనికి కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి నితీష్‌కుమార్, మమతాబెనర్జీ, చంద్రశేఖర్ రావులు బిజెపిని ఓడించడానికి విపక్షాల ఐక్యతకోసం రాజకీయ వ్యూహాలు రూపొందించే ప్రయత్నాలు చేస్తున్నారు. బిజెపి వ్యతిరేకంగా విపక్షాలను ఐక్యం చేయడానికి కార్యాచరణ రూపొందిస్తామని నితీష్‌కుమార్ ఇప్పటికే ప్రకటించారు. కాంగ్రెస్ ముక్తభారత్ మోడీ, అమిత్‌షాల స్వప్నానికి కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు అడ్డుకట్ట వేశాయనే చెప్పాలి. ఈరెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ముఖ్యంగా కర్ణాటక ఎన్నికల ఫలితాలు మూడు విషయాలను స్పష్టం చేశాయి. ఒకటి అంపశయ్యపై ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఊపిరిపోశాయి. రెండోది దక్షిణాదిలో విస్తరించి దేశంలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదగాలనే బిజెపి కాంక్షను దెబ్బ కొట్టింది. మూడోది గట్టిగా పోరాడితే బిజెపిని ఓడించడం అసాధ్యమేమికాదనే ఆత్మవిశ్వాసం విపక్షాలకి కల్పించిందనే చెప్పాలి. కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపు రాజకీయంగా ఎంత ప్రతిష్టాత్మకమో భారతీయ జనతా పార్టీకి మోడీకి తెలుసు. కాబట్టి ఎన్నికలకు ముందే ఓటమి సంకేతాలు కనపడినా ఓటమిని అంత తేలికగా స్వీకరించడానికి సిద్ధపడని భారతీయ జనతాపార్టీ గెలుపు కోసం సర్వశక్తులొడ్డి పోరాడింది. స్వయంగా ప్రధానమంత్రి రంగంలోకిదిగి ఎన్నికలను వంటిచేత్తో నడిపించినా కర్ణాటక బిజెపి పాలనా నిర్వాకంతో మోడీ ఇమేజ్ కూడా భారతీయ జనతాపార్టీని కాపాడలేక గెలుపు ముంగిట చతికిలబడింది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు బిజెపికి తీవ్ర నిరాశ కలిగించాయి. 2019లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రం నుండి 25లోక్‌సభ స్థానాలు గెలిచిన పార్టీ ప్రస్తుత రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో ఓటమిపాలవడం రాబోయే లోక్‌సభ ఎన్నికల పైన దక్షిణాది రాష్ట్రాలపైన పడటమే కాదు, కర్ణాటకలో వచ్చిన గెలుపుతో ఆత్మవిశ్వాసం నింపుకున్న కాంగ్రెస్ రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కూడా గెలుపు సాధిస్తే కాంగ్రెస్ కూడా 100 లోక్‌సభ స్థానాలను గెలిచే అవకాశం ఆ పార్టీకి లభిస్తుంది. కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో కాంగ్రెస్‌కి బిజెపికి ముఖాముఖి పోరు జరగబోతుంది. కాబట్టి ఈ నాలుగు రాష్ట్రాలలో 93 లోక్‌సభ స్థానాలు ఉంటే 2019 లోక్‌సభ ఎన్నికలలో బిజెపి దాని మిత్ర పక్షాలు 89 స్థానాలు గెలిస్తే కాంగ్రెస్ కేవలం నాలుగు లోక్‌సభ స్థానాలలో మాత్రమే గెలిచింది. ఇప్పుడు ఈ నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పుంజుకుంటే బిజెపికి పెద్దఎత్తున నష్టం జరగటమేకాదు కేంద్రంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావలసిన మెజార్టీని సాధించలేకపోవచ్చు. బిజెపిని మూడోసారి అధికారానికి దూరం చేయాలంటే కర్ణాటక గెలుపు ఇచ్చిన జోష్‌తో కాంగ్రెస్ మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికలలో కూడా గెలిచి తీరాలి. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి భారతీయ జనతా పార్టీకి వ్యతిరేక పక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి జాతీయ స్థాయిలో అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా ఏర్పాటైన నేషనల్ ఫ్రంట్, యునైటెడ్‌ఫ్రంట్ తరహా



లో అంత బలంగా బిజెపి వ్యతిరేకంగా ఇప్పటివరకు జాతీయ స్థాయిలో ఎలాంటి ఫ్రంట్ ఏర్పాటు కాలేదు. కానీ బలమైన జాతీయ ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసేక్రమంలో కాంగ్రెస్‌పాత్ర ఏమిటనే దానిపై విపక్షాలలో ఏకాభిప్రాయం లేకపోవడమే గందరగోళానికి దారితీస్తుంది. నితీష్‌కుమార్ కాంగ్రెస్‌తో కలిసి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని భావిస్తుంటే కె.చంద్రశేఖర్ రావు కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లు ఆ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఏలో లేని బిజెపి వ్యతిరేకపక్షాలు మూడో ప్రత్యామ్నాయంగా ఏర్పడినా ఎన్నికల తరువాత ప్రభుత్వ ఏర్పాటుకి యూపిఏతో మూడవ ప్రత్యామ్నాయం కలవాల్సిన అనివార్యత ఏర్పడుతుంది. ఎన్నికలకు ముందు కె. చంద్రశేఖర్‌రావు, కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లు కాంగ్రెస్‌తో కలిసి ప్రయాణించడానికి ఇష్టపడటం లేదు. వీరు బలంగా ఉన్న రాష్ట్రాలలో వీరికి కాంగ్రెస్‌తో పెద్దగాపనిలేదు. కాబట్టి చంద్రశేఖర్ రావు కేజ్రీవాల్, మమతాబెనర్జీ అఖిలేష్ యాదవ్, దేవగౌడ, ఓం ప్రకాశ్ చౌతాల, జయంత్‌సింగ్ వామపక్షాలు ఒక కూటమిగా ఏర్పడే అవకాశం లేకపోలేదు. మరొకవైపు కాంగ్రెస్ నితీష్ కుమార్, తేజస్వియాదవ్, శరత్‌యాదవ్, ఉద్ధవ్ ఠాక్రే, హేమంత సోరన్, స్టాలిన్‌లతో యూపిఏ కూటమి కూడా బలంగానే కనిపిస్తుంది. యూపిఏ పక్షాలతోపాటు మిగతా బిజెపి వ్యతిరేక పార్టీలు జట్టుకడితే బిజెపికి బలమైన ప్రత్యర్థిగా నిలబడే అవకాశం ఉంది. బిజెపి మరొకసారి గెలిచి కేంద్రంలో అధికారంలోకి వస్తే విపక్షాల ఉనికికే ప్రమాదమని వారికి కూడా తెలుసు. కాబట్టి కాంగ్రెస్‌తో సహా ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న విపక్షాలు బిజెపిని ఓడించడానికి సర్వశక్తులొడ్డుతున్నాయి. యూపిఏ పక్షాలు అధికారంలో ఉన్న ఏడు రాష్ట్రాలలోని 157 లోక్‌సభ స్థానాలలో బిజెపి వ్యతిరేక పక్షాలు అధికారంలో ఉన్న ఐదురాష్ట్రాలలోని 98 లోక్‌సభస్థానాలలో అంటే మొత్తం 255 లోక్‌సభ స్థానాలతోపాటు మహారాష్ట్రలో మహారాష్ట్ర అగాడి, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ గట్టిగా పోరాడగలిగితే బిజెపిని మూడోసారి అధికారంలోకి రాకుండా నిలువరించే అవకాశం ఉంది. భారతీయ జనతాపార్టీ అధికారంలో ఉన్న 11రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌లే పెద్ద రాష్ట్రాలు. ఈ రాష్ట్రాలలో కూడా యూపి గుజరాత్‌లో మాత్రమే బిజెపి ప్రతిపక్షాల కంటే బలంగా కనపడుతుంది. ఈ రెండు రాష్ట్రాలలో మినహా మిగతా అన్ని రాష్ట్రాలలో బిజెపిని ఓడించే సత్తా విపక్షాలకి ఉందనే విషయాన్ని గమనించాలి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో అత్యధిక లోక్‌సభ స్థానాలు గెలిచే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజూ జనతాదళ్ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాలకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. కాబట్టి రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా ఏ పార్టీతోనైనా ఏ కూటమితోనైనా కలిసి నడిచే అవకాశాలు ఎక్కువ. అందుకే బిజెపిని ఓడించగల శక్తి ఆయా రాష్ట్రంలోని విపక్షాలకి కూడా ఉందనేది వాస్తవం. గుజరాత్‌లో కాంగ్రెస్ యూపిలో ఎస్పీ పుంజుకుంటే బిజెపిని అధికారానికి దూరం చేసే అవకాశం దక్కుతుంది. ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా మోడీ ఎదిగారని మార్నింగ్ కన్సల్ట్ అత్యంత బలమైన పార్టీగా బిజెపి ఎదిగిందని వాల్‌స్ట్రీట్ జనరల్ లాంటి సంస్థలు చెబుతున్న నేపథ్యంలో మోడీ ప్రధాన మంత్రి కావాలని దేశంలో 64 శాతం మంది కోరుకుంటున్న సందర్భంలో మోడీ ఇమేజ్ చరిష్మా బిజెపిని మరొకసారి గద్దెనెక్కిస్తుందా లేక బెంగాల్ కర్ణాటక రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో ఎదురైన ఓటమి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో కూడా పునరావృతం అవుతుందా అనే సందేహాలకి 2024 లోక్‌సభ ఎన్నికలు సమాధానం చెప్పబోతున్నాయి. ఇప్పటికైతే మోడీకి సరితూగే వ్యక్తిని విపక్షాలు చూపెట్టలేకపోతున్నాయి. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ తనకు అలవాటు లేని త్యాగాలకు సిద్ధపడి నితీష్‌కుమార్ లేదా స్టాలిన్ లాంటి వాళ్లను మోడీకి ప్రత్యామ్నాయంగా తెరపైకి తెస్తే కొంతమేరకు ఆశావాద ఫలితాలు రాబట్టవచ్చు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బిజెపికి సీట్లు తగ్గినా మెజార్టీకి కావలసిన272 లోక్‌సభ స్థానాలు గెలవగలుగుతుందని అనేక జాతీయ ఎన్నికల సర్వే సంస్థలు చెప్తున్నాయి. కానీ ఎంత బలమైన వ్యక్తులైనా పార్టీలైనా ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయానికి తలవంచక తప్పదు. అంతిమ నిర్ణేతలు ప్రజలే. అదే ప్రజాస్వామ్యానికి ఉన్న బలం. 10 సంవత్సరాల ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను తట్టుకొని మరొకసారి మోడీ అధికారంలోకి వస్తే అది మోడీ ప్రభుత్వానికి దక్కిన డిపాజిట్ ఓటుగానే భావించాలి. అలాకాకుండా ప్రజలు కర్ణాటకలోలాగా మార్పును కోరుకుంటే మరొక సంవత్సరంలో కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరే అవకాశం లేకపోలేదు. ●

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త







# అగ్రవర్ణ పేదల సంక్షేమంపై తీర్మానం

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు









**రాజమండ్రి బ్యూరో మే 27 (ప్రభాతవార్త) :** జగన్ విధ్వంస పాలనలో రాష్ట్ర ఆదాయం దెబ్బతిందని ఒక తుగ్లక్ పాలన, ఒక సైకో పాలన వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని మేధావులు ఆలోచించాలని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఒకప్పుడు తెలంగాణ కంటే ఎక్కువ ఉన్న ఎపి ఆదాయాలు...ఇప్పుడు తగ్గిపోయాయి. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి రాష్ట్రాన్ని నాశనం చేయడమే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం పనిచేసిందన్నారు.2019లో ఎపి రెవెన్యూ రూ.66786 కోట్లు. తెలంగాణ రెవెన్యూ రూ.69620 కోట్లు,2022- 23 కు వచ్చే సరికి...ఎపి రెవెన్యూ రూ.94916 కోట్లు కాగా....తెలంగాణ ఆదాయం రూ. 132175 కోట్లకు చేరుకుంది.అంటే ఎపి కంటే తెలంగాణ ఆదాయం రూ.37,259 కోట్లు ఎక్కువ.నాడు దాదాపు సమానంగా ఉన్న రెండు రాష్ట్రాల ఆదాయాలు ఇప్పుడు జగన్ విధ్వంస పాలన వల్ల పూర్తిగా మారిపోయాయి.

- మిగతా 6 లో..



## ఏపీ గవర్నర్‌ను కలిసిన వీసీ

### ఆచార్య కె.పద్మరాజు

రాజానగరం మే 27 ( ప్రభాత వార్త) :

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య కె.పద్మరాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను మర్యాదపూర్వకంగా కలిసి గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు పుష్పగుచ్చం అందించి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తానని, విశ్వవిద్యాలయ అభివృద్ధి ప్రణాళికను గవర్నర్ కు వివరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీసీ ఆచార్య కె.పద్మరాజుకు గవర్నర్ అబ్దుల్ నజీర్ శుభాకాంక్షలను తెలియజేసారు.

## పవన్ మాటలతో జగన్‌కి నిద్ర పట్టడం లేదు

### మంత్రి సోమిరెడ్డి వ్యాఖ్యలు

**రాజమండ్రి బ్యూరో మే 27 (ప్రభాతవార్త):** వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వనన్న పవన్‌కల్యాణ్ కామెంట్లతో జగన్‌కు నిద్ర పట్టడం లేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మహానాడుకు ఘఘహాజరైన అయన మీడియా పాయింట్ దగ్గర మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పవన్‌కల్యాణ్ మంచి మనసుతో చెప్పారని అభినందించారు. ఏపీని హింసావాది చేతుల్లో నుంచి కాపాడుకోవాలని ప్రజలు భావిస్తున్నారని ఆయన అన్నారు. వైఎస్ వివేకా హత్య కేసు సీఎం జగన్ చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చిందన్నారు.

- తరువాయి 6లో..





## జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలి

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్ రెడ్డి

**ఆత్రేయపురం, మే 27, ప్రభాతవార్త :** జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం ఆయన వాడపల్లి వెంకన్న ను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన చైర్మన్, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. సంక్షేమ పథకాల అమల్లో

⏭ తరువాయి 6లో..

## జూన్ 1నుండి ఖరీఫ్ పంటకు సాగునీరు

### • మంత్రులు విశ్వరూప్, వేణు.

**అమలాపురం కలెక్టరేట్, మే 27, ప్రభాతవార్త** : జూన్ 1కి ఖరీఫ్ పంటకు సాగునీరు అందించే విధంగా ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ నిర్ణయించినట్లు రాష్ట్ర మంత్రులు పినిపే విశ్వరూప్ , చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ లు తెలిపారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ చైర్ పర్సన్, కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ జూన్ ఒకటో తేదీన ధవలేశ్వరం బ్యారేజ్ నుండి సాగునీరు విడుదల చేస్తారని, దిగువ ప్రాంతాలకు నీరు సకాలంలో చేరే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కాలువల్లో ఉన్న తూటి కాడ, గుర్రపు డెక్క తొలగింపు పనులను నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న కాంట్రాక్టర్ల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రులు ఆదేశించారు. 5 లక్షల లోపు పనులను నామినేషన్ పద్ధతిలో కలెక్టర్ అనుమతితో

- తరువాయి 6లో..





మిల్క్ బాయాలార్లకి వేతనాలు పెంపుకు చర్యలు
ఎమ్మెల్యే గొల్లపల్లి

6 లో..

## పవన్ మాటలతో జగన్ కి నిద్ర పట్టడం లేదు

అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి సీబీఐకు ఏం అడ్డం వచ్చిందని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సీబీఐ లాంటి అతి పెద్ద నేర పరిశోధన సంస్థ అవినాష్ రెడ్డి చుట్టూ తిరుగుతోందని వెల్లడించారు. రాజమండ్రిలో మహానాడు జరుగుతుంటే, ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ వైసీపీ జెండాలు కడతారా..? వైసీపీ దుర్మార్గంగా వ్యవహరిస్తోందని సోమిరెడ్డి మండిపడ్డారు. ఆదివారం సభలో చంద్రబాబు ఎన్నికల సందేశం ఇవ్వబోతున్నారని సోమిరెడ్డి వెల్లడించారు.

**వైఎస్ సమాధి దగ్గర జగన్ క్షమాపణ చెప్పాలి :** వైఎస్ వివేకానందరెడ్డి ని ఎవరు హత్య చేశారో సీబీఐ చెప్పిందని, చిన్నాన్న ను చంపిన వారిని దుర్మార్గుడనక ఏమంటారని టీడీపీ సీనియర్ నేత బండారు సత్యనారాయణ ప్రశ్నించారు. వివేకా హత్య విషయంలో వైఎస్ సమాధి దగ్గర జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతను, ఉద్యోగులను జగన్ మ్యానిపెస్టో మోసం చేసిందన్నారు. మంత్రి జోగి రమేష్‌కు సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. జగనన్న కాలనీ పైడివాడలో పౌండేషన్ కూలిపోయిన దానిపై జోగి రమేష్ చర్చకు వస్తారా? అని సవాల్ విసిరారు.

## జూన్ 1నుండి ఖరీఫ్ పంటకు సాగునీరు

### మంత్రులు విశ్వరూప్, వేణు

మండల స్థాయి కమిటీలు చేసే విధంగా నిర్ణయించారు. రైతుల్లో నమ్మకం కలిగించే విధంగా ఇరిగేషన్ ఇంజనీర్లు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. లస్కర్లకు ఈ నెలాఖరు నాటికి జీతాలు చెల్లించాలన్నారు. జిల్లాలో నూతనంగా ప్రవేశపెడుతున్న కౌలుదారులకు అగ్రికల్చర్ ప్రొఫెషనల్ గా గుర్తించి వారికి వ్యక్తిగత రుణాలు మంజూరు విషయంలో డ్వాక్రా మహిళా గ్రూపులకు ఏ విధంగా చెల్లిస్తున్నారో ఆ విధంగా పరిగణిస్తే మంచి ఫలితాలు ఉంటాయని మంత్రులు కలెక్టర్ కు సూచించారు. గత సంవత్సరంలో సాగునీరు సకాలంలో అందించడం ద్వారా ఆశాజనకమైన ఫలితాలు వచ్చాయన్నారు. ఈ సంవత్సరం సకాలంలో సాగునీరు అందించడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని మంత్రి తెలిపారు. కలెక్టర్ శుక్లా ను అభినందించిన మంత్రులు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు.కోనసీమ జిల్లాలో ప్రకృతి విపత్తుల సమయములో కలెక్టర్ హిమాన్షు శుక్లా తీసుకుంటున్న నిర్ణయాల పట్ల మంత్రులతో పాటు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొవ్వూరి త్రినాధ్ రెడ్డి, జిన్నూరి రామారావులు ప్రశంసించారు. ఇటీవల భారీ వర్షాలకు ఆరుబోసిన ధాన్యంతో పాటు వరి చేలలో ఉన్న ధాన్యాన్ని మోటార్లతో తోడే విధంగా ఉపాధి హామీ కూలీలను వినియోగించి రైతులను ఆదుకోవడంలో కలెక్టర్ చూపిన చొరవను అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, మండలి సభ్యులు బొమ్మ ఇజ్రాయిల్, శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ , కొండేటి చిట్టిబాబు, జాయింట్ కలెక్టర్ హెచ్ఎం ధ్యానచంద్ర, ఇరిగేషన్ సూపర్నెట్ ఇంజనీర్ జి. శ్రీనివాసరావు, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, రెవిన్యూ డివిజనల్ అధికారులు ఎన్ వి ఎస్ బి వసంతరాయుడు, సింధు సుబ్రహ్మణ్యం, ముక్కంటి లత, ఇరిగేషన్, వ్యవసాయ ,రెవెన్యూ సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అత్యవసర చికిత్సపై అవగాహన కల్గి ఉండాలి

### - అపోలో జిఎంఐవి రమణ - ప్రపంచ ఎమర్జెన్సీ మెడిసిన్ డే సందర్భంగా అవగాహన సదస్సు





**కాకినాడ సిటీ,మే27,(ప్రభాతవార్త) :** మనషులకు సంభవించే ప్రమాదాలు,అత్యవసర ఆరోగ్య ఇబ్బందులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలనీ కాకినాడ అపోలో యూనిట్ జిఎం ఐ వి రమణ పేర్కొన్నారు. ప్రపంచ అత్యవసర మెడిసిన్ డే సందర్భంగా శనివారం హాస్పటల్ నందు వివిధ అత్యవసర వైద్య సేవలగూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు సంబవించినప్పుడు లేక ఆరోగ్య పరిస్థితి అనేక రకాలుగా క్షీణించినప్పుడు రోగికి చేయవలసిన ప్రాదిమిక చికిత్సలు,సంబవించిన రోగాన్ని బట్టి హాస్పటల్లో చేర్చటంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలనీ అన్నారు..ప్రపంచ అత్యవసర మెడికల్ డే సందర్భంగా ఈ సంవత్సరం మీ భద్రత,మాకర్తవ్యం అనే స్లోగాన్ తో ఈ సంవత్సరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.కాకినాడ అపోలో హాస్పటల్ నందు వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు,అత్యవసర విభాగంతో పాటు అనేక రకాల టెస్టుకు సంభందించిన ల్యాబ్ లాంటి సౌకర్యాలు ఉన్నాయనీ,అత్యవసరమైన గుండె,బ్రెయిన్,లాంటి వైద్య అవసరాలు కల్గినప్పుడు అన్ని సదుపాయాలు తమ హాస్పటల్ నందు ఉన్నాయనీ తెలిపారు.కార్యక్రమంలో గుండె వైధ్య నిపుణులు ఎంఆర్ఎన్ డాక్టర్ మహేష్ ,మాట్లాడుతూ గుండెకు సంబంధించిన ఇబ్బంది కల్గినప్పుడు వెంటనే హాస్పటల్ చేరాలనీ,చాలా తక్కువ సమయంలో వారిని హాస్పటల్ కు చేర్చటం వలన ప్రాణాపాయం నుండి వారిని కాపడవచ్చునని అన్నారు.న్యూరో వైద్య నిపుణులున్యూరో పిజియషన్ డాక్టర్ గాంధి కాంద్రేగుల మాట్లాడుతూ బ్రెయిన్ కు సంబంధించిన ఇబ్బందులు ఉంటే వారు తక్షణమే హాస్పటల్ కు చేరటం వలన వారిని రంక్షించవచ్చునని,అన్ని సధుపాయాలు ఉన్న హాస్పటల్ వస్తే వారికి అత్యవసర వైధ్య సేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రమాద స్థలంలో గాయపడిన వారిని ఏ విధంగా హాస్పటల్ కు చేర్చాలో ఎమర్జెన్సీ పిజీషియన్ డాక్టర్ ఎం.భువనాంజిలి ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించి చూపించారు.ప్రమాదాలు జరిగినప్పుడు క్షత గాత్రులను ఒక పద్ధతి ప్రకారం హాస్పటల్ కు చేర్చాలనీ అదే విధంగా పాము కాటుకు గురైయ్యినప్పుడు బాధితుడికి చేయవలసిన ప్రాధిమిక వైద్యం ,చిన్న పిల్లలకు గొంతు,శ్వాస నాళాల్లో ఎమైనా ఇరుక్కుని ఇబ్బంది పడుతున్నప్పు చేయవలసిన సపర్యలు గురించి వివరించారు.అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు చేయవలసిన తక్షణ చర్యలు క్షతగాత్రులకు చేయవలసిన ప్రాధిమిక వైద్యం గురించి వివరించారు..ఈ కార్యక్రమంలో అపోలో డాక్టర్ల బృదం,ఇతర విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా పంచాయతీ సమావేశం

### టిడిపి కౌన్సిలర్ల పోడియం ఎదుట నిరసన



**ముమ్మిడివరం మే 27 ప్రభాతవార్త :** అధికారం చేపట్టి రెండు సంవత్సరాల మూడు నెలలైనా ఇంతవరకు వార్డుల్లో అధ్వానంగా ఉన్న రోడ్లకు కనీసం గ్రావెల్ వేయలేకపోయాం తాము కౌన్సిలర్లుగా ఉండి ప్రయోజనం ఏమిటి అని టిడిపి ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ ఆధ్వర్యంలో టిడిపి కౌన్సిలర్లు చైర్మన్ పోడియం ఎదుట బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. దీంతో చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ కోట్లాది రూపాయలతో సంక్షేమం చేసాం అని వారికి తనదైన శైలిలో నచ్చజెప్పి ప్రయత్నం చేశారు దీంతో వారి ఇరువురి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ముమ్మిడివరం నగర పంచాయతీ సమావేశం చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన శనివారం వాడి వేడిగా జరిగింది. గత కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసిన నాలుగు లక్షల నిధులతో గ్రావెల్ పనులు ఇప్పటికీ చేపట్టలేదు అని బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు . నగర పంచాయతీ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసాం గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు మీరు కూడా వస్తే ఆ అనుభూతి తెలుస్తుందని చైర్మన్ పేర్కొనగా కేవలం సంక్షేమ ఒకటే సరిపోదు అభివృద్ధి కూడా కావాలి కదా అందుకే తాము నేలపై కూర్చున్నామని బాలకృష్ణ బదులిచ్చారు. అధికార పార్టీ కౌన్సిలర్లు బొంతు సత్య శ్రీనివాస్ సరిపెల్ల రామకృష్ణంరాజులు వారికి సర్ది చెప్పేందుకు ప్రయత్నం చేయగా వారు పట్టించుకోలేదు దీంతో ఐదవ వార్డ్ లో జరిగిన అభివృద్ధిని వివరించి సమావేశం నిర్వహించారు. టిడిపి హయాంలో లంక సాయిబాబా అనే వ్యక్తికి గృహ నిర్మాణం మంజూరు చేయగా నిర్మించు ఉన్నాడు అదే పట్టాపై అతని కోడలు రత్నకుమారి పొజిషన్ సర్టిఫికెట్ తీసుకువచ్చి గృహ నిర్మాణానికి ప్రయత్నం చేస్తుందని వారికి పొజిషన్ సర్టిఫికెట్ ఎలా ఇస్తారని బాలకృష్ణ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై తక్షణం విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ కే మన్యం ను చైర్మన్ ఆదేశించారు. సమావేశంలో వివిధ పద్దులను ఆమోదించారు. ఈ సమావేశంలో కమిషనర్ జి లోవరాజు, వైస్ చైర్మన్ రెడ్డి హేమ సుందరి కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అమలాపురం కలెక్టరేట్, మే 27, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో ఇద్దరు వాలంటీర్లు మృతి చెందడంతో వారి కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతులమీదుగా పంపిణీ చేసిన పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి గ్రామ పంచాయతీ కి చెందిన వాలంటీర్ జనిపెల్ల దుర్గా ప్రసాద్, అంబాజీపేట మండలం, ఇసుకపూడి గ్రామ వాలంటీర్ కత్తుల శ్రీ కృష్ణ లు మరణించిగా వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పి.గన్నవరం శాసన సభ్యులు కొండేటి చిట్టిబాబు ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఒక్కక్కరి కుటుంబానికి 2 లక్షల చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరు చేయించారు. ఈ చెక్కులను శనివారం స్థానిక కలెక్టరేట్ ఎమ్మెల్యే చిట్టిబాబు కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా జనిపేల్ల దుర్గాప్రసాద్ భార్య జనిపేల్ల శ్రావణ సంధ్య , కత్తుల శ్రీకృష్ణ భార్య, కత్తుల సంధ్య కి అందజేశారు. ఈ సందర్భంగా వీరిద్దరికీ ఔట్సోర్సింగ్ లో ఉద్యోగాలు ఇప్పించాలని పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాని కోరగా, ఔట్సోర్సింగ్ లో ఉద్యోగం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ శుక్లా హామీ ఇచ్చారు.

# అగ్రవర్ణ పేదల సంక్షేమంపై తీర్మానం







### మొదటి పేజీ తరువాయి

ఎపి కంటే తెలంగాణలో దాదాపు 40 శాతం ఆదాయం అధికంగా వస్తోంది. అక్కడ నాడు చేసిన అభివృద్ధి వల్ల ఆదాయాలు. అమరావతి సహా ప్రాజెక్టులు అన్నీ పూర్తి అయ్యి ఉంటే....నేడు రాష్ట్రం కళకళలాడేది. 2019లో జీఎస్టి వసూళ్లు ఎపిలో రూ.24957 కోట్లు ఉండగా....తెలంగాణలో రూ.18779 కోట్లు మాత్రమే ఉండేవి. అంటే ఎపిలో తెలంగాణ కంటే దాదాపు రూ.6 వేల కోట్లు అదనంగా ఆదాయం వచ్చేదనిఅయితే 2022-23లో ఎపి జీఎస్టి వసూళ్లు రూ.38840 కోట్లు ఉండగా...తెలంగాణ వసూళ్లు రూ.41888 కోట్లకు చేరుకున్నాయి. ఎపిలో ఎటువంటి కార్యకలాపాలు జరగకపోవడం ఎపిలో జిఎస్ టి తగ్గిపోయిం దన్నారు. 2018-19 లో ఎపిలో రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం రూ. 5427 కోట్లు కాగా తెలంగాణలో రూ. 5344 కోట్లు ఉందని, 2022 -23లో ఎపి లో రిజిస్ట్రేషన్ ఆదాయం రూ.8022 కోట్లు ఉండగా...తెలంగాణలో 14,228 కోట్లు గా ఉంది.2018-19లో సేల్స్ టాక్స్ లో ఎపి ఆదాయం రూ. 21914 కోట్లు ఉండగా, తెలంగాణ ఆదాయం రూ.20290 కోట్లు. 2022-23 ఎపిలో సేల్స్ టాక్స్ ఆదాయం రూ.18,004 కోట్లకు ఉండగా....తెలంగాణ సేల్స్ టాక్స్ ఆదాయం రూ. 29604 కోట్ల కు చేరింది.అంటే 2019లో ఉన్న ఎపిలో ఉన్న సేల్స్ టాక్స్ ఆదాయం కంటే 2023లో ఎపిలో సేల్స్ టాక్స్ ఆదాయం రూ. 4 వేల కోట్లు తగ్గింది. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో సేల్స్ టాక్స్ ఆదాయం దాదాపు రూ. 10 వేల కోట్లు పెరిగిందని తెలిపారు. జగన్ రివర్స్ పాలన వల్ల ఇక్కడ వచ్చిన ఫలితాలు ఇవి రాష్ట్రంలో మాదిగలు, దూదేకుల వర్గం లో ప్రత్యేక డిమాండ్లు ఉన్నాయి.జనాభా దామాషా లెక్కన అన్ని వర్గాలకు న్యాయం చేస్తాము అని మహానాడు నుంచి హామీ ఇస్తున్నానని చంద్రబాబు తెలిపారు.













## జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలి

సీఎం జగన్ రాష్ట్ర ప్రజల మన్ననలను పొందారన్నారు. మళ్లీ ఆయనే సీఎంగా చూడాలని కోరుతూ కుటుంబ సభ్యులతో కలిసి స్వామిని దర్శించుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు సీఎం జగన్ ప్రతి నియోజకవర్గంలో స్కిల్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆయన వెంట ప్రభుత్వ సలహాదారు భార్య మిలీనియం, సాఫ్ట్వేర్ సొల్యూషన్ డైరెక్టర్ నల్లమిల్లి శ్రీవిద్య, కుమార్తె కాజలి, దేవస్థాన చైర్మన్, సూపరింటెండెంట్, ప్రధాన అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## మిల్క్ బాయాలార్ల కి వేతనాలు పెంపుకు చర్యలు ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం మే 27,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం పుదుచ్చేరి వ్యాప్తంగా విద్యశాఖలో 21 యేళ్లు గా పనిచేస్తున్న మిల్క్ బాయిలర్ల ఉద్యోగుల వేతనాన్ని 10,000 నుండి 18,000 కు పెంచాలని కోరుతూ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ డిమాండ్ చేశారు. పుదుచ్చేరి మిల్క్ బాయిలర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కలసి యానం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ విద్యా శాఖ మంత్రి నమశ్శివాయం కి వినతి పత్రం సమర్పించారు. వెంటనే విద్యాశాఖ మంత్రి ఆ శాఖ అధికారులను సంప్రదించి వెంటనే జీతాలు పెంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే 12 నెలల జీతం కూడా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్య శాఖ మంత్రి నమశ్శివాయ%శీ% కి యానాం ప్రజలు తరుపున ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మండల సమావేశం నుండి వెనుతిరిగిన జడ్పీటిసి

• శాఖల ప్రగతి పేపర్ మీద ఎందుకు ఇవ్వరు? • మండల అధికారులను ప్రశ్నించిన ఎంపీపీ



**రౌతులపూడి,మే 27( ప్రభాతవార్త ) :** రౌతులపూడి మండల సమావేశం ను ఎంపీపీ గంటి మళ్ల రాజ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం ఎంపీడీవో ఎం గోవిందు నిర్వహించారు. ఈ సమావేశం 11 గంటలకు ప్రారంభం కాగా 11 20 నిమిషములకు జడ్పీటిసి గొల్లు చిన్న దివాణం విచ్చేశారు. ఆయనకు ప్రత్యేక కేటాయింపు లేకపోవడంతో ఎంపీపీ, ఎండిఓ ను ప్రశ్నించి సమావేశం నుండి వెనుతిరి గారు. జడ్పీటిసి కి ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. కుర్చీ ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ కూర్చోవాలని ఎంపీపీ సూచించారు. ఎండిఓ ని ప్రశ్నించిన ఎంపీపీ సూచనమేరకు కుర్చీలు కేటాయించామన్నారు. మండల ఎంపీటీసీలు 16 మందికి ఎంపీపీ తో కలిపి ఏడుగురు మాత్రమే హాజరయ్యారు. ప్రతి మండల సమావేశానికి ఆయా శాఖల ప్రగతిని రెండు సెట్లు ముందుగా మండల కార్యాలయానికి ఇవ్వాలని అధికారులకు సూచించిన ఎందుకు ఇవ్వలేదని అధికారులను ఎంపీపీ రాజ్యలక్ష్మి ప్రశ్నించారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ తప్ప మిగిలిన శాకా అధికారులు స్పందించక పావడానికి కారణం ఏమిటని ఆమె అన్నారు. కాగితం మీద ఇవ్వకపోతే మీ శాఖల పథకాలు ప్రజా ప్రతినిధులకు ఏమి తెలుస్తుంది. ఏం మాట్లాడతామని ఆమె వాపోయారు. వచ్చే సమావేశానికి నోట్స్ ఇవ్వకపోతే సమావేశంలో తీర్మానించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎండిఓ గోవింద్ పేర్కొన్నారు. సునీత విద్యాశాఖ పై సమీక్ష ప్రారంభించారు. దీనిపై ఎంఈఓ ఎస్వి నాయుడు మాట్లాడుతూ ఉండగా పదవ తరగతి ఫలితాలను ఎంపీపీ కి ఎందుకు తెలియజేయలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఈఓ గా మీకు బాధ్యత లేదా అన్నారు. జూన్ 12 నుండి పాఠశాలలు ప్రారంభించే నాటికి జెవీకే కిట్లు పూర్తిస్థాయిలో పంపిణీ చేయడానికి అధికారులు ఏర్పాటు చేశారని ఎంఈఓతెలిపారు. ఈ నెల 30న వైఎస్ఆర్ రైతు భరోసా సీఎం జగన్ మోహన్ రెడ్డి విడుదల చేస్తున్నారని ఏవో ఈశ్వర రావు తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కు వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొంది ప్రభుత్వ రాయితీలు పొందాలన్నారు. ప్రతి మండలానికి రెండు పీహెచ్సీలు ఏర్పాటు జరుగుతుందని శంఖవరం వైద్యాధికారి సాయికుమార్ పేర్కొన్నారు. మండలంలోని తొమ్మిది గ్రామ సచివాలయం కు ములగపూడి కేంద్రంగా త్వరలో పీహెచ్సీ ప్రారంభం జరుగుతుందన్నారు . ఎనిమిది గ్రామ సచివాలయాలకు శృంగవరం కేంద్రమును ఏర్పాటు చేస్తున్నారన్నారు. మండలంలో లో వోల్టేజ్ సమస్యను అధికమించడానికి చర్యలు చేపడుతున్నామని ఎలక్ట్రికల్ ఏఈ వెంకటరమణ తెలిపారు. మండలంలో 13 గ్రామ సచివాలయంలో జగనన్న పాలవెల్లువ త్వరలో ప్రారంభం జరుగుతుందని పశు వైద్యాధికారి పేర్కొన్నారు. మహిళా పాడి రైతుల సహకార సంఘాలను ఏర్పాటు చేసి పాల సేకరణ జరుగుతుందన్నారు. అదేవిధంగా పశు బీమా పథకం అమల్లోకి వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## పాక అంటుకుని పశువులకు గాయాలు



**చాగల్లు,మే27,ప్రభాత వార్త :** తూర్పుగోదావరి జిల్లా,చాగల్లు మండలం గౌరిపల్లి గ్రామంలో శనివారం తెల్లవారు జామున సుమారుగా మూడు గంటల సమయంలో పాడి రైతు గుంటి.నాగేశ్వరరావు యొక్క పశువుల పాక అగ్ని ప్రమాదమునకు గురి అయినది.ఈ ప్రమాదంలో పశువులపాక పూర్తిగా దగ్ధమయినది.పాకలో ఉన్న ఒక గేదె,ఆవు మంటల్లో గాయపడ్డాయి. చాగల్లు పశు వైద్యాధికారి డా.యు.ముఖేష్, మల్లవరం పశువైద్యఅసిస్టెంట్ గౌతమ్ కుమర్ వాటికి చికిత్స చేస్తున్నట్లు తెలిపారు.. రైతు మాట్లాడుతూ ఈ పాడి మా కుటుంబానికి ఆధారమని అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఇలా జరుగుతుందని ఊహించలేదని తన ఆవేదన వ్యక్తం చేశారు.

## పార్టీని బలోపేతం చేయాలి



**ముమ్మిడివరం మే 27 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియ చేసి పార్టీని బలోపేతం చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. ముమ్మడివరంలో కొయ్యల దుర్గారావు, కొత్తలంకలో మూర్తి రాజు అధ్యక్షతన బిజెపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశాల్లో అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ అయ్యాజీ వేమ జిల్లా ఉపాధ్యక్షులు గ్రంధి నానాజీ తట్టవర్తి నాగరాజరావు సత్యనారాయణ రాజు గొల్లకోటి వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడారు. నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలనపై ఈ నెల 30 నుండి జూన్ 30 వరకు గ్రామాల్లో కరపత్రాలు ద్వారా అందించిన సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రతి ఒక్క ఓటర్ ను కలిసి అభివృద్ధి సంక్షేమాన్ని వివరించి పార్టీలో బలోపేతం చేయాలన్నారు. గ్రామాల్లో బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు నియమించి పార్టీ బలోపేతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ వర్మ దంతులూరి సాయిబాబురాజు బసవ శ్రీ హరిబాబు పి శాంతకుమారి మట్ట సూరిబాబు కొడమర్తి వెంకటరత్న శర్మ లతోపాటు పలువురు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష



**ముమ్మిడివరం మే 27 ప్రభాతవార్త :** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ముమ్మిడివరం తాలూకా యూనిట్ ప్రభుత్వ ఉద్యోగులు శనివారం ముమ్మిడివరంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. తాలూకా పరిధిలోని ముమ్మిడివరం ఐపోలవరం కాట్రేనికోన మండలాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులంతా స్థానిక సమీక్షాంధ్ర ఉద్యమ శిబిరంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, 1993 నవంబర్ 25 తేదీ ముందు నియమితులైన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, తదితర డిమాండ్లను తక్షణం చెల్లించాలని వారు కోరారు. శిబిరాన్ని విశ్రాంత టీచర్స్ నాయకులు సత్యనారాయణ రాజు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పప్పు సుబ్బారాయుడు ఎన్ ఆదిలక్ష్మి సుదా సూర్యనారాయణ ఏ శరభ రాజు నెల్లి మధుబాబు రాయి రాంబాబు ఎం దుర్గాప్రసాద్ ఎం విజయ గౌరీ సిహెచ్ ప్రభాకర్ లతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఎమర్జెన్సీ మెడిసిన్ డే

• మెడికవర్ హాస్పిటల్ భారీ ర్యాలీ

• ముఖ్యఅతిథిగా పాల్గొన్న ట్రాఫిక్ డిఎస్పి మురళీ కృష్ణారెడ్డి



**కాకినాడ రూరల్,మే27(ప్రభాతవార్త):** వరల్డ్ ఎమర్జెన్సీ మెడిసిన్ డే సందర్భంగా కాకినాడ భానుగుడి జంక్షన్ వద్ద మెడికవర్ హాస్పిటల్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ డిఎస్పి పడాల మురళీ కృష్ణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణారెడ్డి, హాస్పిటల్ హెడ్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. భద్రత అనేది ప్రతి వ్యక్తితో మొదలయ్యే సమిష్టి బాధ్యత ఇటీవల కాలంలో రోడ్డు మీద ప్రయాణం చేస్తూ, ఉల్లాసంగా డాన్స్ చేస్తూ చనిపోవడం గమనించడం జరుగుతుంది. ఆటువంటి అత్యవసర సమయంలో ఏ విధంగా స్పందించాలో మన తోటి వారి ప్రాణాలను అత్యవసర ప్రథమ చికిత్స సి పి ఆర్ వంటి నేర్చుకుని వాటిపై ఇతరులకు అవగాహన కల్పించాలని కోరారు.డాక్టర్ జయప్రకాష్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో మనిషి ప్రా ణాలు కాపాడడానికి గోల్డెన్ హవర్ లో ప్రతి సెకండ్ గ మనించబడుతుందని అన్నారు. ఆకస్మిక గుండె పోటు,, బ్రెయిన్ స్ట్రోక్, సెప్సిస్ పాలిట్రామా అనేది ఎవరికైనా మొదటి గంటలో జరిగే చికిత్స ఎంతో ముఖ్యమైనది అని ఆ సమయంలో పేషెంట్ ను దగ్గరలో ఉన్న హాస్పిటలకు తీసుకుని వెళ్తే బ్రతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు కే. అరుణ్ కుమార్ ఆర్ .లలిత కుమారి, మార్కెటింగ్ హెడ్ విజయ సారథి ,నర్సింగ్ హెడ్ వరలక్ష్మి, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## 4 కోట్లతోబుచ్చింపేట గ్రామ అభివృద్ధి వైసిపి తోనే



**కోరుకొండ మే 27 (ప్రభాతవార్త) :** కోరుకొండ మండలం బుచ్చింపేట గ్రామాన్ని నాలుగు కోట్ల రూపాయలతో అభివృద్ధి పరచడం జరిగిందని రాజనగరం నియోజవర్గ శాసనసభ్యులుజక్కంపూడి రాజాపేర్కొన్నారు.శనివారం కోరుకొండమండలంబుచ్చింపేటగ్రామంలోగడపగడపకు మనప్రభుత్వంకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్ల కాలంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించడంతో పాటు వారుపొందిన లబ్ధి తాలూకా వివరాలను ముద్రించిన కరపత్రాలను ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్ల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజానగరం నియోజకవర్గంలో గత ప్రభుత్వంతో పోల్చుకుంటే 50 రెట్లు కంటే ఎక్కువ అభివృద్ధి జరిగిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో బుచ్చింపేట గ్రామ సర్పంచ్ గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గొల్లబాబు ఎన్నికైతే గ్రామ అభివృద్ధికి ఎటువంటి సహకారం అందించలేదన్నారు. వైసిపి హయాంలోగ్రామ సచివాలయాలు,వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్లు,రైతు భరోసా కేంద్రాలు నిర్మించడం జరిగిందన్నారు.నాడు నేడు కార్యక్రమంలో భాగంగా 18 లక్షల రూపాయలతో గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలను అభివృద్ధి చేసామన్నారు.గ్రామంలో ఒకకోటి22లక్షలరూపాయలతో పూర్తిస్థాయిలో సిసి రోడ్లు నిర్మించామన్నారు. గ్రామంలో చాలా చోట్ల చేసి డ్రైన్లు నిర్మాణం చేపట్టామని అవసరమైన చోట సీసీ డ్రైన్ల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామంలో 56 లక్షల రూపాయలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగిందని,తద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలోఇల్లునిరుపేదలకు 70 మందికి ఇళ్ల పట్టాలు అందించడం జరిగిందని, అర్హత కలిగిన వారందరికీ ఇళ్ల పట్టాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడబాలసీతారామకృష్ణ( గొల్ల బాబు) సర్పంచ్ తాడిపల్లి జ్యోతి,ఎంపీటీసీ తాడిపల్లి మేరీ,అనపర్తి ఏడుకొండలు మురళి చంద్రమోహన్ పాల్గొన్నారు.


# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ మాధవి లత

**రాజానగరం మే 27 (ప్రభాత వార్త) :** తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవి లత శనివారం పాలచర్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆరోగ్య కేంద్రం యొక్క స్థితిగతులతో పాటు సిబ్బంది వివరాలు వారి యొక్క విధి నిర్వహణ పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు సిబ్బంది యొక్క హాజరు రిజిష్టర్ ను,రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు.విధుల్లో ఉన్న సిబ్బందిపై ఆరా తీశారు. వైద్యాధికారిని ఆసుపత్రికి వచ్చు రోగుల గురించి ఔట్ పేషెంట్స్,ఇన్ పేషెంట్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.అదే కాకుండా ఫార్మసీలో అత్యవసర మందులు పాముకాటు,కుక్కకాటు మందులు మెయింటినెన్స్ చేయాలని ఏదైనా అవసరమైతే డ్రగ్ స్టోర్ నుండి రప్పించుకోవాలని ప్రజలకు ఎల్లప్పుడూ వైద్యం అందుబాటులో ఉండాలని మెరుగైన సేవలు ప్రజలకు అందించాలని ఆదేశించారు. ల్యాబ్ కి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు ల్యాబ్లో నిర్వహించాలని తెలియజేశారు.కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు పరీక్షలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిబ్బంది తో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తెలియపరచమన్నారు. ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని కాబట్టి జవాబు దారి తనంతో పని చేయాలని సూచించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్. బెనడిక్ట్,హెల్త్ సూపర్ వైజర్ ఎన్.వి.వి రమణ,స్టాఫ్ నర్సులు,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన బీజేపీ ని బలోపేతం చేయాలి: పవన్



**అమలాపురం,మే27,ప్రభాతవార్త :** ంఉప్పలగుప్తం మండల బీజేపీ సమావేశం మండల అధ్యక్షుడు ఆకుల జోగయ్యానాయుడు అధ్యక్షతన శనివారం భీమనపల్లి రామాలయం వద్ద జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, నియోజకవర్గ కన్వీనర్ అయ్యాల భాస్కరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ మండలం లో త్వరితగతిన పెండింగ్ లో ఉన్న బూత్ కమీటీ లు,శక్తికేంద్రాలు పూర్తి చేసి బీజేపీ ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ లో సభ్యత్వం తీసుకోవడానికి ఉత్సాహం చూపుతున్నారు అంటే దానికి కారణం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేస్తున్న సుపరిపాలననే కారణం అని పవన్ అన్నారు. ప్రధాని గా నరేంద్ర మోడీ 9 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 30 నుండి వచ్చే నెల 30 వరకు బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతి గ్రామం లోని ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరును కలిసి అందజేయాలని ఆయన అన్నారు.2024 లో బీజేపీ విజయానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కోకోనట్ సెల్ కన్వీనర్ గనిశెట్టి అరవింద్, మండల ప్రధాన కార్యదర్శి జంపన సూరపురాజు, ఎస్సీ జిల్లా ఉపాధ్యక్షులు దాకే వెంకటరావు,మండల ఉపాధ్యక్షులు వరదా రాము, కంకటాల నవీన్, భూలోకం తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ



**మామిడికుదురు.మే27 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మామిడికుదురు బస్ స్టాండ్ సెంటర్లో నూతనంగా నిర్మించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ నిలువెత్తు విగ్రహాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ శనివారం ప్రారంభించారు.తొలుత పాశర్లపూడి బ్రిడ్జి వద్ద నుండి మామిడికుదురు సెంటర్ వరకు స్థానిక నాయకులు కృష్ణ మాదిగను బాణాసంచా కాల్పులతో,తీన్మార్ వాయిద్యాలతో సుందరంగా అలంకరించిన జీపులో ఊరేగింపు గా తీసుకుని వచ్చారు.అనంతరం నూటుకుర్తి సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో మంద గాంధీ, విగ్రహ దాత గొల్లపల్లి సూర్యారావు, ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, నేదునూరి రాజేష్, అడబాల తాతకాపు,చాట్ల సత్యనారాయణ, కాప దుర్గాప్రసాద్,చుట్టుగుల్ల కిషోర్, నెల్లి దుర్గాప్రసాద్ తో పాటు అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నన్నారి షర్బత్తును పంపిణీ ప్రారంభించిన కమీషనర్ నాయుడు



**అమలాపురం, మే27,ప్రభాతవార్త :** దక్షిణేశ్వర శ్రీ కాలభైరవ శక్తి స్థల్ నందు,అక్షయపాత్ర చలివేంద్రంలో తమిళనాడుకు చెందిన మద్రాస్ సాంబార్ మసాలా 777 కంపెనీ వారు నన్నారి షర్బత్తును పంపిణీ చేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రాన్ని శుక్రవారం అమలాపురం మున్సిపల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు ప్రారంభించారు.వేలాది రూపాయలు విలువైన షర్బత్తును చలివేంద్రంలో మూడురోజులు పాటు ఉచితంగా అందిస్తారు. మందు గా గోశాల నిర్వాహకులు, పోతురాజు రామక్రష్టారావు తో కలిసి గౌతమ మహర్షి విగ్రహానికి కమీషనర్ అయ్యప్ప నాయుడు పూలమాలలు వేసి, పూవ్వులు సమర్పించారు.సహజ సిద్ధమైన 'నన్నారి షర్బత్' సేవించడం ఆరోగ్యానికి దివ్యౌషధమని, కృత్రిమ శీతల పానీయాలకు ప్రత్యామ్నాయమని నాయుడు అన్నారు.భారతీయ సర్పపరిల్లా ఆయుర్వేద మూలికగా ప్రసిద్ధి చెందిన, బహుళార్ధ ప్రయోజనాలు కలిగిన నన్నారి పానీయం అన్ని కాలాలలో వినియోగిస్తే వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించి, రక్తశుద్ధి,రక్తహీనత, కామెర్లు, దగ్గు,జ్వరం, ఊపిరితిత్తుల వ్యాధులను నివారించటమే కాదు, చర్మసౌందర్యం పెంపొందించి శరీరాన్ని కాంతివంతంగా చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.మంట,నొప్పుల బారినుండి ఉపశమనం లభిస్తుందని శరీరంలో రక్త ప్రసరణను మెరుగు పరచడంలోను, రక్తపోటును నియంత్రిచడంలో అద్భుతంగా పనిచేస్తుందని వివరించారు. కాలిపోతున్న వేడిని కూడా సులభంగా చల్లబరుస్తుందన్నారు. ఇందులో అక్షయపాత్ర సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటరీ వ్యవస్థ తో ప్రజలు ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు



**ప్రత్తిపాడు మే 27 ప్రభాతవార్త:** గ్రామ వాలంటరీ వ్యవస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గొప్ప ఆలోచనతో సరికొత్త రీతిలో ఏర్పాటు చేయడం అద్భుతమని ప్రతిపాడు మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జి రామిశెట్టి చినబాబు పేర్కొన్నారు. వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు అద్వితీయమని గ్రామ వాలంటీర్లు అందరిని కూర్చోబెట్టి వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించి సేవ మిత్ర పురస్కారాలను అందజేశారు. శనివారం ఒమ్మంగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాలంటీర్లను సన్మానించారు. స్థానిక శాసనసభ్యులు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పిలుపుమేరకు కార్యక్రమం నిర్వహించినట్లు రామిశెట్టి చినబాబు తెలిపారు. కార్యక్రమంలో రామి శెట్టి బుల్లి రామకృష్ణ(నాని) కొప్పన గంగారావు, మామిడి నరసింహమూర్తి, పంచాయతీ గుమస్తా వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## వాహనదారులకు సిఐ ఆధ్వర్యంలో అవగాహన

**ప్రత్తిపాడు మే 27 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జాతీయ రహదారిపై చిన్నింపేట వద్ద ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.కిషోర్ బాబు తమ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించని పలువురు వాహనదారులను అపి అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల రహదారులపై జరిగే అనర్ధాలను తెలుపుతూ అవగాహన కల్పించారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా తామ ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించాలని, ఆటోలలో పరిమితి మించి ప్యాసింజర్లను ఎక్కించరాదని,కారులో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని ఈ సందర్భంగా సందర్భంగా సూచించారు.



# మహిళలు, రైతులకు అన్నివిధాలా అండగా ఉంటాం

## మహిళా,రైతుల తీర్మానాలపై చంద్రబాబు

రాజమండ్రి బ్యూరో, మే 27 (ప్రభాతవార్త): ఆస్తిలో సమాన హక్కు ఆలోచన చేసి అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ దేనని తెలంగాణ టిడిపి మహిళా నేత జోత్స్న అన్నారు. మహిళా కమిషన్ ఏర్పాటుచేసిన ఘనత టీడీపీ దేనని అన్నారు. తెలంగాణాలో 2021లో ,2022లో మహిళలపై అఘాయిత్యాలు అధికమయ్యాయని అన్నారు. తెలంగాణలో పార్టీని బలపరచడానికి మహిళలు గట్టిగా కృషిచేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ తీర్మానాన్ని తెలంగాణ మహిళా విభాగం అధ్యక్షురాలు షకీలా రెడ్డి బలపరుస్తూ, తెలుగుదేశం ఎక్కడుందని అనేవారికి ఇదే సమాధానమన్నారు. తెలంగాణలో మహిళలపై అరాచకాలు తెలంగాణలో పెరిగిపోయాయని, లైంగిక వేధింపులు, హత్యలు, దారుణాలు హెచ్చాయని విమర్శించారు. ఇక నిత్యావసర వస్తువులు పెరిగిపోయాయని ఆమె పేర్కొంటూ తెలంగాణలో బలమైన శక్తిగా మారుదామని అన్నారు. జోత్స్న తీర్మానం ప్రవేశపెట్టారు. తెలంగాణలో రైతాంగ సమస్యలపై మాజీ మంత్రి కాట్రగడ్డ ప్రసూన తీర్మానం ప్రవేశ పెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డ్వాక్రా సంఘాలు అభివృద్ధి చేసి, మహిళలకు ఉద్యోగాల్లో 33శాతం రిజర్వేషన్ ఇచ్చామని ఫలితంగా మహిళలు 50శాతం ఉద్యోగాలు పొందారని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. విద్యలో ఆడపిల్లలు ముందంజలో ఉంటున్నారని, అబ్బాయిల కన్నా అమ్మాయిలు ఎక్కువ సంపాది స్తున్నారని, కట్నాలు పోయి, రివర్స్ కట్నాలు వచ్చాయని అన్నారు. ఈ రెండు తీర్మానాలు ఆమోదించాలని కోరారు. రైతన్నలు ఆనందంగా ఉండడానికి అవసరమైన చర్యలు గతంలో తీసుకున్నామని, మళ్ళీ అధికారంలోకి వచ్చాక ఇటు ఆంధ్రాలో, ఇటు తెలంగాణలో కూడా మహిళలు, రైతుల అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు.






# తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షునిగా చంద్రబాబు

## 14 వ సారి ఏకగ్రీవంగా చంద్రబాబు ఎన్నిక

రాజమండ్రి బ్యూరో మే 27 (ప్రభాతవార్త): తెలుగుదేశం పార్టీ మహానాడు పండుగలో జాతీయ అధ్యక్షుని నారా చంద్రబాబు నాయుడు 14 వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 11 నామినేషన్లు రాగా అన్ని నామినేషన్లు చంద్రబాబు నాయుడు ను అధ్యక్షుడినిగా బలపరుస్తూ దాఖలు అయ్యాయి. దీంతో నారా చంద్రబాబు నాయుడు 14వ సారి పార్టీ జాతీయ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నిక అనంతరం చంద్రబాబు జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు తెలుగు జాతి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన శక్తి ఉన్నంత వరకు పనిచేస్తానన్నారు.అందరికి సముచిత స్థానం కల్పిస్తూ పాలన సాగిస్తానన్నారు.














# అధినేతను సత్కరించిన బండారు

## మహానాడు వేదికపై నాగలి బహుకరణ



కొత్తపేట, మే 27, (ప్రభాతవార్త) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు శతజయంతిని పురష్కరించుకుని వేమగిరిలో జరుగుతున్న మహానాడు వేదికపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ను కొత్తపేట టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు సత్కరించారు. గోదావరి జిల్లాలో అత్యధిక శాతం వున్న రైతులకు గుర్తుగా నాగలిని చంద్రబాబు భుజాలపై మోపి చేతికి ఎండ్లబండిని నడిపే సమయంలో చేతిలో వుండే తోలికర్రను చేతికి అందించారు. గోదావరి రైతుల తరుపున అధినేతను సత్కరించినట్లు బండారు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని రైతుల కష్టాలు తీరబోతున్నాయని ఆశాభావం వ్యక్తంచేశారు.



**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# కురులను సంరక్షించే నూనె..

ఆడవారి ముఖ సౌందర్యాన్ని పెంచడంలో కురుల పాత్ర కీలకం. కానీ యాంత్రిక జీవనానికి తోడు పోషకాహార లోపం, తీవ్ర పని, ఒత్తిడి, వాతావరణ కాలుష్యం కారణంగా చాలామందికి చిన్న వయసులోనే కేశ సౌందర్య సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో తమ అందం, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచే కురులను కాపాడుకునేందుకు మార్కెట్లో దొరికే వివిధ రకాల కృత్రిమ ఉత్పత్తులు, నూనెలను ఆశ్రయిస్తున్నారు. కానీ ఇలాంటి ఉత్పత్తులను ఇంట్లోనే సహజసిద్ధంగా చేసుకోవచ్చు. ఈ క్రమంలో ఇంట్లోనే హెల్దీ హెయిర్ ఆయిల్ చేసుకోవడం ఎలాగో తెలుసుకుందాం.



**కావాల్సినవి :** కొబ్బరినూనె - అరకప్పు, కరివేపాకు-15 నుంచి 20 రెబ్బలు, మెంతులు-టేబుల్ స్పూన్, ఉల్లిపాయ- (సన్నగా తరుక్కోవాలి)

**తయారీ :** పైన చెప్పిన పదార్థాలన్నింటిని తీసుకుని ఓ మందమైన పాత్రలో మీడియం మంటపై మరగనివ్వాలి. ఆ తర్వాత మిశ్రమాన్ని కిందకు దించి చల్లార్చాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని వడకట్టి.. ఆ నూనెను ఒక బాటిల్‌లో నింపాలి. స్టోర్ చేసినప్పటి నుంచి రెండు రోజుల్లోపు ఎప్పుడైనా ఈ నూనెను తలకు పట్టించుకుంటే మంచి ఫలితం ఉంటుంది.



**ఉపయోగాలు:**
- కరివేపాకులో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు జుట్టుకు కావాల్సిన తేమను అందించి సహజమైన మాయిశ్చరైజర్‌లా పని చేస్తాయి. ఇందులోని ప్రొటీన్లు జుట్టుకు పటుత్వాన్ని అందిస్తాయి.
- వాతావరణ కాలుష్య ప్రభావం కురులపై పడకుండా కొబ్బరి నూనె రక్షణ కలిగిస్తుంది. కుదుళ్లకు బలాన్ని అందించి చిట్లిపోకుండా కాపాడుతుంది.
- . మెంతుల్లో ఉండే ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్ చుండ్రు, చికాకు సమస్యలను బాగా తగ్గిస్తాయి.
- ఇక ఉల్లిపాయ జుట్టు రాలడాన్ని బాగా నిరోధిస్తుంది. ❑

# నీళ్లసీసాలతో జాగ్రత్తలు

**ఆరోగ్యంపై జాగ్రత్త, సామాజిక అవగాహన కారణం ఏదైతేనేం. ఇప్పుడు ఎక్కడికి వెళ్లినా వెంట ఓ నీళ్లసీసాను తీసుకెత్తున్నారు. అంతవరకూ బాగానే ఉన్నా .. దీన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోతే మాత్రం అనారోగ్యాలు తప్పవు. అసలు ఎలాంటి వాడాలి? ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?**

తక్కువ ధరకే దొరుకుతాయి. చూడ్డానికీ బాగుంటాయి అనే కారణంతో చాలామంది ప్లాస్టిక్ సీసాలను వాడుతుంటారు. కానీ వీటిని దీర్ఘకాలం వాడటం తీవ్ర అనారోగ్యాలకు దారి తీయెచ్చు. మరీ ముఖ్యంగా వీటిల్లో వేడినీటిని నింపడం అస్సలు మంచిది కాదు. గాజు, రాగి, స్టీల్ సీసాలను ఎంచుకోండి. ఏ రకం సీసాల్లో నీళ్లు పట్టానా.. సరే అందులో ఎక్కువ సమయం నిల్వ ఉంచొద్దు. ఏ రోజుకా రోజూ శుభ్రం చేశాకే.. వాటిని వాడాలి.



నీళ్ల బాటిళ్లను కాస్త ఉప్పు బేకింగ్ సోడా, గోరువెచ్చటి నీళ్లల్లో వేసి శుభ్రం చేయాలి. ఇలా చేస్తే దుర్వాసన దూరం అవుతుంది. ఫంగస్ వంటివీ దరిచేరవు. అప్పుడప్పుడూ వెనిగర్‌తోనూ శుభ్రం చేయాలి. ❑

# సమస్యనే వ్యాపారంగా మలుచుకున్నా !

**అత్తారింట్లో పడ్డ కష్టాలు ఆమెలో స్వతంత్రంగా జీవించడానికి కావాల్సిన ఆశలు రేపితే.. తల్లైన కొత్తల్లో తనకెదురైన అసౌకర్యం ఆమెకి సరికొత్త వ్యాపార ఆలోచన అందించింది. పాలిచ్చే తల్లులకోసం ప్రత్యేకంగా దుస్తులు రూపొంది స్తున్న అబి కల్యాణ్ తన గెలుపు గూర్చి తెలుసుకుందాం.**



గడపదాటి కాలు బయట పెట్టడానికే ఆలోచించిన నేను వ్యాపారవేత్తగా మారానంటే నాకూ ఆశ్చర్యంగానే ఉంటుంది. మాది చెన్నై. నాన్న కళ్యాణ సుందరం ఛార్టర్డ్ అకౌంటెంట్. అమ్మ జయచంద్ర మేకప్ నిపుణురాలు. చదువు పూర్తవుతూనే పెళ్లైంది. నా కష్టాలు అక్కడ్నుంచే మొదలయ్యాయి. వాళ్లకి నేను ఉద్యోగం చేయడం ఇష్టంలేదు. అసలు బయటకు వెళ్లడమే నచ్చేది కాదు. అందుకే ముందు జాగ్రత్తగా నా సర్టిఫికేట్లన్నీ దగ్గర పెట్టుకున్నారు. మా బాబు పుట్టాక నా కష్టాలు రెట్టింపయ్యాయి. ఇక భరించలేక బాబుని తీసుకొని పుట్టింటికి వచ్చేశా. ఒక్కసారి వెనక్కి తిరిగిచూసుకుంటే నాతో చదువుకున్న స్నేహితులందరూ స్థిరపడ్డారు. నేనే ఏదీ సాధించలేకపోయాననిపించేది. నిజానికి నాకు డిజైనింగ్ అంటే ఇష్టం కానీ అమ్మానాన్నల మాట కాదనలేక ఇంజినీరింగ్ చేశా. ఇకనైనా నాకు నచ్చినట్టుగా చేద్దాం. అంటే చేతిలో పైసాలేదు. పోనీ ఉద్యోగానికెళదామంటే సర్టిఫికెట్లూ లేవు. రెండేళ్లు పోరాడితే అవి వెనక్కి వచ్చాయి. అలా 36 ఏళ్ల వయసులో ఉద్యోగ ప్రయత్నాలు మొదలుపెట్టా. ఐటీ కొలువు వచ్చింది. కానీ డిజైనింగ్‌వైపే నా మనసు మళ్లింది. అందుకే నా నగలు అమ్మేసి.. వచ్చిన రూ.2లక్షలతో దుస్తుల డిజైనింగ్ మొదలుపెట్టా.

**ఇబ్బందిగా అనిపించి...** మార్కెట్లో డిజైనర్ సంస్థలు చాలానే ఉన్నాయి. మరి నా ప్రత్యేకత ఏంటి అని ఆలోచించినప్పుడు నా అనుభవమే ఇక్కడ ఉపయోగపడింది. మా బాబు పుట్టినప్పుడు దుస్తుల విషయంలో చాలా ఇబ్బందిపడ్డా. సరైన నైటీలు దొరకేవి కావు. నాసిరకంగా ఉండేవి. అన్నింటికి మించి పాలిచ్చేటప్పుడు చాలా అసౌకర్యంగా ఉండేది. అది నా ఒక్కరి సమస్యే కాదని తర్వాత తెలిసింది. ప్రసవం తర్వాత పాపాయి సంరక్షణతో అమ్మలకు నిద్ర ఉండదు. హార్మోన్ల ఇబ్బందులుంటాయి. ఆందోళనగా ఉంటాయి. పాలివ్వడానికి దుస్తులు అనుకూలంగా ఉండవు. చాటుకు వెళ్లాలి. ఇవన్నీ ఆలోచించుకొనే 2019 'తొట్టిల్ ప్రారంభించా. తమిళంలో దీనర్థం.. ఊయల. అమ్మానాన్నలు వద్దన్నా పట్టుదలగా ప్రారంభించా. తెలిసిన టైలర్‌తో నేను డిజైన్ చేసిన నైటీ, గౌన్లు కుట్టించి మొదట ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టా. మొట్టమొదటి ఆర్డరు వచ్చినప్పుడు ఎగిరి గంతేశా. మరికొన్ని మోడళ్లు పెట్టగానే అవీ అమ్ముడయ్యాయి. దీనితోడు తల్లుల నుంచి మంచి ఫీడ్‌బ్యాక్ రావడంతో నాపై నాకు నమ్మకం వచ్చింది.

**కొవిడ్‌లో....** కానీ ఆ అనందం ఎంతో కాలం నిలవలేదు. కొవిడ్ మొదలైంది. ఎక్కడి సరకు అక్కడే ఉండిపోయింది. ఏం చేయాలో తోచలేదు. అయినా సరే నలుగురైదుగురు టైలర్లకు నా ఆలోచన చెప్పి అవుట్‌ఫిట్స్ కుట్టించా. లాక్‌డౌన్ పూర్తయ్యేసరికి నా దగ్గర డిజైన్లు పోగుపడ్డాయి. వాటిని ఇన్‌స్టాలో ఉంచిన వెంటనే ఆర్డర్లు రావడం మొదలైంది. డిజైన్ నుంచి ప్యాకింగ్, డోర్ డెలివరీ లేదా కొరియర్ చేయడం వరకు అన్నీ స్వయంగా నేనే చేసేదాన్ని. ఏడాదికల్లా ఆర్డర్లు పెరిగాయి. ఇప్పుడు నా దగ్గర 25 మందికిపైగా టైలర్లు, 15 మంది సిబ్బంది ఉన్నారు. తల్లులకు కావాల్సి గౌనులు, మాక్సీ, టాప్స్ వంటివి 300 రకాలకుపైగా డిజైన్ చేశా. దేశవ్యాప్తంగా మా ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది. అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్, దుబాయి, లండన్‌లకూ ఎగుమతి చేస్తున్నాం. వారానికి ఒకటీరెండూ సేల్ అయ్యే స్థాయి నుంచి ఇప్పుడు వారానికి 100కుపైగా అర్డర్లున్నాయి. వస్త్రం ఎంపికలో నాణ్యతకు పెద్దపీట, వినియోగదారుల అవసరానికి తగ్గట్లు డిజైన్లు రూపకల్పన నా విజయరహస్యం. ఇన్‌స్టాలో లక్షమంది ఫాలోయర్స్ చెప్పే థ్యాంక్యూ మెసేజ్‌లు నాలో ఉత్సాహాన్ని నింపుతుంటాయి. చెన్నైలో మాకు అవుట్‌లెట్ ఉంది. త్వరలో హైదరాబాద్, వైజాగ్‌లోనూ ప్రారంభించనున్నాం. ❑

## చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# అలా తరచూ అవుతోందా ?



**ఆఖరి నిమిషంలో హడావుడి పడొద్దని ఇక్కడే పెట్టానే ! నిన్న కూడా గుర్తు చేసుకున్నా.. ఇప్పుడే ఎంత ప్రయత్నించినా జ్ఞప్తికి రావట్లేదు. ఇంతలోనే ఎలా మర్చిపోయానబ్బా.. ఇలా తరచూ అనుకుంటున్నారా? నిర్లక్ష్యం చేయొద్దంటున్నారు నిపుణులు.**

- పుట్టగొడుగుల్లో ఉండే కొన్ని రకాల యాంటీ ఆక్సిడెంట్లు జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంతోపాటు అల్జీమర్స్ రాకుండానూ కాపాడతాయి. వీటితోపాటు డార్క్ చాక్లెట్, దాల్చిన చెక్క, తాజా కూరగాయలకు రోజువారీ ఆహారంలో ప్రాధాన్యమివ్వండి. మతి మరుపును దూరంగా ఉంచొచ్చు.
- ఇంట్లో, ఆఫీసులో సంబంధ బాంధవ్యాలు బాగానే ఉన్నాయా? మరచి పోవడానికీ, దీనికీ ఏంటి సంబంధం అనుకుంటున్నారా? ఇతరులతో సత్సంబంధాలు నెరపకపోవడం, గొడవలు, చిరాకులు వంటివీ మెదడుపై ప్రభావం చూపుతాయట. ఫలితమే మరచిపోవడం లాంటివి. కాబట్టి స్నేహాలు, బాంధవ్యాలపై దృష్టిపెట్టేయండి.
- ఇంట్లో ఉంటే వంట గది ఆఫీసుకెళితే సిస్టమ్! ఇవీ మెదడుపై ప్రతికూల ప్రభావం చూపేవే ! బాల్కనీలో కూర్చోవడం, మొక్కల మధ్య నడవడం.. ఆఫీసులో అయితే కొద్దిసేపుకారిడార్లో నడక వంటివి చేయండి, అన్నట్టు సరైన నిద్ర ఉండేలా చూసుకోవడమూ తప్పనిసరే!
- మీ ప్రధాన వ్యాపకమేంటి ఫోనేనా? వీలైనంత పక్కన పెట్టేయండి. దీన్నుంచి వచ్చే నీలికాంతి మెదడుపై ప్రతికూల ప్రభావం చూపి మతిమరుపునకు దారి తీస్తుంది. పుసక్తకాలు చదవడం, గత విషయాలను గుర్తుతెచ్చుకొని రాయడం, పజిల్స్ వంటివాటిపై దృష్టిపెట్టండి. ఏమాత్రం సమయం దొరికినా వెనక్కి నడవడం సాధన చేయండి. ఇవన్నీ సమస్యను తగ్గించేస్తాయి. ❑

# దేవుడి సన్నిధి మనకెంతో క్షేమం..

'మరియు మమ్రేదగ్గర నున్న సింధూరవనములో అబ్రాహాము ఎండవేళ గుడారపు ద్వారమందు కూర్చుని యున్నప్పుడు యెహోవా అతనికి కనబడెను. అతడు కన్నులెత్తి చూచినప్పుడు ముగ్గురు మనుష్యులు అతని యెదుట నిలువబడి యుండిరి. అతడు వారిని చూచి గుడారపు వాకిటనుండి వారిని ఎదుర్కొనుటకు పరుగెత్తి నేలమట్టుకు వంగి! ప్రభువా, నీ కటాక్షము నామీద నున్నయెడల ఇప్పుడు నీ దాసుని దాటిపోవద్దు' (ఆది 18:1-3). మధ్యాహ్నం ఎండ సమయంలో అబ్రాహాము గుడారపు ద్వారమందు కూర్చుని ఉన్నప్పుడు ప్రభువు అతనికి ప్రత్యక్షమయ్యాడు. ఎందువల్ల దేవుడు అబ్రాహాము వద్దకు వచ్చాడు? 'అప్పుడు యెహోవా నేను చేయబోవు కార్యము అబ్రాహామునకు దాచెదనా? అబ్రాహాము నిశ్చయముగా బలముగల గొప్ప జనమగును' (ఆది 18:17,18). సొదొమ, గొమొఱ్ఱాలు అనే రెండు పట్టణాలను దేవుడు నాశనం చేయాలనుకున్నాడు. ఈ రెండు పట్టణాల ప్రజలు దేవుడికి వ్యతిరేకంగా పాపంలో జీవించారు. వారి దోషం బట్టి దేవుడు ఈ రెండు పట్టణాలను నాశనం చేయాలనుకున్నాడు. అయితే సొదొమలో లోతు, అతని కుటుంబం జీవిస్తున్నది. ఈ లోతు అబ్రాహాముకు దగ్గరి బంధువు. దేవుడు అబ్రాహాము ప్రార్థనను బట్టి లోతు కుటుంబాన్ని రక్షించాడు. ఇంతకీ దేవుడు అబ్రాహాము వద్దకు ఎందు కొచ్చాడు? అబ్రాహాము హృదయం దేవుడితో పెనవేసుకుని పోయింది. కాబట్టి దేవుడే దిగివచ్చి అబ్రాహాముతో మాట్లాడాడు. మనం కూడా మన ప్రాణం దేవుడితో పెనవేసుకుని జీవిస్తున్నప్పుడు ఖచ్చితంగా దేవుడు మనకు తోడుగా ఉంటాడు. మనల్ని ఆయనే నడిపిస్తాడు. మన భవిష్యత్తును ఆయన చక్కగా ప్రణాళిక చేస్తాడు. మనం మన పిల్లల గురించి, మన భవిష్యత్తు గురించి చింతిస్తూ ఉంటాం. ఏం జరుగుతుందో, ఎలా ఉంటుందో అని ఆలోచిస్తూ చింతతో పయనిస్తుంటాం. కానీ నిజంగా దేవుడిని వెంబడించేవారు ధైర్యంగా ఉంటారు. 'మహోన్నతుని చాటున నివసించువాడే సర్వశక్తుని నీడను విశ్రమించువాడు.....ఏ తెగులును నీ గుడారమును సమీపించదు' (కీర్తన 91:1-10). ఈ కీర్తనలోని 16 వచనాలు మనకెంతటి క్షేమాన్ని కలిగిస్తాయో వివరించబడింది. అవును దేవుడిని మనం ఆశ్రయంగా చేసుకుంటే అందులో ఉండే భద్రతనే వేరు. అన్యుడైన అబ్రాహాము ఈ సత్యాన్ని గ్రహించాడు కాబట్టే, దేవుడి కోసం సొంత దేశాన్ని వదిలేసి, దేవుడు చూపించిన పట్టణానికి వచ్చాడు. అందుకే ఆయన ఆశీర్వాదాలకు పాత్రుడిగా, మనకు ఆదర్శప్రాయుడిగా ఉన్నాడు. అబ్రాహాము మనసును తెలుసుకున్న దేవుడు ఆయనతో సహవాసం చేసేందుకు ఆయన గుడారం వద్దకు వచ్చాడు. దేవుడు మనకున్న తెలివితేటలు, అందచందాలు, డబ్బు, హోదాలను బట్ట మనవద్దకు రాడు. మన జీవితం ఆయనలో ఏవిధంగా ఉందో దాన్నిబట్టే దేవుడు మనతో సహవాసం చేస్తాడు. దేవుడికి నమ్మకంగా జీవిస్తే చాలు, అదే గొప్ప ధన్యత.



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# ఆరోగ్య రుచికర పొడులు

**నాలికకి రుచి తగలడానికో.. కంచంలో ఓ వైరైటీగా కనిపించడానికో.. అని పొడులని తేలికగా తీసిపారేయొద్దండోయ్! వీటితో బోలెడు ప్రయోనాలున్నాయ్. వ్యాధి నిరోధక శక్తి పెంచే మునగాకు పొడి.. వైరస్‌లను తరిమికొట్టే ఉసిరి పొడి. జీర్ణశక్తిని పెంచే బీరకాయ పొట్టు పొడి.. బరువు తగ్గించే అవిసెగింజలపొడి. ఆరోగ్యానికి మేలు చేకూర్చే దోసగింజలపొడి.. ఎలా తయారు చేయాలో చూద్దాం ...**

## అవిసె గింజల పొడి ....

**కావాల్సినవి:** అవిసె గింజలు-అరకప్పు, సెనగపప్పు-పావుకప్పు, మినపప్పు-పావుకప్పు, ఎండుమిర్చి-పది, చింతపండు-నిమ్మకాయంత, కరివేపాకు-రెబ్బ, నూనె-చెంచా, ఉప్పు-తగినంత.

**తయారీ :** అడుగు మందంగా ఉండే ఒక కడాయి తీసుకుని దానిలో ముందుగా సెనగపప్పుని ఎర్రగా అయ్యేంతవరకూ సన్నమంట మీద వేయించి పక్కనపెట్టుకోవాలి. తర్వాత మినపప్పు, అవిసె గింజలని విడివిడిగా వేయించుకోవాలి. చివరిగా కడాయిలో కాస్త నూనె వేసుకుని అందులో ఎండుమిర్చి, చింతపండు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. అన్నీ చల్లారాక మిక్సీలో సెనగపప్పు, మినపప్పులని కలిపి మిక్సీ పట్టుకోవాలి. అవిసెగింజలని విడిగా, మరీ మెత్తగా కాకుండా మిక్సీపట్టాలి. లేదంటే అవి వేడికి గడ్డ కట్టేస్తాయి. చివరిగా ఎండు మ ఇర్చి కూడా ఆడించుకుని ఉప్పువేసి అన్నింటినీ కలుపుకొంటే అవిసెగింజల పొడి సిద్ధం. ఈ పొడి అన్నంలోకి లేదా కూరల్లో వేసుకున్నా బాగుంటుంది. చెమ్మ లేకుండా డబ్బాలో దాచిపెడితే రెండు నెలల వరకూ నిల్వ ఉంటుంది అవిసె గింజలు బరువుని తగ్గిస్తాయి. జుట్టు, చర్మానికి మేలు చేస్తాయి.



## ఉసిరికారం పొడి..

**కావాల్సినవి :** ఉసిరి కాయలు-పది, ఆవనూనె- రెండు చెంచాలు, ఇంగువ-చిటికెడు, వెల్లుల్లి రెబ్బలు-ఎనిమిది, సెనగపప్పు-చెంచా, ఎండుమిర్చి-ఎనిమిది, ధనియాలు-అరచెంచా, మెంతిపొడి-పావుచెంచా, ఉప్పు-తగినంత.

**తయారీ :** ఉసిరికాయల్ని కడిగి తడిలేకుండా శుభ్రం చేసి చిన్నముక్కలుగా కోసి పెట్టుకోవాలి. స్టౌ వెలిగించి పాన్‌లో చెంచా ఆవనూనె పోసి వేడెక్కాక. అందులో ఉసిరికాయ ముక్కల్ని వేసి బాగా కరకరలాడేంతగా వేయించుకుని ఒక గిన్నెలో తీసి పెట్టుకోవాలి. అదే పాన్‌లో మరొక చెంచా నూనె వేసుకుని అందులో ఇంగువ, వెల్లుల్లిరెబ్బలు, సెనగపప్పు, ఎండుమిర్చి, ధనియాలు వేసి బాగా వేయించుకోవాలి. వీటితోపాటు మిక్సీలో ఉసిరికాయముక్కలు, మెంతిపొడి తగినంత ఉప్పువేసి అన్నింటినీ పొడిచేసుకోవాలి. మరీ మెత్తగా అవసరం లేదు. కాస్త మబరకగా చేసుకుంటే చాలు. రుచకరమైన, పోషకాలు నిండిన ఉసిరిపొడి సిద్ధం. జలుబు, జ్వరం నుంచే కాదు ఇతర వైరస్‌ల బారినపడకుండా ఉసిరిలోని సుగుణాలు రక్షణగా నిలుస్తాయి.



## బీరకాయ పొట్టు పొడి..

**కావాల్సినవి :** లేత బీరకాయపొట్టు-అరకేజీ, వాము-చెంచా, ఎండుమిర్చి-12, మినపప్పు-రెండు చెంచాలు, పసుపు-పావుచెంచా, వెల్లుల్లిరెబ్బలు-ఏడు, చింతపండు-10 గ్రా.

**తయారీ :** బీరకాయపొట్టులో చెమ్మలేకుండా చూసుకుని అరచెంచా ఉప్పువేసి మిక్సీలో బరకగా ఆడించుకోవాలి. పొయ్యిమీద పాన్ పెట్టుకుని చెంచా నూనె వేసుకుని ఎండు మిరపకాయల్ని రంగు మారేంతవరకూ వేడి చేసి పక్కన పెట్టేయాలి. ఆ తర్వాత అదేపాన్‌లో మినపప్పుని ఎర్రగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో చెంచా నూనె వేసుకుని వేడెక్కాక. బీరకాయ పొట్టుని వేసి పొడిపొడిగా అయ్యేంతవరకూ వేయించుకోవాలి. ఇందులోనే పసుపు, వాము కూడా వేసుకుని మరికాసేపు వేయించుకోవాలి. మిక్సీలో వేయించిన ఎండుమిర్చి, మినపప్పు, వెల్లుల్లిపాయరెబ్బలు, చింతపండు వేసి పొడి చేసుకోవాలి. ఆ తర్వాత బీరకాయపొట్టు, ఉప్పు కూడా వేసి పొడి చేసుకోవాలి. యాంటీఆక్సిడెంట్లు నిండుగా ఉండే ఈ పొడి. వామువల్ల జీర్ణప్రక్రియ సజావుగా సాగేట్టు చేస్తుంది.



## దోసగింజలు పొడి ....

**కావాల్సినవి:** దోసగింజలు-అరకప్పు, మినపప్పు-అరకప్పు, నువ్వులు-పావుకప్పు, సెనగప్పు-పావుకప్పు, ఎండుమిర్చి-30, జీలకర్ర-పావుకప్పు, కరివేపాకు-రెండు రెబ్బలు, వెల్లుల్లి రెబ్బలు-ఐదు.

**తయారీ :** వెల్లుల్లి తప్పించి తక్కిన వాటిని విడివిడిగా పాన్‌లో ఎర్రగా వేయించుకోవాలి. చల్లారాక ముందుగా దోసగింజల్ని ఎండుమిర్చితో కలిపి మిక్సీ పట్టుకోవాలి. ఆ తర్వాత తక్కినవాటిని కూడా మిక్సీపట్టుకుని చివర్లో వెలుల్లి కూడా వేసి మరొక్కసారి మిక్సీ పట్టుకుంటే దోసగింజలు పొడి సిద్ధమవుతుంది. ఇడ్లీలోకి నెయ్యి వేసుకుని తింటే ఆరోగ్యానికి కూడా మంచిది.



## మునగాకుపొడి..



**కావాల్సినవి :** మునగాకు-కప్పు, కరివేపాకు-రెబ్బ, పల్లీలు-అర కప్పు, సెనగపప్పు-చెంచా, మినపప్పు-చెంచా. జీలకర్ర-అరచెంచా, ఎండుమిర్చి ఆరు, ఉప్పు-తగినంత, ఆమ్‌చూర్‌పొడి-అరచెంచా.

**తయారీ :** అడుగుమందంగా ఉండే పాన్ తీసుకుని అందులో మునగ, కరివేపాకు వేసుకుని బాగా గలగలమనేలా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత పల్లీలను దోరగా వేయించుకోవాలి. వాటికే సెనగపప్పు, మినపప్పు, జీల కర్ర, ఎండుమిర్చి కూడా వేసి వేయించు కోవాలి. చల్లారాక మునగాకు కూడా వేసుకుని పొడి చేసుకోవాలి. ఆమ్‌చూర్ పొడి అంటే రెండు మామిడి పొడిని కూడా చేర్చుకుని మిక్సీ పట్టుకోవచ్చు. ఆరోగ్యానికి మంచిది. ఈ పొడి రక్తహీనత రాకుండా చూస్తుంది. వ్యాధినిరోదక శక్తిని పెంచుతుంది. ❑

# అధరాలకు.. పండ్ల పూతలు

**మెరిసే మోము.. నిగనిగలాడే చర్మం కోసం.. బోలెడు పూతలను ప్రయత్నిస్తాం. అయితే దొండ పండు లాంటి పెదాల సంరక్షణను మరిచిపోతాం. ఈ వేసవిలో మోముకే కాదు అధరాలకూ పూతలు కావాల్సిందే. అప్పుడే అవి తాజాగా, మృదువుగా ఉంటాయి. అందుకు ఏం చేయాలంటే..**

**బొప్పాయితో..** రెండు, మూడు బొప్పాయి ముక్కల్లో చెంచా తేనె వేసి గుజ్జులా చేయాలి. ఈ మిశ్రమాన్ని పెదాలపై, చుట్టూ రాసి మృదువుగా మర్దనా చేసి పావుగంట తర్వాత చల్లని నీళ్లతో కడిగేయాలి.

**ఫలితం ..** ఈ పూత పెదాలపై మృతకణాలను తొలగించడంతోపాటు పొడిబారిన చర్మానికి తేమను ఇస్తుంది. పెదాల చుట్టూ నలుపుదనాన్ని పోగొడుతుంది. తేనె మృదువుగామారుస్తుంది.

**కర్బూజతో..** ఒకట్రెండు కర్బూజ ముక్కలను మెత్తగా చేయాలి. ఇందులోనే, రెండు చెంచాల గులాబీ నీళ్లు, పెరుగు వేసి బాగా కలపాలి. ఇప్పుడీ మిశ్రమాన్ని పెదాలకు పట్టించి అయిదు నిమిషాల తర్వాత కడిగేయాలి.

**ఫలితం ..** కర్బూజలోని యాంటీఆక్సిడెంట్ గుణాలు చర్మానికి మేలు చేస్తాయి. నలుపు దనాన్ని తగ్గిస్తాయి. ❑

నందమూరి తారక రామారావు ఒక గొప్ప నటుడు, ప్రజానాయకుడు తెలుగువారు 'అన్నగారు' అని అభిమానంతో పిలుచుకునే ఎన్టీ రామారావు తెలుగు, తమిళ, హిందీ భాషల్లో కలిపి దాదాపు 400 చిత్రాల్లో నటించారు. పలుచిత్రాలను నిర్మించి, మరెన్నో చిత్రాలకు దర్శకత్వం వహించారు.. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలెన్నో పోషించి మెప్పించారు. రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతోతెలుగు వారి హృదయాల్లో శాశ్వతంగా ఆరాధ్యదైవంగా నిలిచిపోయారు. ఎన్టీఆర్ 1923 మే 28న జన్మించారు.. 1982 మార్చి 29న రాజకీయ పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఏపిలో అధికారాన్ని కైవసం చేసుకున్నారు.. తర్వాత మూడు దఫాలుగా 7 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.

# ఎప్పటికీ గుర్తుంటావు..

## నేడు ఎన్టీఆర్ శతజయంతి



**బాల్యం:** నందమూరి తారకరామారావు 1923 మే 28న సాయంత్రం 4.32 గంటలకు ఏపిలోని కృష్ణాజిల్లా పామర్రు మండలంలోని నిమ్మకూరు గ్రామలో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించారు. మొదట కృష్ణ అని పేరు పెట్టాలని తల్లిదండ్రులు అనుకున్నా, మేనమామ తారక రామారాముడు అయితే బాగుంటుంది అని చెప్పటంతో ఆ పేరే పెట్టారు. తర్వాత అది కాస్తా తారక రామారావుగా మారింది.. పాఠశాల విద్య విజయవాడ





మునిసిపల్ ఉన్నత పాఠశాలలో చదివారు.. తర్వాత విజయవాడ ఎస్ఆర్ఆర్ కళాశాలలో చేరారు.. ఇక్కడ విశ్వనాథ సత్య నారాయణ తెలుగు విభాగానికి అధిపతి. ఒకసారి రామారావును ఒక నాటకము లో ఆడవేషం వేయమన్నారు.. అయితే రామారావు తన మీసాలు తీయటానికి ససేమిరా అన్నారట... మీసాలతోటే నటించటం వలన ఆయనకు మీసాల నాగమ్మ అనే పేరు తగిలించారు.. 1942 మే నెలలో 20 ఏళ్ల వయసులో మేనమామ కుమార్తె అయిన బసవ రామ తారకంను పెళ్లిచేసుకున్నారు.. వివాహో విద్యానా శాయ అన్నట్టు పెళ్లయిన తర్వాత పరీక్షల్లో రెండు సార్లు ఫెయిల్ అయ్యారు.. తర్వాత గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో చేరారు. .అక్కడ కూడా నాటక సంఘాల కార్యకలా పాల్లో చురుగ్గా పాల్గొనేవారు.. ఆ సమయం లోనే నేషనల్ ఆర్ట్ థియేటర్ గ్రూప్ (ఎన్ఎటి) అనే నాటక సంస్థను స్థాపించి కొంగర జగ్గయ్య, ముక్కా మల, నాగభూషణం, కెవిఎస్ వర్మ తదితరులతో చేసిన పాపం వంటి ఎన్నో నాటకాలు ఆడారు.. తర్వాతి కాలంలో ఈ సంస్థ కొన్ని చిత్రాలను కూడ నిర్మించింది.. ఎన్టీఆర్ నుంచి చిత్రకారుడు కూడ రాష్ట్రవ్యాప్త చిత్రలేఖనం పోటీల్లో ఆయనకు బహుమతి కూడ వచ్చింది..

**కుటుంబం:** నందమూరి తారక రామారావు, బసవతారకం దంపతలకు 11 మంది సంతానం,.పదకొండు మందిలో ఏడుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు, జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ, మోహనకృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ కుమారులు కాగా,, లోకేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, భువనేశ్వరి ఉమా మహేశ్వరి కుమార్తెలు..

**సినిమారంగంలోకి ప్రవేశం**

ఎన్టీఆర్ కాలేజీలో విద్యాభ్యాసం చేస్తున్నపుడు వారి ఆస్తిమొత్తం ఏవోకొన్ని కారణాలతో హరించుకుపోయింది.. అపుడు యుక్తవయసులో ఉన్న రామారావు జీవనం కోసం అనేక పనులు చేశారు. కొన్ని రోజులు పాల వ్యాపారం, తర్వాత కిరాణా కొట్టు, ఆపై ముద్రణాలయాన్ని కూడ నడిపారు.. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పు చేసేవారుకాదట..

===============

ఎన్టీఆర్ 1947 లో పట్టభద్రులయ్యారు.. తదనంతరం ఆయన మద్రాసు సర్వీసు కమిషన్ పరీక్ష రాశారు.. పరీక్ష రాసిన 1100 మంది నుంచి ఎంపిక చేసిన ఏడుగురిలో ఎన్టీఆర్ ఒకరిగా ఉన్నారు. అపుడు ఆయనకు మంగళగిరిలో సబ్‌రిజిస్ట్రార్ ఉద్యోగం లభించింది.. అయితే సినిమాల్లో చేరాలనే ఆశయం కారణంగా ఆ ఉద్యోగలో మూడు వారాలంటే ఎక్కువ ఉండలేకపోయారు .

===============

ప్రముఖ నిర్మాత బిఏ సుబ్బారావు ఎన్టీఆర్ ఫొటోను ఎల్వీ ప్రసాద్ వద్ద చూసి వెంటనే మద్రాసు పిలిపించి పల్లెటూరి పిల్ల సినిమాలో కథానాయకుడిగా ఎంపిక చేశారు.. దీనికి రామారావు వెయ్యి నూట పదహార్ల పారితోషికం లభించింది.. వెంటనే ఆయన తన సబ్‌రిజిస్ట్రార్ ఉద్యోగానికి రాజీనామా చేశారు. కానీ సినిమా నిర్మాణం వెంటనే మొదలుకాలేదు.. ఈలోగా మనదేశం అనే సినిమాలో అవకాశం రావటంతో దానిలోనటించారు. అంచేత ఆయన మొఆదటి సారి కెమెరా ముందు నటించిన చిత్రం 'మన దేశం'.. 1949లో వచ్చిన ఆసినిమాలో ఆయన ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ పాత్రలో నటించారు. 1950లో పల్లెటూరి పిల్ల విడుదలైంది.. అదే ఏడాది ఎల్వీ ప్రసాద్ షావుకారు కూడ విడుదలైంది.. అలా నందమూరి తారక రామారావు చలన చిత్రజీవితం ప్రారంభంభమైంది.. రెండు సినిమాల తర్వాత ఎన్టీఆర్ తన నివాసం మద్రాసుకు మార్చేశారు. థౌజండ్ లైట్స్ ప్రాంతంలో ఒక చిన్న గదిని అద్దెకు తీసుకుని అందులోనే ఉన్నారు. ఆయనతోపాటు ఆ గదిలో యోగానంద్ కూడ ఉండేవారు..

===============

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడుగా బిరుదాంకితుడైన ఎన్టీఆర్ 44 ఏళ్ల సినిమా కెరీర్‌లో 13 చారిత్రకాలు, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలు చేశారు.. 1968లో భారత ప్రభుత్వం నుంచి 'పద్మశ్రీ' అందుకున్నారు. 1978లో ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ , 'కళాప్రపూర్ణ ' అందుకున్నారు.

===============

**ఎన్టీఆర్ జాతీయ పురస్కారం**

ఎన్టీఆర్ పేరిట సినిమాప్రముఖులకు జీవిత కాలంలో చేసిన సేవకు గుర్తింపుగా ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1996లో నెలకొల్పింది.. 2022 వరకు ఇస్తూ వచ్చిన ఈ అవార్డును ప్రభుత్వం తర్వాత నిలిపివేసింది.. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 2006 జనవరి 18న
ఈ పుస్కారాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.



===============

**నిర్మాతగా:** సామ్రాట్ అశోక్ (1992), శ్రీనాథ కవిసార్వభౌమ,దానవీరశూరకర్ణ, శ్రీమద్విరాటపర్వం, శ్రీ తిరుపతి వెంకటేశ్వర కల్యాణం, చండశాసనుడు, శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర, బ్రహ్మర్షి విశ్వామిత్ర..

===============

పాతాళభైరవి (1951)లో తోటరాముడుగా చలనచిత్ర నటుడు ఎన్టీఆర్ తన స్ఫూరద్రూపంతో నటన తపస్సుతో ఎందరి గుండెల్లోనే తిష్ట వేసుకుని కూర్చుండిపోయారు..పాతాళభైరవి కి మొదట అనుకున్న నటుడిని మార్చివేసి ఎన్టీఆర్‌ను ఏరికోరి తీసుకోవటం జరిగిందట.. 1952లో పెళ్లిచేసిచూడు, దాసి , రేచుక్క జయసింహ (1955) జయం మనదే,, చలనచిరత కథానాయకుడిగా ఎన్టీఆర్‌కు అప్పటికే ప్రాప్తించిన అలాంటి ఖ్యాని పుండరీకుని కథతో వచ్చిన పాండురంగ మహత్యం సినిమా, శ్రీనివా సుని కల్యాణం ఇతివృత్తంతో వచ్చిన శ్రీ వెంకటేశ్వర మహ త్యం, జగదేకవీరుని కథ సినిమాలు ఇంతలు అంతలు చేసివేశాయి. ఇక కృష్ణుడు, రావణుడు, శివుడు, శ్రీరా ముడు, పాత్రల మాటేమిటి అంటారా.. ఎన్టీఆర్ ఆ భూమికల కోసమే పుట్టారు.. ఇవన్నీ ఎన్టీఆర్ అనే నాణేనికి బొమ్మ అయితే పోలిగాడు పాత్ర 'రాజుపేద' ఆ నాణానికి బొరుసు లాంటిదనే చెప్పాలి.. మరీ ముఖ్యంగా మారు వేషాల్లో ఎన్టీఆర్ మరింత రాటుదేలి కన్పించారు.. అసలు ఎన్టీఆర్ గురించి చెప్పాలంటే కలం చాలదు, పలుకు చాలదు., పదం చాలదు..

> **నేలటిక్కెట్లు ధర నాలుగు అణాలు, బాల్కనీ టిక్కెట్టు ధర ఒక్కరూపాయి. లోపు ఉన్న కాలాల్లో ఒక కోటి రూపాయలు ,బాల్కనీ టిక్కెట్టు ఖరీదు మూడు రూపాయలు లోపు ఉన్న కాలంలో అయిదు కోట్ల రూపాయల వసూళ్లను ఎన్టీఆర్ సినిమాలు నమోదుచేశాయంటే ఆ సినిమాలను అప్పట్లో ఎంత మంది ఎన్ని ఎన్ని సార్లు చూసి ఉండిఉంటారు అనేది ఇట్టే ఊహకు అందే విషయమే..**

===============

కెవిరెడ్డి, బిఎన్‌రెడ్డి, కమలాకర కామేశ్వరరావు వంటి వారి శిష్యరికంలో ఎన్టీఆర్ తనలోని చలనచిత్ర సంబంధి పరిశీలన శక్తికి సాన పట్టుకుని మరీ దర్శకునిగా మారి సీతారామ కల్యాణం (1961), శ్రీకృష్ణపాండవీయం (1966), దానవీర శూరకర్ణ (1977), శ్రీరామ పట్టాభిషేకం (1978) శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర (1981), వంటి దేనికి అదే అఖండ ప్రేక్షకాదరణకు పాత్రమైన సినిమాలను ఇచ్చారు.. సీతారామ కల్యాణం సినిమాలో ప్రతినాయక రావణపాత్రను ఉన్నతీకరించి చూపరులను మెప్పించి గురువు (కెవిరెడ్డి)పేరును నిలబెట్టారు..

===============

తారాపథంలో ఆయన దూసుకుపోతూ ఉన్నకాలంలోనే ఉమ్మడికుటుంబం, వరకట్నం, తల్లా? పెళ్లామా?, కోడలు దిద్దిన కాపురం, తాతమ్మకల,కథను ఇవ్వటంతోపాటు ఆయా చిత్రాలను నిర్మించే సాహసానికి కూడాను ఎన్టీఆర్ నడుంకట్టారు.. పిచ్చిపుల్లయ్య, తోడు దొంగలు చిత్రాలతో సినీ నిర్మాణానికి ఒడిగట్టారు. అవేమో విజయవంతం కాలేదు.. ఉమ్మడి కుటుంబం, కోడలు దిద్దిన కాపురం రజతోత్సవాలను, తల్లా? పెళ్లామా? శతదినోత్సవం జరుపుకునిప్రజాదరణకు పాత్రమయ్యాయి.. వరకట్నం, తాతమ్మకల చిత్రాలు ప్రభుత్వ బహుమతులు అందున్నాయి..

===============

కథానాయక పాత్రధారి బురదలో పడిదొర్లాలి.. అని దర్శకుడు దాసరి నారాయణరావుగారు రాసుకున్న ఒక చిత్ర సన్నివేశం డిమాండ్ చేసినపుడు అప్పటికే సినిమా రంగంలో సూపర్‌హీరో ఇమేజ్ ఉన్నటువంటి ఎన్టీఆర్ అందుకు ఏమత్రం సంకోచించక దగ్గరలో కనపడిన ఓమురికి గుంటలోకి దూకి అక్కడే బురదను ఒంటికి పులుముకెఉని ఆ కంపును భరిస్తూ సీన్ ఓకే అయ్యేదాకా అలాగే చాలా సేపు ఉండపోయి షూటింగ్‌కు సహకరించినట్టు సదరు డైరెక్టర్ స్వయంగా వెల్లడించారు.

===============

'వేటగాడు' (1977)లో వచ్చిన మూవీ.. అందులో వానపాట చిత్రీకరణ అపుడు జ్వరంతో బాధపడుతూ ఉండి కూడా ఆ చిత్రం నిర్మాతలకు రూ.3లక్షలకు తాను ఇచ్చిన కాల్షీట్స్‌ను మిస్సయితే ఆ కాల్షీట్స్ మళ్లీ ఎన్నో రోజుల తర్వాత గాని కుదిరేందుకు ఆస్కారం లేదు అనే విషయాన్ని దృష్టిలోపెట్టుకుని ప్రొడ్యూసర్‌కు నష్టం కలగకూడదు.. అని తల మీద హ్యాట్‌ను ధరించి మూడు రోజులపాటు షూటింగ్‌లో ఎన్టీఆర్ పాల్గొన్నారు..

===============

వేరొకకరు దరిదాపులకు అయినా చేరుకోలేనటువంటి విధంగా సినిమాల పరంగా, పాలనాపరంగా సాఫల్యం, కీర్తి ప్రతిష్టలు, చేపట్టిన వివిధ కార్యాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు ఎన్టీ ఆర్..'కృషి ఉంటే మనుషులు రుషులవుతారు.
మహా పురుషులవుతారు.. అనే పల్లవితో 1977లో వచ్చిన 'అడవి రాముడు' సినిమాలో వేటూరి సుందరరామ్మూర్తిగారు రాసిన పాటలోని చాలా వ్యాఖ్యాలు చాలా మందికి గుర్తుండే ఉంటాయిగా.. ఈ వ్యాఖ్యలు ఎన్టీఆర్‌కు సరిగ్గా సరిపోతాయనేది నగ్నసత్యమే అవుతుంది.

-దిలీప్

# ఎస్ఎస్ఎంబి 28 మూవీ టైటిల్ సంగతులు



సూపర్‌స్టార్ మహేష్‌బాబు, స్టార్‌డైరెక్టర్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం ఎస్ఎస్ఎంబి 28 (వర్కింగ్ టైటిల్) . టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌లో ఎస్.రాధాకృష్ణ (చినబాబు) భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రం టైటిల్ గురించి కొద్దిరోజులుగా ఆసక్తి నెలకొంది.. తాజాగా యూనిట్ టైటిల్ వెల్లడికి ముహూర్తం ఖరారు చేసింది.. లెజండరీ నటుడు సూపర్‌స్టార్ కృష్ణజయంతి సందర్భంగా మే31న టైటిల్‌ను రివీల్ చేయ నున్నట్టు మేకర్స్ తెలిపారు.. కృష్ణ నటించిన ఆల్ టైం హిట్స్‌లో ఒకటైన మోసగాళ్లకు మోసగాడు. చిత్రాన్ని ఆయన జయంతి కానుగా మే 31న 4కెలో భారీసంఖ్యలో థియేటర్లలో విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే.. ఆసినిమా ప్రదర్శించనున్న అన్ని థియేటర్లలో ఎస్ఎంబి 28 చిత్రానికి సంబంధించి టైటిల్‌తో కూడిన గ్లింప్స్‌ను విడుదల చేయనున్నారు.. పైగా ఈ విడుదల కార్యక్రమం అభిమానుల చేతులమీదుగా జరగనుంది.. సంక్రాంతి కానుకగా 2024 జనవరి 13న ఈచిత్రం విడుదల కానుంది.. తమన్ సంగీతం అందిస్తున్నారు.

# సినీ ప్రేక్షకులందరికీ థాంక్స్

కేరళలో రీసెంట్‌గా ఇండస్ట్రీలో హిట్‌గా నిలబడిన చిత్రం 2018..ఈచిత్రం తాజాగా తెలుగులో విడుదలైంది... ప్రముఖ నిర్మాత బన్నీవాసు ఈ మూవీని తెలుగుప్రేక్షకులకు అందించారు. ప్రస్తుతం ఈచిత్రానికి అనూహ్య స్పందన లభిస్తోంది.. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. నిర్మాత ఎస్కెఎన్ మాట్లాడుతూ, బన్నీవాసు గారు ఈచిత్రానికి టవల్ వేశారని, దర్శకుడు జ్యూడ్‌గారు తెలుగులో ఒక సినిమా చేయాలని కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో అపర్ణ బాలమురళి, నిర్మాత బన్నీవాసు, దర్శకుడు జ్యూడ్ అంటోనీ, హీరో టోవినో థామస్ మాట్లాడారు.



# బిగ్గెస్ట్ హిట్ అవుతుంది: సాయిధరమ్‌తేజ్

యంగ్ హీరో అశ్విన్‌బాబు హీరోగా అనిల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీవిఘ్నేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై గంగపట్నం శ్రీధర్ నిర్మిస్తున్న చిత్రం హిడింబ.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈచిత్రం ట్రైలర్‌ను ప్రముఖ హీరో సాయిధరమ్‌తేజ్



విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు..హిడింబ ట్రైలర్ అదిరిపోయిందన్నారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ తెలిపారు..ఈసినిమా పెద్ద విజయం సాధించాలని అన్నారు. కార్యక్రమంలో హీరో అశ్విన్‌బాబు, నందిత శ్వేత, దర్శకుడు అనిల్ తదితరులుమాట్లాడారు.త్వరలో ఈచిత్రం విడుదలతేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'చక్రవ్యూహం' ట్రైలర్ రిలీజ్



మెగా హీరో సాయిదరమ్‌తేజ్ విరూపాక్షతో సంచలన విజయం సాధించింది.. ప్రస్తుతం తన తదుపరి చిత్రాలపై ఫోకస్ పెట్టారు.. తాజాగా మరో చిత్రం చక్రవ్యూహం..ట్రైలర్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు.. విలక్షణ పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నఅజయ్ ఈసినిమాలో ప్రధానపాత్రలోనటించారు.. మిస్టరీ క్రైమ్ నేపథ్యంలో సాగే ఈ కథను మధుసూదన్ దర్శకత్వంలో శ్రీమతి సావిత్రి సహస్ర క్రియేషన్స్ బా న్యరోపై నిర్మించారు.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసు కుంది.. జూన్ 2నథియేటర్లలో ఈచిత్రం విడుదల కానుంది.. భరత్ సంగీతం అందిస్తున్నారు.

# 'అలా నిన్ను చేరి'



దినేష్ తేజ్, హెబ్బాపటేల్ , పాయల్ రాధాకృష్ణ ప్రధానపాత్రల్లో రాబోతున్న చిత్రం అలా నిన్ను చేరి... విజయ్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో రాబోతున్న ఈచిత్రంతో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. ఈసినిమాను కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్నారు.. తాజాగా ఈ మూవీకి సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. షూటింగ్ ఇటీవలే పూర్తయింది ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. ఈసినిమాను ఎక్కడా రాజీపడకుండా మేకర్స్ రూపొందించారు.. కుటుంబ సమేతంగా చూడదగ్గ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అవుతుందని మేకర్స్ చెబుతున్నారు.. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.


# ఆర్.నారాయణమూర్తి 'యూనివర్సిటీ'



స్నేహ చిత్ర పిక్చర్స్ బా న్యర్‌లో పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో తెర కెక్కినచిత్రం యూని వర్సిటీ.. ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది.. జూన్9న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్‌కానుంది.. ఈసందర్భంగా నారాయణ మూర్తి మాట్లాడారు.. టెన్త్ పరీక్ష పేపర్ లీకేజీలు, గ్రూప్ 1,2 వంటి ఉద్యోగ పరీక్ష ల్లోనూ పేపరు లీకేజీలు ఇలా అయితే విద్యార్థుల భవిష్యత్ ఏం కావాలి? అన్నారు. విద్యావ్యవస్థ,ఉద్యోగ వ్యవస్థ నిర్వీర్యం కావాలా? కాకూడదని అన్నారు.. మనది ఉద్యోగ భారతం కావాలని చాటి చెప్పే చిత్రమన్నారు.,

# 'ప్రతాని'కి అభినందనలు





తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారంతో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్‌కామర్స్ ఆధ్వర్యంలో టిఎఫ్‌సిసి నంది అవార్డులు సౌత్ ఇండియా-2023 వేడుకలు ఆగస్టు 12న దుబాయ్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లోఘనంగా నిర్వహించబోతున్నారు.. ఈసందర్భంగా స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు, మా అధ్యక్షుడు మంచు విష్ణు అభినందలు తెలిపారు..



న్యూ ఫోటో షూట్ సన్నీలియోన్

# బ్రిజ్‌భూషణ్ మాటలు అర్థం లేనివి..

## అతన్ని అరెస్టు చేయాలి:

## రెజ్లర్లకు రామ్‌దేవ్ బాబా సపోర్ట్



**న్యూఢిల్లీ, మే 27:** లైంగిక వేధింపుల ఆరోపణలపై భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్) అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలంటూ గత కొంతకాలంగా స్టార్ రెజ్లర్లు ఢిల్లీలో నిరసన కొనసాగిస్తున్నారు. తాజాగా దీనిపై ప్రముఖ యోగా గురువు రామ్‌దేవ్ బాబా స్పందించారు. కుస్తీ యోధులకు తన మద్దతు ప్రకటించారు. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ రెజ్లర్లు దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలుపుతున్నారు. ఈ పరిస్థితి రావడం సిగ్గుచేటు. వేధింపులకు పాల్పడే వ్యక్తుల్ని వెంటనే అరెస్టు చేసి, జైల్లో పెట్టాలి. ఆ వ్యక్తి మహిళల గురించి చెత్తగా మాట్లాడుతున్నాడు. అతడి తీరు ఖండించదగినది అని అన్నారు. అలాగే ఢిల్లీ పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ, ఇంకా అరెస్టు చేయకపోవడంపై మీడియా ప్రశ్నించగా, తాను కేవలం ప్రకటనలు మాత్రమే చేయగలనని, అతడిని జైల్లో పెట్టే అధికారం లేదని బదులిచ్చారు. నేను అన్ని ప్రశ్నలకు రాజకీయంగా బదులివ్వగలను, నేనేమీ మానసిక వికలాంగుడిని కాదు. దేశం పట్ల నాకో విజన్ ఉంది. నేను రాజకీయంగా ఏదైనా ప్రకటనలు చేస్తే, అవి ఎన్నో మలుపులు తిరుగుతాయి అని బాబా వ్యాఖ్యానించారు.

# ఉత్తర కొరియాలో రెండేళ్ల చిన్నారికి జీవితఖైదు

**ప్యాంగాంగ్, మే 27:** ఉత్తరకొరియా పేరు వింటేనే అందరిలో ఒకింత భయం పుట్టుకొస్తుంది. ఆ దేశ అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ తీసుకునే నిర్ణయాలు ఊహించడానికి కూడా అందని విధంగా దారుణంగా ఉంటాయి. ఆయనను వ్యతిరేకించేవారు లేకుండా ప్రశ్నించేవారిని, విమర్శించేవారిని ఎలా శిక్షిస్తారో అందరికీ తెలిసిందే. అయితే కిమ్ జోంగ్ ఉన్ తాజాగా తీసుకున్న నిర్ణయం వింటే ఎవరైనా నోరెళ్లబెట్టాల్సిందే. ఎందుకంటే ఉత్తరకొరియాలోని ఓ రెండేళ్ల చిన్నారిని అరెస్టు చేసి జీవితఖైదు విధించారు. ఈ ఘటన ఉత్తరకొరియాలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు సంచలనం రేపుతోంది. ఉత్తరకొరియాలో జరుగుతున్న అకృత్యాలపై అమెరికా విడుదల చేసిన నివేదికలో ఈ విషయం బయటపడింది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ తీసుకునే నిర్ణయాలు, విధించే శిక్షల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. చిన్న చిన్న నేరాలకే అక్కడ ప్రాణాలు తీసే శిక్షలు విధిస్తారనే విషయం ప్రపంచదేశాలకు తెలుసు. తాజాగా కిమ్ సర్కారు తీసుకున్న అరాచక నిర్ణయం ఒకటి బయటికి వచ్చింది. క్రైస్తవులపై ఉత్తరకొరియా ప్రభుత్వం చేస్తున్న ఆగడాల గురించి అమెరికా విదేశాంగ శాఖ తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. క్రైస్తవులు తమ పవిత్ర గ్రంథంతో కనిపిస్తే అక్కడ కఠిన శిక్షలు విధిస్తున్నారని అందులో తెలిపింది. అందులో భాగంగానే ఓ రెండేళ్ల చిన్నారికి జీవితఖైదు విధించినట్లు ఆ నివేదిక వెల్లడించింది. అమెరికా విదేశాంగ శాఖ ఇటీవల అంతర్జాతీయ మత స్వేచ్ఛ 2022 పేరుతో ఒక నివేదిక విడుదల చేసింది. ఉత్తర కొరియా ప్రభుత్వం అక్కడి ప్రజలపై పాల్పడుతున్న దారుణాలను అందులో వెల్లడించింది. ఇతర మతాల వారి పట్ల కిమ్ ప్రభుత్వం అమానవీయంగా ప్రవర్తిస్తోందని తెలిపింది. ఇప్పటివరకు అక్కడ దాదాపు 70 వేల మంది క్రైస్తవులను జైలుకు పంపినట్లు నివేదిక పేర్కొంది. ఇందులో ఓ రెండేళ్ల చిన్నారి కూడా ఉన్నట్లు తెలపడం ఇప్పుడు అంతర్జాతీయంగా సంచలనంగా మారింది. మత గ్రంథాన్ని కలిగి ఉండటం, మతపరమైన కార్యకలాపాలకు పాల్పడ్డారన్న అభియోగాలతో 2009లో ఆ చిన్నారి కుటుంబాన్ని అరెస్టు చేశారు. ఆ తర్వాత రెండేళ్ల చిన్నారి సహా కుటుంబ సభ్యులందరికి జీవిత ఖైదు విధించినట్లు అమెరికా విదేశాంగశాఖ నివేదిక వెల్లడించింది. మతపరమైన కార్యకలాపాలకు యత్నించినందుకు గాను అనేక మంది క్రైస్తవులను అరెస్టు చేసి పొలిటికల్ జైలు శిబిరాలకు తరలించారని నివేదిక తెలిపింది. అయితే ఆ శిబిరాల్లో ఖైదీల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని వెల్లడించింది. అక్కడ ఉన్న ఖైదీలను శారీరకంగా హింసించడం, జీవించే హక్కును తిరస్కరించడం, పారదర్శక విచారణ జరపకపోవడం, లైంగిక వేధింపులకు పాల్పడటం వంటి అకృత్యాలు ఆ శిబిరాల్లో జరుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. 2021 డిసెంబర్‌లో కొరియా ఫ్యూచర్ అనే సంస్థ కూడా కిమ్ ఆగడాలపై ఓ నివేదిక విడుదల చేసింది.



ఉత్తరకొరియాలో మతస్వేచ్ఛను కోరుకునే వారు అత్యంత తీవ్రమైన వేధింపులను ఎదుర్కొంటున్నారని ఆ నివేదిక తెలిపింది. అత్యాచారం, అవయవాల దోపిడీ, హత్యలు గూఢచర్యానికి పంపించడం వంటి దారుణాలకు ఉత్తరకొరియా అధికారులు పాల్పడుతున్నారని పేర్కొంది.



## అమెరికాలో దీపావళి సెలవు: కాంగ్రెస్‌లో బిల్లు

**వాషింగ్టన్, మే 27:** అగ్రరాజ్యం అమెరికాలో దీపావళి పర్వదినానికి సెలవు ఇచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ వెలుగుల పండుగను సెలవు దినంగా ప్రకటించాలని ప్రతిపాదిస్తూ చట్టసభ్యురాలు గ్రేస్ మెంగ్ యుఎస్ కాంగ్రెస్ దిగువ సభ అయిన ప్రతినిధుల సభలో శుక్రవారం బిల్లును ప్రవేశపెట్టారు.' దీపావళి డే యాక్ట్' పేరుతో తీసుకొచ్చిన ఈ బిల్లును అమెరికా వ్యాప్తంగా పలు కమ్యూనిటీలు స్వాగతించాయి. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి దీపావళి చాలా ముఖ్యమైన రోజు. చీకటిపై వెలుతురు, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను నిర్వహించడం విశేషం. న్యూయార్క్‌లోని క్వీన్స్ ప్రాంతంలో పలు కమ్యూనిటీలు ఈ పండుగను వైభవంగా నిర్వహిస్తాయి. దీపావళిని ఫెడరల్ ప్రభుత్వ సెలవు దినంగా అధికారింకగా ప్రకటిస్తే, కుటుంబాలు కలిసి వేడుకలు చేసుకునేందుకు వీలుంటుంది. అంతేకాకుండా విభిన్న సంస్కృతులకు ప్రభుత్వం ఇచ్చే విలువను చాటుతుంది అని మెంగ్ తన బిల్లులో పేర్కొన్నారు. ఈ బిల్లు కాంగ్రెస్‌లో ఆమోదం పొంది, అధ్యక్షుడు సంతకం చేసిన తర్వాత అగ్రరాజ్యంలో దీపావళి సెవలు దినంగా ప్రకటించేందుకు వీలు లభిస్తుంది. అది జరిగితే, అమెరికాలో ఫెడరల్ గుర్తింపు పొందిన 12వ సెలవుగా దీపావళి నిలువనుంది. ఈ బిల్లును భారత సంతతి చట్టసభ్యులు, పలు కమ్యూనిటీల నేతలు స్వాగతిస్తున్నారు. కాగా దీపావళిని సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ 2021లోనూ యుఎస్ కాంగ్రెస్‌లో ఓ బిల్లును ప్రవేశపెట్టగా, పలు కారణాలతో అది కార్యరూపం దాల్చలేదు.

## మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో

# ఉగ్ర కుట్రను ఛేదించిన ఎన్ఐఏ

### 13 చోట్ల దాడులు.. ముగ్గురు నిందితులు అరెస్టు

**న్యూఢిల్లీ, మే 27:** మధ్యప్రదేశ్‌లో జబల్‌పూర్‌లోని 13 ప్రాంతాల్లో రాత్రివేళ ఎన్ఐఎ దాడులు నిర్వహించి ఐఎస్ఐఎస్‌తో సంబంధం ఉన్న ఓ ఉగ్రవాద వ్యవస్థను బట్టబయలు చేసి ముగ్గురిని అరెస్టు చేసింది. ఈ దాడులను ఉగ్రవాద వ్యతిరేక బృందం (ఎటిఎస్) సహకారంతో ఎన్ఐఎ నిర్వహించింది. ఈ దాడులు శుక్రవారం రాత్రి నిర్వహించారని, ఈ సందర్భంగా అరెస్టు చేసిన నిందితులను సయ్యద్ మమూర్‌అలీ, మహమ్మద్ అదిల్‌ఖాన్, మహమ్మద్ షహీద్‌గా గుర్తించారు. నిందితుల నుంచి అనేక ఆయుధాలు, మందుగుండు సామగ్రి, నేరారోపణ పత్రాలు, డిజిటల్ పరికరాలను జాతీయ విచారణ సంస్థ (ఎన్ఐఎ) స్వాధీనం చేసుకుంది. ఐఎస్ఐఎస్ అనుకూల కార్యకలాపాలకు పాల్పడుతున్న నిందితుడు అదిల్‌ఖాన్‌పై ఈ నెల 24న ఎన్ఐఎ కేసు నమోదు చేసింది. నిందితుడు అదిల్‌ఖాన్, అతడి అనుచరులు సామాజిక మాధ్యమాల ద్వారా ఐఎస్ఐఎస్ ప్రచారాన్ని వ్యాపింపజేస్తున్నారని ఎన్ఐఎ గుర్తించింది. అలాగే వీరంతా స్థానిక మసీదులు, ఇళ్లల్లో సమావేశాలు నిర్వహించడమే కాకుండా, దేశంలో ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడానికి ప్రణాళికలు, కుట్రలు చేస్తున్నారని శనివారం ఎన్ఐఎ ఒక ప్రకటనలో పేర్కొన్నది. ఈ ముగ్గురు నిందితులు తీవ్రమైన ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, జిహాద్ పేరిట హింసాత్మక చర్యలను చేపట్టాలని, వాటిని దేశంలో అమలు చేయాలని నిర్ణయించుకున్నారని ఎన్ఐఎ ఆ ప్రకటనలో పేర్కొన్నది. అంతేకాకుండా నిందితులు ఉగ్రకార్యకలాపాల కోసం నిధులను సమీకరించడం, ఐఎస్ఐఎస్ ప్రచార సమాగ్రిని సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాప్తి చేయడం, అందుకు యువతను ఈ ఉచ్చులోకి వారికి దేశానికి వ్యతిరేకంగా పనిచేసేలా ప్రేరేపిస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నది. అంతేకాకుండా ఉగ్రవాద కార్యకలాపాలు చేపట్టడమే లక్ష్యంగా నిందితులు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని సమకూర్చునేందుకు యత్నిస్తున్నట్లు ఎన్ఐఎ గుర్తించిందని ఆ ప్రకటనలో వివరించారు. నిందితుడు మమూర్ అలీ 'ఫిసబిల్లా' పేరుతో తన్‌జీమ్ అనే ఓ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నాడు. అదే పేరుతో ఓ వాట్సాప్ గ్రూప్‌ను నిర్వహిస్తూ తన అనుచరులతో కలిసి పిస్టళ్లలను సేకరించేందుకు యత్నిస్తున్నట్లు ఎన్ఐఎ పేర్కొన్నది. అలాగే జబల్‌పూర్‌లోని అక్రమంగా ఆయుధాలు సరఫరా చేసే వ్యక్తితో సంబంధాలు కొనసాగిస్తున్నట్లు ఎన్ఐఎ గుర్తించింది. ఐఎస్ఐఎస్‌కు తీవ్ర మద్దదారుడైన అదిల్ భావసారూప్యం కలిగిన జబల్‌పూర్‌కు చెందిన ఓ క్రియాశీలక గ్రూపు ఏర్పాటు చేసి ఆ గ్రూపు ద్వారా తాము లక్ష్యంగా చేసుకున్న వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎన్ఐఎ గుర్తించింది. జిహాద్ పేరిట దేశంలో హింసాత్మక చర్యలు చేపట్టడానికి స్థానికంగా ఓ సంస్థను ఏర్పాటు చేయడానికి అతడి అనుయాలు ప్రయత్నిస్తున్నారని ఎన్ఐఎ తెలిపింది. యువతను తన ఉగ్రమార్గంలోకి మళ్లించడానికి నిందితుడు ఖాన్ యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ చానళ్లను నిర్వహిస్తున్నాడని, అలాగే ఆయుధాలు, పిస్టళ్లు, గ్రెనేడ్లు, ఐఇడిలను సేకరించేందుకు యత్నిస్తూ దేశంలో ఉగ్ర దాడులకు షహీద్ అనే నిందితుడు యత్నిస్తున్నట్లు ఏజెన్సీ తెలిపింది.

# సిద్ధరామయ్య కీలక ఉత్తర్వులు వివాదాస్పదం - బిజెపి ఆందోళన

**బెంగళూరు, మే 27:** కర్ణాటకలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివాదాస్పద నిర్ణయాని తీసుకున్నారు. ఇది కాస్త రాజకీయ రంగు పులుముకొంది. ప్రతిపక్ష భారతీయజనతా పార్టీ విమర్శల దాడి మొదలుపెట్టింది. తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకు సిద్ధరామయ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామంటూ హెచ్చరించింది. గత ఏడాది జులైలో దక్షిణ కన్నడ జిల్లాలోని సుళ్య తాలుకా బెళ్లారపేటెలో దారుణ హత్యకు గురైన బిజెపి యువ మోర్చా నాయకుడు ప్రవీణ్ నెట్టారు భార్య నూతన్ కుమారిక బసవరాజ్ బొమ్మై ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చిన విషయం తెలిసిందే. బెంగళూరులో ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆమెకు గ్రూప్ సి హోదాతో ఉద్యోగాన్ని కల్పించింది. ఇది కాంట్రాక్ట్ ప్రాతిపదికన కల్పించిన ఉద్యోగం. ఈ ఉద్యోగాన్ని రద్దు చేసింది ప్రస్తుత ప్రభుత్వం. బొమ్మై ప్రభుత్వ హాయాంలో చోటు చేసుకున్న కొన్ని కీలకమైన కాంట్రాక్ట్ ఉద్యోగాలను తొలగించింది. కర్ణాటకలో ఇకపై కాషాయీకరణ ఉండబోదని, మోరల్ పోలిసింగ్ వ్యవస్థను కూడా రద్దు చేస్తున్నామంటూ ఇదివరకే సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే బొమ్మై ప్రభుత్వ హాయాంలో జరిగిన కొన్ని కీలక శాఖల్లో కాంట్రాక్ట్ ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. ఈ క్రమంలో ప్రవీణ్ నెట్టారు భార్య నూతన్ కుమార్ కూడా ఉద్యోగాన్ని కోల్పోయారు. ఇది కాస్త రాజకీయ రంగు పులుముకొంది. నూతన్‌కుమార్‌ని ప్రభుత్వం అన్యాయం చేసిందని, ఆమెను మళ్లీ ఉద్యోగంలోకి తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తోంది. పిఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభత్వం అండగా నిలుస్తోందంటూ ధ్వజమెత్తింది. ప్రవీణ్ నెట్టారును హత్య చేసిన పిఎఫ్ఐ కార్యకరతల ఒత్తిడితోనే సిద్ధరామయ్య ఈ నిర్ణయాన్ని తీసుకున్నారంటూ ఆరోపిస్తోంది. దక్షిణ కన్నడ జిల్లాలోని సుళ్య తాలూకా బెళ్లారపేటకు చెందిన ప్రవీణ్‌నెట్టార్ గత ఏడాది హత్యకు గురయ్యారు. స్థానికంగా పౌల్ట్రీ షాప్‌ను నిర్వహిస్తోన్న ఆయనను బైక్‌పై వెంటాడి మరీ నరికి చంపారు. అప్పట్లో ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది.

# ౯౬ యేళ్ల పాత పార్లమెంట్‌కు వీడ్కోలు

**న్యూఢిల్లీ, మే 27:** దేశ రాజధానిని 1911లో కోల్‌కతా నుంచి ఢిల్లీకి తరలించాలని బ్రిటిష్ ప్రభుత్వం కొత్త ఢిల్లీని ప్రత్యేకంగా నిర్మించింది. 1913లోనే కొత్త ఢిల్లీ ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఆ సమయానికి పార్లమెంటులాంటి ఆలోచనే ఆంగ్లేయులకు లేదు. గవర్నర్ జనరల్ నివాసంలోనే లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశమందిరం కూడా ఏర్పాటు చేస్తే సరిపోతుందని అనుకున్నారు. ఎందుకంటే కౌన్సిల్ చాలా చిన్నది. వేసవిలోనైతే సిమ్లాలోని వైస్రాయ్ లాడ్జ్‌లో సమావేశం నిర్వహించేవారు. చలికాలంలో ఢిల్లీలోని ప్రభుత్వ సెక్రటేరియట్ భవంతిలో భేటీ అయ్యేవారు. అందుకే పార్లమెంటుకు ప్రత్యేక భవంతి అనే ప్రస్తావన రాలేదు. కానీ 1918 మాంటెగు చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలతో చట్టసభల ప్రాధాన్యంతో పాటు సంఖ్యా పెరిగింది. ఎగువ, దిగువ సభలు అమల్లోకి వచ్చాయి. వీటి నిర్వహణతో పాటు సభ్యులు, పరిపాలన సిబ్బంది పెరిగారు. దీంతో బ్రిటిస్ ప్రభుత్వం రెండు ప్రతిపాదనలతో ముందుకొచ్చింది. ఒకటి షామియానాలో సభను నిర్వహించడం. రెండోది భవంతిని నిర్మించడం. షామియానా కింద నిర్వహిస్తే పరువు పోతుందనే ఉద్దేశంతో రెండో ప్రతిపాదనకే మొగ్గు చూపి 1921లో సెక్రటేరియట్ బిల్డింగ్‌లోనే ఓ భారీ ఛాంబర్ కట్టారు. అదే సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ తొలి భవంతి. ఇంతలో కొత్త ఢిల్లీ రూపశిల్పులైన బ్రిటిష్ ఆర్కిటెక్టులు ఎడ్విన్ ల్యూటెన్, హెర్బర్ట్ బేకర్‌లు ఎగువ, దిగువ చట్టసభలకు శాశ్వత భవన నిర్మాణాలను ప్రతిపాదించారు. ల్యూటన్ వృత్తాకారంలో, బేకర్ త్రికోణాకారంలో ప్రణాళికలు తయారుచేశారు. చివరకు ల్యూటన్ దానికే బ్రిటిష్ సర్కార్ మొగ్గు చూపింది. 1921 ఫిబ్రవరి 12న డ్యూక్ ఆఫ్ కానాట్ ప్రిన్స్ ఆర్థర్ కొత్త పార్లమెంటు భవనానికి శంకుస్థాపన చేశారు. ఆరేళ్లలో తయారైన ఈ భవనాన్ని 1927 జనవరి 19న అప్పటి భారత వైస్రాయ్ లార్డ్ ఇర్విన్ ప్రారంభించారు. ఆరు ఎకరాల విస్తీర్ణంలో 144 పిల్లర్లతో తయారైన ఈ అందమైన భవంతి మధ్యలో సెంట్రల్‌హాల్, దాని పక్కనే మూడు అర్ధవృత్తాకార ఛాంబర్లు, చుట్టూ ఉద్యానవనంతో ఆకట్టుకునేలా నిర్మించారు. ఈ భవంతి ఆకృతికి మధ్యప్రదేశ్‌లోని చౌసత్ యోగిని దేవాలయాకృతి స్ఫూర్తి అంటారు. ఆ కాలంలో ఈ పార్లమెంటు భవనం దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా అందరి దృష్టిని ఆకర్షించింది. సెంట్రల్ హాల్ చుట్టూ ఉండే ఒక ఛాంబర్‌లో సంస్థానాధీశుల సభ, మరోదాంట్లో స్టేట్‌కౌన్సిల్, మూడోదాంట్లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఉండేవి. ఈ లెజిస్లేటివ్ అసెంబ్లీలోనే 1929లో విప్లవకారుడు భగత్‌సింగ్, ఆయన సహచరుడు బతుకేశ్వర్‌దత్‌లు బాంబు విసిరి సంచలనం సృష్టించారు.



స్వాతంత్ర్యానంతరం బ్రిటిస్ నుంచి అధికార మార్పిడి ఈ పార్లమెంటులోనే జరిగింది. అంతేకాదు కొత్త ఏర్పాట్లు జరిగేదాకా సుప్రీంకోర్టు కూడా ఛాంబర్ ఆఫ్‌ప్రిన్సెస్‌నుంచే కార్యకలాపాలు నిర్వహించింది. యూపిఎస్సీ కార్యాలయం కూడా పార్లమెంటులోనే ఉండేది. స్థలాభావాన్ని అధిగమించటం కోసం 1956లో పాత పార్లమెంటులో మరో రెండు అంతస్తులు నిర్మించారు. అయినా స్థలం సరిపోక అవస్థలు పడేవారు. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమారి ఈ భవనం కన్నీరు కారుస్తోందని వాపోయేవారు. 2001లో పాకిస్థాన్ దన్నుతో లష్కరే తోయిబా తీవ్రవాదుల దాడిని ఎదుర్కొంది భవంతి.

# మరో 24 మందితో కర్ణాటక కేబినెట్ విస్తరణ

## మంత్రులకు శాఖల కేటాయింపు


**బెంగళూరు, మే 27:** కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సారథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ చేపట్టింది. కొత్తగా 24 మంది శాసనసభ్యులు మంత్రులగా ప్రమాణస్వీకారం చేశారు. బెంగళూరులోని రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమం ఆరంభమైంది. గవర్నర్ థాపర్‌చంద్‌గెహ్లాట్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సిద్ధరామయ్య, డికెశివకుమార్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తొలిదశలో వారిద్దరితో పాటు ఎనిమిదిమంది డాక్టర్‌జిపరమేశ్వర, కెహెచ్ మునియప్ప, కెజెజార్జ్, ఎంబిపాటిల్, సతీష్ జార్కిహోలి, ప్రియాంక్ ఖర్గే, రామలింగారెడ్డి, జమీర్ అహ్మద్‌ఖాన్ మంత్రలుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారికి శాఖలు ఇంకా కేటాయించలేదు. ఈ రోజు మంత్రివర్గాన్ని విస్తరించారు సిద్ధరామయ్య. కొత్తగా 24 మందిని తన కేబినెట్‌లోకి తీసుకున్నారు. సిద్ధరామయ్య, డికె శివకుమార్ సహా ఇదివరకే ప్రమాణం చేసిన ఎనిమిది మందిని పరిగణలోకి తీసుకుంటే మొత్తం మంత్రుల సంఖ్య 34కు చేరినట్లయింది.



మంత్రివర్గ విస్తరణలో సిద్ధరామయ్య, డికెశివకుమార్ వర్గానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇచ్చారు. ప్రమాణ స్వీకారం ముగిసిన కొద్దిసేపటికే వారికి శాఖలను కేటాయించారు. ఈ మేరకు సాధారణ పరిపాలన మంత్రిత్వశాఖ జిఓ జారీ చేసింది. ఆర్థిక మంత్రిత్వశాఖను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన వద్దే ఉంచుకున్నారు. ఈ శాఖను వేరే వారెవరికీ కేటాయించలేదు. పాలన సంస్కరణలు, సమాచారం, ఇంటెలిజెన్స్ విభాగాలు, ఎవరికీ కేటాయించని శాఖలు ముఖ్యమంత్రి ఆధీనంలోనే ఉంటాయి.

# భారత్‌లో కాంబోడియారాజు మూడురోజుల పర్యటన

**న్యూఢిల్లీ, మే 27:** కాంబోడియా రాజు నరోదామ్ సిహామోని భారత్‌లోమూడురోజులపర్యటనకు వస్తున్నారు. ఈనెల 29 నుంచి 31వ తేదీవరకూ ఆయన భారత్‌లోపర్యటిస్తారు. కాంబోడియా, భారత్‌లమధ్య దౌత్యసంబంధాలకు 70ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరుపుతున్న ఆయన పర్యటన ఇపుడు అత్యంతప్రాధాన్యతను సంతరించుకుంది.



విదేశాంగశాఖ కార్యదర్శి తూర్పుదేశాల వ్యవహారాల ప్రతినిధి సౌరభ్‌కుమార్‌మాట్లాడుతూ కాంబోడియన్ రాజుతోపాటు 27 మందిసభ్యులున్న ఉన్నతస్థాయి ప్రతినిధులబృందం, రాయల్‌ప్యాలెస్ మంత్రి, వియత్నాం సెనేట్ ఉపాధ్యక్షుడు, విదేశాంగశాఖ మంత్రి తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. 1952నుంచి ఈ రెండుదేశాలమధ్య దౌత్య సంబంధాలు కొనసాగుతున్నాయి. 70 ఏళ్లుపూర్తిచేసుకున్న సందర్భంగా ప్రధాని మోడీతో భేటీ కావడంతోపాటు అనేక కీలక అంశాలపై చర్చలుజరుపుతారని తేలింది. సుమారు 60 సంవత్సరాల తర్వాత మొదటిసారి కాంబోడియా రాజు పర్యటన జరుగుతోంది. ప్రస్తుతరాజు తండ్రి 1963లో భారత్‌ను సందర్శించిన తర్వాత ఆదేశంనుంచి రాజకుటుంబీకులెవరూ భారత్‌లో పర్యటించలేదు. రాష్ట్రపతిభవన్‌లో ఆయనకు అధికారిక లాంఛనాలతో స్వాగతం పలుకుతారు. 30వ తేదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చే విందులో ఆయన పాల్గొంటారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రులతో రాజు సమావేశాల్లో పాల్గొంటారు. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్, విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్‌లు కూడా కాంబోడియారాజును మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు. రాజ్‌ఘాట్‌లో మహాత్మాగాంధీ స్మృతివనం వద్ద కాంబోడియా రాజు నివాళులర్పిస్తారని విదేశాంగ ప్రతినిధి తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలు, ఆర్థికవనరులపరంగా రెండుదేశాలమధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నాయని విదేశాంగశాఖ వెల్లడించింది. ఆర్థికవృద్ధి, రక్షణ, భద్రత రంగాల్లో పరస్పరసహకారం ఇప్పటికీ కొనసాగుతోందని, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై పరస్పర అవగాహనతో ముందుకు పోతున్నట్లు కేంద్రం ప్రకటించింది. మానవ వనరుల వృద్ధి, సామర్థ్యం పెంపు అంశాలపైనా భారత్ కాండోడియాకు మద్దతిస్తోంది. కాంబోడియా అభివృద్ధి ప్రాజెక్టులకు భారత్ రాయితీతోకూడిన రుణాలు, విద్యార్థులకు ఉపకారవేతనాలు కూడా ఇస్తోంది. ప్రాచీన దేవాలయాలు అంగ్‌కార్‌వాట్, టాప్రోహ్మ్, ప్రీవిహార్ వంటి వాటి పునరుద్ధరణ, ఆధునీకరణకు భారత్ సహకారం అందిస్తోంది. భారత్ 1.5 మిలియన్ డాలర్ల నిధులు మైనింగ్ యంత్రాల కొనుగోలుకు గ్రాంట్ ఇచ్చింది. 50 మిలియన్ డాలర్లను రక్షణరంగ కొనుగోళ్లకుగాను ఎల్ఓసి ఇచ్చింది. రెండు దేశాల మధ్య వాణిజ్యం ఈ ఆర్థిక సంవత్సరంలో 366 మిలియన్ డాలర్లుగా ఉందని అంచనా. కాంబోడియాలో పెట్టుబడులుకూడా 11.5 కోట్ల డాలర్లుగా ఉంది. ఫార్మా, ఆటోమొబైల్స్, మైనింగ్ రంగాల్లో పెట్టుబడులు ఎక్కువ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 424, మృతులు ఇద్దరు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,89,341

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 424 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,89,341కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,52,223మంది కోలుకోగా 5259 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,859కి చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,110కి చేరగా, 80,20,185మంది వరకు కోలుకున్నారు. 1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,05,740కి చేరింది. అందులో 68,31,785మంది కోలుకున్నారు. 71,924మంది మరణించారు.

## రాష్ట్రం మీదుగాహైదరాబాద్-కటక్‌లమధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

### - మరికొన్ని రైలు సర్వీసులు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 27 ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్- కటక్- హైదరాబాద్‌ల మధ్య వేసవి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి కటక్ వెళ్లే నెంబర్ 07165 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 30, జూన్ 06, 13, 20, 27 తేదీల్లోమంగళ వారం రాత్రి 8:10 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి, బుధవారం సాయంత్రం 5:45 గంటలకు కటక్ చేరు కుంటుంది. తిరుగు ప్రయాణంలో కటక్ నుంచి హైద రాబాదకు బయల్దేరే నెంబర్ 07166 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 31, జూన్ 07, 14, 21, 28 తేదీల్లో ప్రతి బుధవారం రాత్రి 10:30 గంటలకు కటక్ నుంచి బయల్దేరి, గురువారం రాత్రి 9:00 గంటలకు హైదరాబాద్ చేరుకు టుంది. మార్గమధ్యంలో, సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాల గూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూ రు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దు వ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పల స, బరంపురం, ఖుర్దారోడ్, భువనేశ్వర్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇల్లు వేలం!

**కీవ్, మే 27: రష్యా,** ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై ఏడాదిన్నర కావస్తోంది. ఇప్పటివరకు ఇరు దేశాలు భీకరంగా పోరాటం సాగిస్తున్నాయి. యుద్ధంలో రష్యా బలగాలకు ఉక్రెయిన్ నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురుకావడంతో అలవోకగా విజయం సాధించవచ్చన్న పుతిన్ ఆకాంక్షలు నెరవేరలేదు. దీనికి తోడు యుద్ధాన్ని ఖండిస్తూ ప్రపంచదేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో పుతిన్ ఒంటరి వాడయ్యాడు. ఆర్థికంగానూ రష్యా తీవ్ర ఇబ్బందులు పడుతోంది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రష్యా విరాళాలు సేకరిస్తోంది. ఇందులో భాగంగా ఉక్రెయిన్‌కు చెందిన వారి ఆస్తులను విక్రయించడం ప్రారంభించింది. వీటిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ నివాసం కూడా ఉండటం గమనార్హం. ఉక్రెయిన్ ఆధీనంలో ఉన్న క్రిమియా ప్రాంతాన్ని 2014లో రష్యా దళాలు ఆక్రమించుకున్నాయి. ప్రస్తుతం రష్యా విక్రయించాలని భావిస్తున్న జెలెన్‌స్కీ నివాసం ఈ క్రిమియా ప్రాంతంలోనే ఉంది. అందుకే పుతిన్ ఈ సాహసం చేస్తున్నారు. క్రిమియాను ఆక్రమించుకున్న రష్యా దాన్ని పాలించేందుకు క్రిమియాకు చెందిన నేతను నియమించింది. ప్రస్తుతం ఆ క్రిమియా నేత విడుదల చేసిన వీడియోపై అంతర్జాతీయ మీడియా సంస్థ ఓ కథనాన్ని వెలువరించింది. క్రిమియాలో ఉక్రెయిన్ ఆస్తులను జాతీయ చేయాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ నిర్ణయించినట్లు ఆ కథనంలో పేర్కొంది. ఉక్రెయిన్ వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలకు చెందిన 57 ఆస్తులను జాతీయం చేయాలని స్థానిక ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వీడియోలో వెల్లడించారు. క్రిమియాలో ఉన్న ఆస్తులన్నింటిపైనా స్థానిక ప్రభుత్వానికే హక్కులు ఉంటాయని స్పష్టం చేశారు. క్రిమియాలో రష్యా శత్రువులకు ఆస్తులు ఉండకూడదని పేర్కొన్నారు. 2013లో క్రిమియాలోని తీరప్రాంతమైన లివాడియాలో జెలెన్‌స్కీ ఓ ఇంటిని కొనుగోలు చేశారు. దాన్ని ఆయన భార్య ఒలెనా జెలెన్‌స్కా పేరు మీదరిజిస్ట్రేషన్‌చేయించారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో నివసించే జెలెన్‌స్కీ అప్పుడప్పుడూ విడిది కోసం క్రిమియాలోని ఇంటికి వెళ్లేవారు. క్రిమియాను రష్యా ఆక్రమించిన తర్వాత అక్కడికి వెళ్లడం సాధ్యం కాకపోవడంతో ఆ ఇల్లు ప్రస్తుతం ఖాళీగానే ఉంది. ప్రస్తుతం దాని విలువ రూ.6.5 కోట్లకు పైగా ఉంటుందని అంచనావేశారు. జెలెన్‌స్కీ ఇంటితోపాటు మొత్తం 57 ఆస్తులను వేలం వేయనున్నారు. వాటి విక్రయం ద్వారా వచ్చిన నిధులను రష్యా ప్రారంభించిన ప్రత్యేక సైనిక చర్య కోసం వినియోగించనున్నట్లు తెలిపారు.



# విపక్షాల బాయ్‌కాట్ నిర్ణయానికి నేను వ్యతిరేకం

## ఆజాద్‌పార్టీ చీఫ్ గులాంనబీ ఆజాద్



**రాజౌరి(కాశ్మీర్), మే 27:** పార్లమెంటునూతన భవన ప్రారంభోత్సవానికి 20 విపక్షాలు హాజరుకాకూడదన్న నిర్ణయం సమంజసం కాదని మాజీ కేంద్ర మంత్రి ప్రగతిశీల ప్రజాస్వామ్య ఆజాద్‌పార్టీ చీఫ్ గులామ్‌నబీ ఆజాద్ పేర్కొన్నారు. తానుకాని ఢిల్లీలో ఉండి ఉంటే కచ్చితంగా ప్రారంభోత్సవానికి హాజరయి ఉండేవాడినని చెప్పారు. ప్రతిపక్షాలు కూడా రికార్డు వ్యవధిలో ఈ పార్లమెంటు భవనం పూర్తిచేయడంపై ప్రభుత్వాన్ని ప్రశంసించాల్సింది పోయి బాయ్‌కాట్‌చేయడం సరైన నిర్ణయం కానేకాదని అన్నారు. విపక్షాలు బాయ్‌కాట్‌నిర్ణయానికి తాను పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిగా ఉన్న కాలంనుంచి కూడా పార్లమెంటుకు కొత్త భవనం అవసరమని ప్రతిపాదించామని, 23 ఏళ్లక్రితం తాము కావాలనుకున్న భవనం ఇపుడు తమ కలలు సాకారం అయ్యాయన్నారు. అప్పటిప్రధాన మంత్రి పివి నరసింహారావు, శివరాజ్‌పాటిల్‌లతో చర్చించానని అన్నారు. ఒక మ్యాప్‌ను కూడా రూపొందిం చామని, అయితే పనులు మాత్రం ముం దుకు సాగలేద న్నారు. అతి పెద్ద పార్లమెంటు భవన సముదాయం రికార్డు కాలంలో పూర్తి చేయడం అందరూ ప్రశంసించాల్సిన విషయమన్నారు. ఎంపిలు కూడా పెరుగుతున్నారని, పాత భవనం ఎటూ సరిపోవడం లేదన్నారు. పార్లమెంటుభవనాలు వంటి వాటి నిర్మాణాలు సహజం గానే సుదీర్ఘ వ్యవధిలో నిర్మాణం అవుతాయని, అటువంటిది రికార్డు కాలంలో నిర్మించారని ఆజాద్ పేర్కొన్నారు. పార్లమెంటుభవనాన్ని ఎవరు ప్రారంభిస్తారన్నది ముఖ్యం కాదని, ప్రజలసమస్యలకు సంబంధించి విపక్షాలు లేవనెత్తాలని పేర్కొన్నారు. బిజెపియే రాష్ట్రపతి అభ్యర్థిగా ద్రౌపదిముర్మును ప్రతిపాదించిందని, విపక్షాలు అంతగౌరవమే ఉంటే ఆమెపై పోటీకి అభ్యర్థిని ఎందుకు దించారని ఆజాద్ ప్రశ్నిం చారు. అర్థం పర్థంలేని అంశాలను విపక్షాలు లేవనెత్తుతున్నాయన్నారు.



# ధోనీ వర్సెస్ పాండ్యా

## తుదిపోరులో విజేత ఎవరు?

### నేడు అహ్మదాబాద్‌లో ఫైనల్‌మ్యాచ్

**అహ్మదాబాద్:** రెండునెలలుగాక్రికెట్ అభిమానులను ఎంతో అలరించిన ఐపిఎల్ 2023 16వ సీజన్ ముగింపుదశకు చేరింది. విజేతను వెల్లడించే మహాసమరం నరేంద్రమోడీ స్టేడియంలో జరగబోతోంది. దిగ్గజ టీమ్‌లు చెన్నై సూపర్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ రెడీ అయ్యాయి. ఐదోసారి కప్‌గెలిచి ధోనీసేన ముంబయి రికార్డును సమంచేయాలనిచూస్తోంది. వరుసగా రెండోసారి కప్ గెలిచేందుకు హార్ధిక్‌సేన పట్టుదలతో ఉంది. గతసీజన్‌లో నిరాశపరిచిన చెన్నై జట్టు ఈసారి అనూహ్యంగా పుంజుకుందంటే అందుకు ధోనీయే కాలరణం. తనదైన వ్యూహాలతో జట్టును విజయపథంలో నడిపించాడు. లీగ్‌దశలో రెండోస్థానంలో నిలిచిన ఆజట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు వచ్చింది. టైటిల్‌కు అడుగుదూరంలో నిలిచింది. రుతురాజ్ గైక్వాడ్, దేవన్‌ఖ కాన్వేల ఓపెనింగ్ భాగస్వామ్యమే చెన్నైకి అతిపెద్ద బలం. ఫైనల్‌లో గెలిచేందుకు ఈజంట మరోసారి అద్భుత ఆటను చూపించాలి. శివమ్‌దూబె రవీంద్రజడేజా, రహానెలతో మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంది. ఫినిషర్‌గా ధోనీ సత్తాచాటేందుకు ఎప్పుడూ సిద్దంగానే ఉంది. క్వాలిఫయర్‌లో గుజరాత్‌ను ఓడించినా జట్టును తక్కువగా అంచనావేయలేం. షమీ మోహిత్‌శర్మ, ఆఫ్ఘాన్‌స్పిన్‌ద్వయం రషీద్‌ఖాన్, నూర్‌అహ్మద్‌ల బౌలింగ్ ఎదుర్కొనేందుకు మంచి ప్రణాళికలు అత్యవసరం. ఇక అరంగేట్రం సీజన్‌నుంచి ఇప్పటివరకూ అన్నివిభాగాల్లో రాణిస్తున్న గుజరాత్ జట్టు క్వాలిఫయర్‌వన్‌లో చెన్నైపైఓడిపోయినా తిరిగిపుంజుకుని అదే జట్టుతో ఫైనల్‌కు సిద్ధం అయింది. సులువుగా శతకాలు చేస్తూ రికార్డులు చెరిపేస్తూ మంచి ఫామ్‌లో ఉన్న గిల్‌మరోసారి రాణిస్తే ఫైనల్‌లో తిరుగుండదు. ఇక వృద్ధిమాన్ సాహాకూడా సహకరిస్తున్నాడు. ముంబయి మ్యాచ్లఓ సాయిసుదర్శన్‌కూడా మంచి ట్యాలెంట్‌చూపాడు. విజయ్‌శంకర్, హార్ధిక్ పాండ్యకూడా విజయాల్లో భాగంగా ఉన్నాడు. గుజరాత్ బౌలింగ్ దాడి మెరుగ్గాఉంది. పర్పుల్‌క్యాప్‌రేసులో జిటి బౌలర్లే ఉన్నారు. షమీ 28 వికెట్లు, రషీద్‌ఖాన్ 27 వికెట్లు, మోహిత్‌శర్మ 24 వికెట్లతో ఈరేసులో ఉన్నారు. ఇక ముంబయితో మ్యాచ్‌లో మోహిత్‌శర్మ ఐదు వికెట్లతో సత్తా చూపించాడు. అరెంజ్‌క్యాప్ ఎటూ 851పరుగులతో శుభ్‌మన్‌గిల్‌వద్దనే ఉంది. అరంగేట్రం సీజన్‌తరహాలోనే గుజరాత్ ఈసీజన్‌లో సత్తాచూపింది. పదివిజయాలతో పాయింట్లపట్టికలోఅగ్రస్థానంలోనిలిచి ప్లేఆఫ్స్‌కు దూసుకొచ్చింది. చెన్నైతో తొలిక్వాలిఫయర్ ఓడినా రెండో క్వాలిఫయర్‌లో ముంబయి ఇండియన్స్‌ను చిత్తుచేసింది. ఇక చెన్నై క్వాలిఫయర్‌లో జిటిని ఓడించి టోర్నీ విజేత తన లక్ష్యంగా చాటిచెప్పింది. ఈసీజన్‌లో తొలిమ్యాచ్ గుజరాత్, చెన్నై జట్లమధ్యనే జరిగింది. అలాగే ఇపుడు ఫైనల్ మ్యాచ్‌కూడా ఈ రెండుజట్లమధ్యనే సాగుతోంది. ఎవరు వజిఏతగా నిలిచినా ఈసీజన్‌లో ఎన్నో అద్భుతఘట్టాలు ఆవిష్కృతం అయ్యాయని చెప్పగలం.

## అట్టహాసంగా ఐపిఎల్‌ముగింపు వేడుకలు

**అహ్మదాబాద్:** ఐపిఎల్ ఫైనల్ వేడుకలను బిసిసిఐ అట్టహాసంగా ముగించేందుకు సన్నాహాలు చేసింది. సుమారు రెండునెలలపాటుసాగిన ఈ టోర్నీ ఇక ఫైనల్‌మ్యాచ్‌తో ముగుస్తుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో ఈ వేడుకలను అదిరిపోయేలా నిర్వహించాలనిచూస్తున్నారు. గత ఏడాది ఇదే స్టేడియంలో ఐపిఎల్ 15 ఫైనల్‌జరిగింది. రాజస్థాన్‌రాయల్స్, గుజరాత్ టైటాన్స్‌మధ్య పోరులో గుజరాత్ జట్టు గెలిచింది. ఈ వేడుకల్లో ప్రముఖ సంగీతకారుడు ఎఆర్‌రెహ్మాన్, బాలివుడ్ నటుడు రణ్‌వీర్‌సింగ్‌లు స్టేడియంలోని ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించారు. ఈ ఏడాది వేడుకలకు కూడా వారినిరప్పించేందుకు బిసిసిఐ ప్రయత్నిస్తోంది. ఇప్పటివరకూ అయితే స్పష్టత రాలేదు. ఇక 16వ సీజన్ ఆరంభ వేడుకల్లో అరిజిత్‌సింగ్, తమన్నాభాటియా, రష్మిక మందన్నా ప్రేక్షకులను అలరించారు. ఐపిఎల్‌ముగింపు వేడుకలకు కనీవినీ ఎరుగనిరీతిలో సెలబ్రిటీలను తీసుకురావాలని ఇపుడు బిసిసిఐ యోచిస్తోంది. అయితే ఎవరెవరు హాజరవుతారన్నది మాత్రం నిర్ధారణకాలేదు.ర్యాపర్స్ కింగ్ వివియన్ డివిన్,న్యక్లెయ ఉదయన్‌సాగర్, కింగ్ అర్పన్‌కుమార్ చండెల్‌లతోపాటు తెలుగు ప్రేక్షకులకు పరిచయమయమైన జొనితా గాంధీలు కూడా వస్తున్నారు. గల్లీర్యాప్‌ద్వారా డివిన్ గుర్తింపుపొందాడు. ముగింపు వేడుకలు మ్యాచ్‌ప్రారంభానికి ముందే జరుగుతాయి. కానీ ఈసారి మ్యాచ్‌ప్రారంభానికి ముందు కొన్ని ఇన్నింగ్స్ తర్వాత కొన్ని ప్రదర్శనలు ఉంటాయి. తొలుత డివిన్, న్యూక్లెయర్‌లప్రదర్శన ఆ తర్వాత కింగ్, జొనితా గాంధీలు మరో ఇన్నింగ్స్‌తర్వాత అలరిస్తారు.

## వర్షం వస్తే ఫైనల్ విజేత ఎలా?

### నేటి ఫైనల్‌మ్యాచ్‌పై నెటిజన్ల శోధన

**అహ్మదాబాద్:** ఐపిఎల్ సీజన్ ముగింపుదశకు చేరింది. ఆదివారం నగరంలోని నరేంద్రమోడీ స్టేడియం వేదికగా రాత్రి 7.30 గంటలకు ఐపిఎల్ చివరిమ్యాచ్ ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ తలపడుతున్నాయి. ఎవరు గెలిస్తే వారిదే ట్రోఫీకైవసం అవుతుంది. క్వాలిఫయర్ వన్ మ్యాచ్‌లో గుజరాత్‌పై గెలిచి చెన్నైటీమ్ ఫైనల్‌కు చేరుకోగా, ముంబయి ఇండియన్స్‌ను క్వాలిఫయర్2లో ఓడించి తుదిపోరుకు గుజరాత్ టైటాన్స్ అర్హత సాధించింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ చెన్నై జట్లు ఢీకొడం ఇది మూడోసారి. ఇప్పటికే చెరొక మ్యాచ్‌లో గెలిచాయి. అహ్మదాబాద్‌పరిసరాల్లో ఆదివారం వర్షం పడే సూచనలున్నాయి. మ్యాచ్‌జరిగే సమయంలో వర్షం 20శాతం మాత్రమే ఛాన్స్‌అని వాతావరణ శాఖ చెపుతోంది. కానీ ముంబయి గుజరాత్‌మ్యాచ్‌కు వర్షం కొంత అంతరాయం కలిగించింది. సుమారు 45 నిమిషాలు టాస్ ఆలస్యంగా వేసారు. అలాగే గేమ్‌ని కూడా అరంగట ఆలశ్యంగాప్రారంభించారు. 20 ఓవర్ల మ్యాచ్‌జరిగి గుజరాత్ మ్యాచ్ విన్నర్‌గా నిలిచింది. ఫైనల్‌మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగిస్తే పరిస్థితి ఏమిటన్న అంశంపై అంచనాలు జోరందుకున్నాయి. వర్షంతో 20 ఓవర్ల ఆట సాధ్యం కాకపోతే కనీసం ఐదు ఓవర్ల గేమ్‌ను ఆడిస్తారు. అలాకూడా సాధ్యపడకపోతే లీగ్‌దశలో మెరరగైన ప్రదర్శన చూపించిన గుజరాత్ టైటాన్స్ టీమ్ విజేతగా నిలుస్తుంది. ఐపిఎల్ 2022సీజన్‌లో గుజరాత్ జట్టు విజేతగా నిలిచింది. మబరోవైపు చెన్నై సూపర్‌కింగ్స్‌కూడా ఇప్పటికే నాలుగు సార్లు టైటిల్ గెలిచింది.



## మొన్న రాహుల్... నిన్న ఇషాన్ కిషన్

### డబ్ల్యుటిసి ఫైనల్‌కు గాయాల బెడద

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ లీగ్‌ముగిసిన కొన్ని రోజుల్లోనే టీమిండియా ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడుతోంది. ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య ఈ మ్యాచ్ జరుగుతుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌కోసం ఇప్పటికే ఇరుదేశాలు తమ టీమ్‌లను ప్రకటించాయి. రోహిత్‌శర్మ సారథ్యంలో టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్స్‌లో ఆడుతుంది. ఇప్పటికే స్టార్‌ప్లేయర్ విరాట్‌కోహ్లీ మహ్మద్‌సిరాజ్‌సహా కొందరుక్రికెటర్లు లండన్‌చేరుకున్నారు.ఐపిఎల్‌పూర్తయితే అంతా ఈ మ్యాచ్‌కోసం వెళతారు. ఈమ్యాచ్‌కు ముందు భారత్‌జట్టును గాయాల బెడద వేధిస్తోంది. ఇప్పటికే ప్రధానపేసర్ బుమ్రా బ్యాటర్ కెఎల్‌రాహుల్ దూరం అయ్యారు. కొందరు పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించాల్సి ఉంది. ఈపరిస్థితుల్లో డబ్ల్యుటిసి ఫైనల్‌కుప్రకటించిన జట్టులో ఉన్న ఇషాన్‌కిషన్‌కూడా గాయపడటం టీమ్‌మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. క్వాలిఫయర్‌టు మ్యాచ్‌లో ఎడమచేతివాటం బ్యాటర్ ఇషాన్‌కిషన్ గాయపడ్డాడు. గుజరాత్ బ్యాటింగ్ సమయంలో 16వ ఓవర్ పూర్తయినత ర్వాతస్ట్రైకింగ్ ఎండ్‌వైపు వెళుతున్న కిషన్‌ను అనుకోకుండా ముంబయి పేసర్‌క్రిస్ జోర్డాన్ ఢీకొట్టాడు. క్యాప్‌తలపైకి ఎత్తేందుకు జోర్డాన్‌చేయిపైకి ఎత్తగా అటుగా వస్తున్న కిషన్ కంటికి బలంగా తాకింది. దీనితో కిషన్ మళ్లీ మైదానంలోకనిపించలేదు. ఇక గాయపడిన కెఎల్‌రాహుల్‌స్థానంలో ఫైనల్‌కు కిషన్‌ను ఎంపికచేస్తే ఆతడుసైతం గాయాలబారినపడ్డాడు. గాయం తీవ్రతపై పూర్తిసమాచారం వచ్చాకే కిషన్ లండన్ వెళతాడని అంచనా. కాగా ఈ టెస్ట్‌ఫైనల్‌కోసం టీమిండియాలో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛటేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్యా రహానె, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్, ఇషాన్‌కిషన్‌లను ఎంపికచేసిన సంగతితెలిసిందే. స్టాండ్‌బై ప్లేయర్లుగా రుతురాజ్ గైక్వాడ్, ముఖేష్‌కుమార్,సూర్యకుమార్ యాదవ్‌లను సెలక్టర్లు ఎంపికచేసారు.

## విజేతకు రూ.20 కోట్లు ప్రైజ్‌మనీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వజిఏతగా నిలిచిన జట్టుకు రూ.20 కోట్ల నగదు బహుమతి దక్కుతోంది. రన్నరప్‌గా నిలిచిన టీమ్‌కు రూ.13 కోట్లు అందచేస్తారు. క్వాలిఫయర్‌దశలో నిష్క్రమించిన ముంబయి, లక్నో జట్లకు కూడా క్యాష్‌ప్రైజ్ దక్కుతుంది. క్వాలిఫయర్2లో ఓడి టోర్నీనుంచి నిష్క్రమించిన ముంబయి ఇండియనన్స జట్టుకు రూ ఏడు కోట్లు, ఎలిమినేటర్‌లో పరాజయం పాలయిన లక్నోసూపర్‌జెయింట్స్‌కు రూ.6.5 కోట్లు అందనున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2023 ఎడిషన్‌కోసం మొత్తంగా రూ.46.5 కోట్లు కేటాయించారు. అందులోభాగంగా ఐపిఎల్ 16వ సీజన్‌లో ఏఏ టీమ్‌కు ఎన్నికోట్లు దక్కుతాయన్న వివరాలు కూడా వెల్లడి అయ్యాయి.

సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ హోల్డర్ ఎక్కువ పరుగుల వీరుడికి రూ.15 లక్షలు, అత్యధిక వికెట్లు తీసిన క్రికెటర్ పర్పుల్‌క్యాప్ హోల్డర్‌కు రూ.15 లక్షలు, సూపర్‌స్ట్రైకర్ అవార్డు గెలుచుకున్న బ్యాటర్‌కు రూ.15 లక్షలు, ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్‌దిసీజన్‌కు రూ.20 లక్షలు, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ ఆఫ్‌ది సీజన్‌కు రూ.12 లక్షలు అందుతాయి. ప్రారంభం సీజన్ 2008లో విజేతకు 4.8 కోట్లు ఇచ్చారు.రన్నరప్‌కు 2.4 కోట్లు దక్కాయి. ఈప్రైజ్‌మనీ మొత్తం నిర్వాహకులు క్రమంగాపెంచుకుంటూ వచ్చారు. గత ఏడాది టైటిల్ గెలిచిన గుజరాత్‌జట్టు 20 కోట్లు, రన్నరప్‌గా నిలిచిన రాజస్థాన్‌కు రూ.13కోట్లు వచ్చాయి.

## ఐపిఎల్‌ముంగిట ధోనీ అరుదైన రికార్డు



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో అరుదైన రికార్డుకు సిఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ ఒకే ఒక్క అడుగుదూరంలో ఉన్నాడు. ఇప్పటికే సిఎస్కే టీమ్ ఐపిఎల్ ఫైనల్‌కు చేరుకోగా ఆదివారం అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో టైటిల్‌పోరులో తలపడుతోంది. ఆ మ్యాచ్‌లో ధోనీ ఒక రికార్డుకూడా సాధించనున్నాడు. 2008నుంచి ఐపిఎల్ ఆడుతున్న ధోనీ ఇప్పటివరకూ 249 మ్యాచ్‌లు ఆడాడు. ఆదివారం జరిగే ఫైనల్ వ్యక్తిగతంగా ధోనీకి 250వ మ్యాచ్.ఐపిఎల్ 16ఏళ్ల సీజన్‌లో 250 మ్యాచ్‌లు ఆడిన మొదటి క్రికెటర్ రికార్డును అందుకుంటున్నాడు. ఈ రికార్డులో ధోనీ తర్వాత రోహిత్‌శర్మ 243మ్యాచ్‌లు, దినేశ్‌కార్తీక్ 242, విరాట్‌కోహ్లీ 237, రవీంద్ర జడేజా 225 మ్యాచ్‌లతో వరుసగా టాప్‌ఐదులో కొనసాగుతున్నారు. ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ఇప్పటివరకూ నాలుగుసార్లు టైటిల్ విజేతగా నిలిచింది. 2010, 2011, 2018, 2021లో ధోనీ కెప్టెన్సీలోని సిఎస్కే ట్రోఫీని సాధించింది. ఇప్పటివరకూ ఐదుసార్లు ఒక్క ముంబయి జట్టు మాత్రమే గెలిచింది. ఇపుడు ఐదోసారి ట్రోఫీ గెలిచేందుకు సిఎస్కే పట్టుదలతో ఉంది. ఆదివారం మ్యాచ్‌లో చెన్నై గెలిస్తే రోహిత్‌శర్మ సరసన ధోనీకూడా నిలుస్తాడు. ఐపిఎల్ 2023 క్వాలిఫయర్2లో ఓడిపోయిన ముంబయి ఇండియనన్స టోర్నీనుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే.

# వాణిజ్యం

## మోడీ 9యేళ్ల పాలనలో స్టాక్ ఇన్వెస్టర్లకు లాభాలే..

**ముంబై, మే 27:** ప్రధానిగా మోడీ తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో దేశీయ స్టాక్ మార్కెట్ల పనితీరు ఎలా ఉంది. అసలు ఇన్వెస్టర్ల సంపద ఎంత మేర పెరిగిందో తెలుసుకుందాం.


పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి కరోనా మహమ్మారి వంటి అనేక కారణాల మధ్య దలాల్ స్ట్రీట్ 9 యేళ్ల ప్రయాణం గడిచింది. ఈ క్రమంలో ప్రధానిగా మోడీ రెండు పర్యాయాలు దేశానికి సేవలు అందించారు. ఈ కాలంలో నిఫ్టీ-50 సూచి దాదాపు రెండు రెట్లు పెరిగింది. ఇదే క్రమంలో మార్కెట్ కేపిటలైజేషన్ మూడు రెట్లు పెరిగి రూ.28 లక్షల కోట్లకు చేరుకుంది. అలాగే 2014-23 మధ్య కాలంలో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత ఈక్విటీల్లో 49.21 బిలియన్ డాలర్ల మేర నికర కొనుగోళ్లు జరిపారు. ఇదే సమయంలో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు 9 యేళ్ల కాలంలో రూ.7 లక్షల కోట్లను కుమ్మరించారు. కేవలం 2020 సంవత్సరం మాత్రమే వారు నికర అమ్మకందారులుగా ఉన్నారు. ముఖ్యంగా ఈ కాలంలో కరోనా మహమ్మారి తెచ్చిన సవాళ్లను భారత్ అధిగమించి ముందుకు సాగుతున్న తరుణంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా కొనసాగుతోంది. అలాగే ద్రవ్యోల్బణాన్ని అదుపుచేసేందుకు చేపట్టిన చర్యలు ఫలితాలిస్తున్నాయి. వడ్డీరేట్ల పెంపు గరిష్టస్థాయికి చేరుకోవడం, అధిక ఫ్రీక్వెన్సీ సూచికలు సానుకూలంగా ఉండడంతో మనీ మేనేజర్లు భారత ఈక్విటీ మార్కెట్‌పై



బుల్లిష్‌గా ఉన్నారు. మోడీ హయాంలో ఇన్వెస్టర్లకు అత్యుత్తమ రాబడినిచ్చిన రంగాలను పరిశీలిస్తే, ఐటి అగ్రస్థానంలో నిలిచింది. తొమ్మిదేళ్ల కాలంలో నిఫ్టీ ఐటి సూచి ఏకంగా 219శాతం పెరిగింది. ఈజాబితాలో బ్యాంకులు, ఆర్థిక సేవలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 9యేళ్లలో నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 216 శాతం, బ్యాంకు నిఫ్టీ 190 శాతం లాభ పడ్డాయి.

## పిఆర్ సుందర్‌కు సెబి షాక్

**ముంబై, మే 27:** మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి) రిజిస్ట్రేషన్ లేకుండా పెట్టుబడి సలహాలు ఇస్తూ, భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల కారణంగా ఫైనాన్షియల్ ఫిన్‌ఫ్లుయెన్సర్ పిఆర్ సుందర్‌పై సెబి ఆగ్రహం వ్యక్తం చేసింది. పెట్టుబడి సలహా ఇవ్వడానికి, సెబి రెగ్యులేషన్ 2013 ప్రకారం ఒక వ్యక్తి లేదా సంస్థ పెట్టుబడి సలహాదారుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. కానీ పిఆర్ సుందర్ ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా సలహాలు ఇస్తున్నారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో రూ.6కోట్ల జరిమానా చెల్లింపుతో పాటు, ఒక యేడాది పాటు ఎలాంటి సెక్యూరిటీ లావాదేవీలు నిర్వహించకుండా సెబి నిషేధం విధించింది. ఈ వ్యవహారంలో పిఆర్ సుందర్, మార్కెట్ రెగ్యులేటరీతో ఒక సెటిల్‌మెంట్‌కు వచ్చారు. దీని ప్రకారం, పిఆర్ సుందర్‌కు చెందినటువంటి మూడు కంపెనీలు పొందిన లాభాన్ని మొత్తం వడ్డీతో సహా తిరిగి చెల్లించేందుకు అంగీకరించాయి. మూడు కంపెనీలు ఒక్కోటి రూ.15 లక్షలకు పైగా అమౌంట్‌ను 12శాతం వడ్డీతో సహా మొత్తం రూ.6 కోట్లకుపైగా చెల్లించనున్నాయి. దీని గురించి గతంలో పిఆర్ సుందర్, అతని కంపెనీ



మన్కుసన్ కన్సల్టింగ్, కో-ప్రమోటర్ మంగయార్‌కరసికి సెబి షోకాజ్ నోటీసులు జారీచేసింది. తాజాగా ఇప్పుడు చర్యలు తీసుకుంది. చెన్నైకి చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్ పిఆర్ సుందర్ వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నాడు. టెలిగ్రాం, వివిధ సోషల్ మీడియా సైట్ల ద్వారా ప్యాకేజీలతో పెట్టుబడులకు సంబంధించిన సలహాలు ఇస్తుంటారు. అయితే ఆయన తప్పుడు ట్రేడింగ్ కాల్స్ ఇస్తున్నారని, అలాగే దీనికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదని, పైగా సలహాల కోసం భారీగా ఫీజులు వసూలు చేస్తారని పలువురు సెబికి ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతోపై నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ తగిన శాస్తి జరిగిందని కామెంట్లు చేస్తున్నారు.

## క్షీణించిన క్రూడాయిల్ ధరలు


**ముంబై, మే 27:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర స్వల్పంగా తగ్గింది. బ్యారెల్ ఒక్కింటికి 75 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇదివరకు 78 నుంచి 80 డాలర్ల వరకు ట్రేడింగ్ నమోదైంది. బ్రెంట్ ఫ్యూచర్స్‌లో బ్యారెల్ ఒక్కింటికి 77.12 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో బ్యారెల్ రేటు 72.87 డాలర్లు. క్రూడాయిల్ బ్యారెల్ ధర 75-80 డాలర్ల మధ్యే కొనసాగుతున్నప్పటికీ, వాహనదారులపై మాత్రం పెట్రోల్, డీజిల్ మోత తప్పట్లేదు. క్రూడాయిల్ ధర కదలికలకు అనుగుణంగా వాటి రేట్లను సవరించే అవకాశాలు లేకపోలేదు. శనివారం ఢిల్లీలో పెట్రోల్‌ధర లీటరుకు రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా నమోదైంది. ముంబైలో పెట్రోల్ ధర లీటరుకు రూ.106.35, డీజిల్ ధర రూ.94.28, కోల్‌కతాలో పెట్రోల్ ధర లీటరుకు రూ.106.03, డీజిల్ ధర రూ.92.76గా నమోదైంది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89గా ఉంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38గా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38, హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర లీటరుకు రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర 94.04 రూపాయలుగా నమోదైంది. తిరువనంతపురంలో పెట్రోల్ ధర 107.87 రూపాయలు, డీజిల్ ధర 96.67 రూపాయలు, నోయిడాలో పెట్రోల్ ధర 96.79 రూపాయలు,, డీజిల్‌ధర 89.96 రూపాయలు, గురుగావ్‌లో పెట్రోల్ ధర 97.18 రూపాయలు, డీజిల్ ధర రూ.90.05గా నమోదైంది.

## రెండు వేల నోట్ల వినియోగం తక్కువే!

**న్యూఢిల్లీ, మే 27:** రూ.2వేల నోటును ఉపసంహరించుకున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించిన తర్వాత, గతంలో నోట్ల రద్దు సమయంలో అంతటి ఇబ్బంది తలెత్తలేదు. దీనికి ప్రధాన కారణం ఏమిటో ఓ సర్వేలో తేల్చి చెప్పింది. భారతీయులలో మూడింట రెండు వంతుల మంది ప్రజల వద్ద కనీసం ఒక్క 2వేల కరెన్సీ నోటు కూడా లేదని అందులో తేలింది. అధికవిలువ కలిగిన నోటు వినియోగం తగ్గుతోందని ఆర్‌బిఐ చేసిన ప్రకటన కూడా ఇదే విషయాన్ని ధృవీకరిస్తోంది. కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 64శాతం మంది తమ వద్ద 2వేల నోటు లేదని తెలిపారు. 6శాతం మంది తమ వద్ద లక్ష కంటే ఎక్కువ పెద్దనోటు రూపంలో ఉన్నట్లు వెల్లడించారు. అయితే ఈ సర్వేలో మొత్తం 12,121 మంది పాల్గొన్నారు. సమాధానమిచ్చిన వారిలో 15 శాతం మంది వద్ద 20వేల వరకు, 7శాతం మంది వద్ద 20నుంచి 40వేల మధ్య, 6శాతం మంది వద్ద 40వేల నుంచి లక్ష విలువైన 2వేల నోట్లు ఉన్నట్లు చెప్పారు. దేశంలోని 341 జిల్లాల్లోని భారతీయుల నుంచి తమ సర్వేకు 57వేలకుపైగా స్పందనలు వచ్చినట్లు లోకల్ సర్కిల్స్ తెలిపింది. వారిలో 64శాతం పురుషులు కాగా మిగిలినవారు మహిళలు. 2వేల నోటును ఉపసంహారణ కోసం మే 19న ఆర్‌బిఐ ప్రకటన విడుదలచేసిన తర్వాత 91శాతం మంది విక్రేతలు దానిని అంగీకరించడం కష్టంగా ఉన్నట్లు తన సర్వేలో తేలినట్లు పేర్కొంది.

## కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, మే 27:** పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్. కొండెక్కి కూర్చున్న బంగారం ధరలు కాస్త దిగి వస్తున్నాయి. బంగారం ధరలు శనివారం వరుసగా మూడో రోజు తగ్గాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి ఇది మంచి అవకాశం అని చెబుతున్నారు నిపుణులు. ఇటీవల కాలంలో అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ సంవత్సరం ధరలు దాదాపు ఆరంభం నుంచి కొండెక్కి కూర్చున్నాయి. బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక తాజాగా దేశీయంగా బంగారం ధరలు శనివారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారానికి రూ.100, 24 క్యారెట్లు రూ.110 మేర తగ్గింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.55,550గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,600గా ట్రేడవుతోంది. రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,650, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,750గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,550గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,600గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,600లుగా ఉండగా, 10గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,650గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,550గా



ఉండగా, 10గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ.60,600లుగా నమోదయ్యాయి.

## మొబైల్ యూజర్లకు 'దామ్' మాల్‌వేర్ పరేషాన్

**న్యూఢిల్లీ, మే 27:** ఆండ్రాయిడ్ మాల్‌వేర్ 'దామ్'తో ముప్పు పొంది ఉందని కేంద్రం హెచ్చరికలు జారీచేసింది. ఈ వైరస్ మొబైల్ ఫోన్లలోకి చొరపబడిముఖ్యమైన సమాచారాన్ని హ్యాక్ చేస్తుందని, కాల్ రికార్డులు, కాంటాక్టులు, హిస్టరీ, కెమెరా తదితరాలను తన అధీనం లోకి తీసుకుంటుందని జాతీయ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ తాజాగా హెచ్చరించింది. ఈ మేరకు మొబైల్ వినియోగదారులు జాగ్రత్త వహించాలని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయొద్దని కోరింది. సెక్యూరిటీ ప్రోగ్రామ్‌లను కూడా బోల్తా కొట్టించి, అందుకు అనుగుణంగా రాన్‌సమ్‌వేర్‌ను డెవలప్ చేసుకునే సామర్థ్యం ఈ మాల్‌వేర్‌కు ఉందని ది ఇండియా కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ తెలిపింది. సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు, ఫిషింగ్, హ్యాకింగ్‌ల నుంచి సైబర్ స్పేస్‌ను రక్షించేందుకు ఈ విభాగం కృషి చేస్తుంది. ఒకసారి దామ్ మాల్‌వేర్ ఇన్‌స్టాల్ అయిన తర్వాత మొబైల్ సెక్యూరిటీ వ్యవస్థను మభ్యపెడుతుంది. డేటాను తస్కరించేందుకు ప్రయత్నిస్తుంది. ఒకసారి దాని ప్రయత్నం ఫలిస్తే చాలు ఫోన్‌లోని రీడింగ్ హిస్టరీ, బుక్‌మార్క్స తస్కరించేందుకు ప్రయత్నిస్తుంది. ఒకసారి దాని ప్రయత్నం ఫలిస్తే చాలు ఫోన్‌లోని రీడింగ్ హిస్టరీ, బుక్‌మార్క్స తదితర కీలక సమాచారాన్ని దొంగలిస్తుంది. బ్యాక్‌గ్రౌండ్ ప్రాసెస్‌ను నిలిపేస్తుంది. కాల్ డేటాను కూడా హ్యాక్ చేస్తుందని సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ తెలిపింది. సమాచారం మొత్తాన్ని తస్కరించిన తర్వాత దానిని 'ఇఎన్‌సి' ఫార్మాట్ ఎన్‌క్రిప్ట్ చేసుకొని, ఒరిజినల్ డేటాను డిలీట్ చేస్తుందని పేర్కొంది. దీని బారినపడకుండా ఉండాలంటే అనుమానాస్పద యుఆర్‌ఎల్స్‌ను క్లిక్ చేయవద్దని, అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా మెసేజ్ చేస్తే స్పందించవద్దని జాతీయ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ కోరింది.



## తలకిందులైన ఝున్‌ఝున్‌వాలా స్టాక్స్

**ముంబై, మే 27:** దివంగత స్టాక్ మార్కెట్ బుల్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా మన మధ్య లేనప్పటికీ ఆయన ఆలోచనలు ఇన్వెస్టర్లను నడిపిస్తూనే ఉన్నాయి. ఇప్పటికీ ఆయన ఇన్వెస్ట్ చేసిన కంపెనీలను, పోర్ట్ ఫోలియోను చాలా మంది ఫాలో అవుతూనే ఉన్నారు. ఈక్రమంలో రాకేష్ ఝున్‌ఝున్ వాలా ఫ్యామిలీ పెట్టుబడులు పెట్టిన స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ షేర్లు భారీగా పతనమయ్యాయి. ఒక్కరోజే షేర్ల ధర ఏకంగా 10శాతం మేర పడిపోయింది. కంపెనీ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో సంపద ఆవిరైంది. ఇన్సూరెన్స్ స్టాక్ క్షీణత కారణంగా రేఖా ఝున్‌ఝున్‌వాలా ఒక్క రోజే ఏకంగా రూ.500 కోట్లు పోగొట్టుకున్నారు. పైగా రేఖా సంస్థ ఈ కంపెనీకి అతిపెద్ద ప్రమోటర్లలో ఒకరుగా ఉన్నారు. వారాంతపు ట్రేడింగ్ ముగిసే సమయానికి స్టాక్ ధర రూ.534.95గా నిలిచింది. స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ మార్చి షేర్‌హోల్డింగ్ ప్రకారం, రేఖా ఝున్‌ఝున్‌వాలా తన భర్త రాకేష్ ఝున్‌ఝున్‌వాలా 14.25 శాతంతో పాటు 3.07 శాతం వాటాలను కలిగి ఉన్నారు. అంటే ఝున్‌ఝున్‌వాలా ఫ్యామిలీకి స్టార్ హెల్త్‌లో మొత్తంగా 17.32శాతం వాటా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.